నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శనివారం | 12 ఆగస్టు 2017 | విజయవాడ
సంపుటి 10 | సంచిక 283
| పేజీలు 12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, బహుళ, తిథి : పంచమి రా. 9.32 నక్షత్రం : ఉత్తరాభాద్ర ఉ. 6.11, రేవతి తె.5.27, వర్జ్యం సా. 5.49 నుంచి 7.22 వరకు
రాహుకాలం: ఉ. 9.00 నుంచి 10.30 వరకు; దుర్ముహూర్తం: ఉ. 5.44 నుంచి 7.26 వరకు సూర్యోదయం: ఉ. 6.02 గం; సూర్యాస్తమయం: సా. 6.40 గం.



గద్దెనెక్కిన తెలుగుబిడ్డ

ఉప రాష్ట్రపతిగా ప్రమాణం చేసిన వెంకయ్య

- హిందీలో ఉప రాష్ట్రపతిగా వెంకయ్య నాయుడి ప్రమాణ స్వీకారం
- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
- పార్లమెంట్ హాల్‌లో వైభవంగా కార్యక్రమం
- హాజరైన పలువురు ఎన్‌డీఏ నేతలు, పలు రాష్ట్రాల సీఎంలు
- వెంకయ్యకు అభినందనలు తెలిపిన మోడీ, అద్వానీ, అమిత్ షా
- ప్రమాణ స్వీకారం తరువాత 'మాట్లాడాలా?' అని అడిగిన వెంకయ్య
- కార్యదర్శిగా ఐవి సుబ్బారావును ఎంచుకున్న వెంకయ్య నాయుడు
- తెలుగులో ఆయన మాట్లాడితే ఎంతో మజా : మోడీ

దేశంలో రెండో అత్యున్నత పదవి అయిన ఉప రాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు శుక్రవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఆయనతో ప్రమా ణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా హిందీలో వెంకయ్య ప్రమాణ స్వీకారం చేయడం గమనార్హం. వెంకయ్య ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ కురువృ ద్ధుడు ఎల్‌కె అద్వానీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పలువురు గవ ర్నర్లు, కేంద్ర మంత్రులు, ఎంపీలు, వివిధ పార్టీల అధినేతలు హాజరయ్యారు.

న్యూఢిల్లీ : శుక్రవారం ఉప రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ముప్పవరపు వెంకయ్య నాయుడు తనకు కార్యదర్శిగా మాజీ ఐఎఎస్ అధికారి ఐవి సుబ్బారావును ఎంచుకున్నారు. ఆయన పూర్తి పేరు ఇలపావులూరి వెంకట సుబ్బారావు. ప్రకాశం జిల్లాకు చెందిన ఆయనకు మృదుభాషిగా, సౌమ్యుడిగా పేరు ఉంది. ప్రభుత్వంలో పలు హోదాల్లో, విద్యా శాఖలో ఉన్నత స్థాయిలో పని చేశారు. వెంకయ్య నాయుడికి సన్నిహితుడిగా ఉండేవారు. ఆయన నియామకం ఖరారైందని తెలుస్తోంది. ఇక తనకు ప్రైవేట్ ఓఎస్డీగా సత్య అనే వ్యక్తిని వెంకయ్య నియమించుకోనున్నట్టు సమాచారం. శుక్రవారం ఉదయం రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వెంకయ్య నాయుడు మైకు ముందుకు వచ్చి తాను ప్రసంగించాలా అని అక్కడ ఉన్న అధికారులను అడగడంతో, వారు అక్కరలేదని చెప్పడంతో, తనకు కేటాయించిన సీటులో కూర్చునేందుకు ఆయన వెళ్లిపోయారు. తలపండిన ఒక రాజకీయ నాయకుడిగా వెంకయ్య నిత్యమూ రాజకీయ ప్రసంగాలు చేసేందుకు అలవాటు పడిపోయిన సంగతి తెలిసిందే. అందువల్లే ప్రమాణానంతరం బాధ్యతలు తీసుకుంటున్నట్టు సంతకం పెట్టిన తరువాత కాసేపు మాట్లాడేందుకు ఆయన ముందుకు వచ్చారు. అయితే, ప్రొటోకాల్ ప్రకారం ప్రమాణ స్వీకారాల తరువాత రాష్ట్రపతి ఆసీనుడై ఉండగా ప్రసంగాలకు అవకాశం లేదు. ఆపై జాతీయ గీతంతో ఈ కార్యక్రమం ముగిసింది. అంతకు ముందు పార్లమెంట్‌లోని దర్బార్ హాల్‌లో పలువురు బీజేపీ నేతలతో పాటు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, వీఐపీల సమక్షంలో ఆయన ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల నుంచి కామినేని శ్రీనివాస్, మాగంటి బాబు తదితరులు హాజరయ్యారు.

ప్రధాని నరేంద్ర మోడీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడును శుక్రవారం ఉదయం ఆకాశానికెత్తారు. రాజ్యసభ చైర్మన్ హోదాలో కూర్చున్న వెంకయ్య నాయుడుకు శుభాకాంక్షల ప్రసంగం సందర్భంగా మోడీ మాట్లాడుతూ, దేశంలోని వివిధ భాషల్లో అనర్గళంగా మాట్లాడగల వ్యక్తుల్లో వెంకయ్య నాయుడు ఒకరని అన్నారు. ఆయన ప్రతిభ అనన్యసామాన్యమని అన్నారు. రైతు బిడ్డగా ఆంధ్ర ప్రదేశ్‌లోని మారుమూల

మిగతా 6లో

నేను అందరివాడిని




వివాదాలు, సంచలనాలకు మీడియా ప్రాధాన్యం ఇవ్వకూడదు: ఉప రాష్ట్రపతి

న్యూఢిల్లీ : రాజ్యసభ చైర్మన్‌గా శుక్రవారం ఉదయం బాధ్యతలు చేపట్టిన ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సభలో తొలి ప్రసంగం చేశారు. సభలో అన్ని పార్టీల సభ్యులు తనకు సమానమేనని ఆయన అన్నారు. రాజ్యసభలో అందుబాటులో ఉన్న సమయం ఆధారంగా అన్ని పార్టీల సభ్యులకు మాట్లాడే అవకాశం ఇస్తామని చెప్పారు. రాజ్యసభలో విలువైన సమయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభలో జరిగే చర్చల్లోని అంశాలను మీడియా చూపిస్తున్న తీరుపై వెంకయ్య

మిగతా 6లో

కాంగ్రెస్ మెడకు మళ్లీ బోఫోర్స్ ఉచ్చు

- మరోసారి విచారిస్తాం
- పార్లమెంటరీ కమిటీకి వెల్లడించిన సిబీఐ
- సుప్రీంలో ఉన్న స్పెషల్ లీవ్ పిటిషన్ కు మద్దతు

వివరాలు 11లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

పులివెందుల తరువాత నంద్యాలే

- బెదరింపులతో అధికార పార్టీ ప్రలోభాలా
- ఎన్నికలపుడే అభివృద్ధి గుర్తుకు వస్తుందా
- ఏడాది తరువాత జరిగే ఎన్నికలకు ఇదే నాంది
- ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత వై.ఎస్. జగన్
- నాకున్నది ఒక్కటే ఆస్తి అది మీరే
- సీఎం పదవి కోసం ఇన్ని అబద్ధాలా?



నంద్యాల, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు నంద్యాల ఉప ఎన్నిక ద్వారా ప్రజలు తీర్పు ఇవ్వాలని ప్రతిపక్ష నేత ప్రజలను కోరారు. పులివెందులను అభివృద్ధి చేసినట్టే నంద్యాలను అదేస్థాయిలో అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. నంద్యాల మండలంలో క్రాంతినగర్, చాపిరేవుల గ్రామాల్లో మూడో రోజు రోడ్‌షో నిర్వహించారు. చంద్రబాబు ఓటర్లకు ఎరవేస్తున్నారని, బుజ్జగింపులు, బెదిరింపుల ద్వారా ప్రలోభాలకు గురి చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ధర్మం వైపు నిలబడి ధర్మాన్ని కాపాడాలని కోరారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డిలానే జగన్ మాటపై నిలబడతాడు... చెప్పింది చేస్తాడు... చేసేదే చెప్తాడు.. అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా మూడోరోజు ఆయన పోలూరులో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వైఎస్ జగన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సినిమాలో 13 రీళ్ల వరకూ విలన్‌దే పై చేయి. కానీ చివరి రీల్‌లో హీరో విలన్‌ను ఫుట్‌బాల్ ఆడుకుంటాడు. 13 రీళ్ల వరకూ అన్యాయం గెలిచినా చివరి రీల్‌లో హీరోనే గెలుస్తాడు. నంద్యాల

మిగతా 6లో




రవాణా శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు షష్టిపూర్తి మహోత్సవం సందర్భంగా శిద్ధా దంపతులకు అభినందనలు తెలుపుతున్న మరో మంత్రి అచ్చెన్నాయుడు, హరి కృష్ణ

ఆ ఎస్పీపై చర్యలేవీ?

- నేరెళ్ల ఘటనపై డీజీపీని కలసిన అఖిల పక్ష నేతలు
- కేటీఆర్‌ను సంతోష్ పెట్టడానికే
- నిప్పులు చెరిగిన కాంగ్రెస్ నేత భట్టి
- ఘటన వెనుక అధికార పార్టీ నేతలు

వివరాలు 6లో

గోరఖ్‌లో ఘోరం

ఆక్సిజన్ అందక 30 మంది చిన్నారుల దుర్మరణం



- 48 గంటల్లో 30 మంది చిన్నారుల మృతి
- ఆక్సిజన్ సరఫరా కంపెనీకి పెద్ద ఎత్తున బాకీ
- బకాయిలు చెల్లించకపోవడంతో సరఫరా నిలిపివేత
- మెదడువాపు వ్యాధితో చికిత్స పొందుతున్న చిన్నారులు
- ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో ఘటన
- సమస్యలు పరిష్కరిస్తామని గతంలో సీఎం హామీ
- ఘటనలో ఆసుపత్రి వర్గాలు, ప్రభుత్వ వర్గాల వైఫల్యం

గోరఖ్‌పూర్: ఉత్తరప్రదేశ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక 48గంటల్లో 30మంది చిన్నారులు మృత్యుఒడికి చేరారు. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న చిన్నారులకు ఆక్సిజన్ అందక పోవడంతో గురువారం 23 మంది చిన్నారులు బలికాగా

మిగతా 6లో

అంతే ఇంతే!



అప్పుడు తెలంగాణ కోసం అరెస్టు,
ఇప్పుడు తెలంగాణలో
రాజ్యాధికారం కోసం అరెస్టు

ఉచితమైనా అమ్మకమా!

ఇసుక అక్రమాలపై చంద్రబాబు ఆగ్రహం

- చట్టవిరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు
- ఢిల్లీలో చంద్రబాబును కలిసిన ఫాతిమా కాలేజీ విద్యార్థులు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో ఇష్టారాజ్యంగా జరుగుతున్న ఇసుక అమ్మకాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక ఇస్తున్నా ప్రజల్లో సంతృప్తి లేకపోవడంతో అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఇసుక

మిగతా 6లో




రాజ్యాంగ పదవుల్లో 4 బీజేపీవే




మొట్ట మొదటిసారిగా దేశంలోని నాలుగు అత్యున్నత పదవుల్లో బీజేపీ నేతలు

న్యూఢిల్లీ : 'కాంగ్రెస్ ముక్త భారత్' అనే నినాదాన్ని వినిపిస్తూ గత సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ అదే లక్ష్యంతో దూసుకుపోతోంది. శుక్రవారం బీజేపీ నేత వెంకయ్య నాయుడు ఉప రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయడంతో రాజ్యాంగబద్ధ ఉన్నత హోదాలైన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని, లోక్‌సభ స్పీకర్ పోస్టుల్లో నలుగురు నేతలూ బీజేపీకి చెందిన వారే ఉన్నారు. మరో వైపు రామ్‌నాథ్ కోవింద్, వెంకయ్య నాయుడు, నరేంద్ర మోడీ ఈ ముగ్గురూ ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్నవారే. 2019 ఎన్నికల్లోనూ విజయం సాధించి బీజేపీ ఈ సరళిని సాగిస్తూ పోవాలని యోచిస్తోంది. కాగా, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ భారతీయ

మిగతా 6లో

సూర్య
హైదరాబాద్
శనివారం
12 ఆగస్టు 2017

బీసీల డిమాండ్లు న్యాయమైనవే : మాజీ ప్రధాని దేవగౌడ

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: తమ హక్కుల సాధన కోసం బీసీలు చేస్తోన్న పోరాటం న్యాయమైనదేనని, పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెస్తామని మాజీ ప్రధాని దేవగౌడ తెలిపారు. శుక్రవారం బీసీల డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో మాజీ ప్రధాని దేవగౌడను న్యూ ఢిల్లీలో కలిసి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా బీసీలకు జరుగుతున్న అన్యాయంపై చర్చించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. జనతాదళ్ తరపున బీసీల హక్కుల సాధనకు పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని కోరారు. పార్లమెంటులో బీసీల పక్షాన పోరాటం చేయాలని కృష్ణయ్య దేవగౌడకు విజ్ఞప్తి చేశారు. అలాగే అఖిల పక్ష పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ల సమావేశం జరుపాలని సూచించారు. పార్లమెంటులో ప్రాతినిథ్యం వహిస్తోన్న 36రాజకీయ పార్టీల మద్దతు కోసం కృషి చేయాల్సిందిగా కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. గత 70 ఏళ్లుగా బీసీలకు తీరని అన్యాయం జరిగిందని, బీసీలు మేల్కొని ఉద్యమం చేయడం సరియైన చర్యగా దేవగౌడ్ అభివర్ణించారు. ఈ సమావేశంలో బీసీ నేతలు గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, అనంతయ్య, పృథ్వీ, రామకృష్ణ, అఖిలేష్ యాదవ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



టీకాలలో దేశంలో తెలంగాణే నంబర్ వన్

- 2020 కల్లా మీజిల్స్-రూబెల్లా నివారణే లక్ష్యం
- ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు తట్టు టీకాలు
- 9 నెలల నుండి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ వేయించాలి
- గతంలో వేయించినప్పటికీ, అదనపు డోసు వేయించాలి
- టీకాలపై అపోహలు, అనుమానాలకు తావులేదు
- అవగాహన, చైతన్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌:ప్రజలల్లో వ్యాధుల పట్ల అవగాహన చైతన్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు. వ్యాధులు రాకుండా జాగ్రత్త పడటం, ఒకవేళ వచ్చినా, మొదటి దశలోనే గుర్తించడం, ఆ తర్వాత అవసరమైన చికిత్స తీసుకోవడం తప్పనిసరి అన్నారు. శుక్రవారం మీసల్స్-రూబెల్లా-తట్టు టీకాల అవగాహన, చైతన్య పరిచే పోస్టర్‌ను మంత్రి హైదరాబాద్‌లోఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, 2020 కల్లా దేశం, రాష్ట్రంలోంచి ప్రాణాంతకమైన మీసల్స్-రూబెల్లా-తట్టు వ్యాధిని నివారించడమే లక్ష్యంగా ఈ టీకాలు ఇస్తున్నట్లు చెప్పారు. గతంలో టీకాలు వేయించుకున్నప్పటికీ, అదనపు డోసు ని ఈ సారి వేయించుకోవాలన్నారు. 1985 నుంచే ప్రైవేట్ రంగంలో ఈ టీకాలు లభిస్తున్నప్పటికీ, ప్రభుత్వ దవాఖానాల్లో లభించడం, పూర్తి ఉచితంగా వాటిని 9 నెలల నుంచి 15 ఏళ్ళలోపు పిల్లలందరికీ వేయడం మంచి పరిణామమన్నారు. ఈ వయస్సు పిల్లలు తెలంగాణలో 90లక్షల మంది ఉన్నట్లుగా గుర్తించామన్నారు. ఇందులో ఆ పిల్లలందరికీ అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడీలు, ప్రభుత్వ దవాఖానాల్లో ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు ఈ టీకాలు వేస్తారన్నారు. బడి బయట ఉన్న పిల్లలకు కూడా టీకాలు వేయించడానికి చర్యలు చేపట్టామన్నారు. అలా ఉన్న పిల్లలను గుర్తించడం, టీకాలు వేయడానికి తగిన వ్యవస్థని ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. ఇక టీకాల విషయంలో తెలంగాణ ఏర్పడే నాటికి కేవలం 68శాతంగా ఉన్న మన రాష్ట్రం, ప్రస్తుతం 90శాతానికి చేరిందన్నారు. ఈ విషయంలో ప్రధానమంత్రి సైతం అభినందించారని మంత్రి చెప్పారు. దేశంలోని 650 జిల్లాల్లో టీకాలు వేయించడంలో 108 జిల్లాలు వెనుకబడి ఉండగా, వాటిలో తెలంగాణలోని ఒక్క జిల్లా కూడా లేదన్నారు. అంటే తెలంగాణ ప్రభుత్వం, వైద్యారోగ్యశాఖ తీసుకుంటున్న చర్యలే ఇందుకు కారణమన్నారు. భవిష్యత్తులో మీసల్స్-రూబెల్లా-తట్టు టీకాలకు బదులు ఎమ్మార్ టీకాలు వేస్తారని వివరించారు. మీసల్స్-రూబెల్లా-తట్టు టీకాల విషయంలో ఎలాంటి అపోహలు, అనుమానాలు వద్దన్నారు మంత్రి. 1985 నుంచి ప్రైవేట్ రంగంలో ఈ టీకాలు ఇస్తున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి సమస్యలు రాలేదన్నారు. ఇక ప్రభుత్వ రంగంలోనూ కోరంటి ఫీవర్ హాస్పిటల్, నీలోఫర్ పిల్లల దవాఖానాల్లో ఈ టీకాలు చాలా కాలంగా వేస్తున్నారని, ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు. టీకాలు వేసే వచ్చే సాధారణ జ్వరమే తప్ప ఇతర సమస్యలేవీ ఉండవన్నారు. ఇప్పటికే కర్నాటక, తమిళనాడు, గోవా, పాండిచ్చేరి, లక్షద్వీప్‌లలో 3.3 కోట్ల పిల్లలకు ఎటువంటి బాధ కలగకుండా వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని మంత్రి వివరించారు. ఈ వ్యాక్సిన్ ద్వారా మీసల్స్/రూబెల్లా వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించి, స్వాస్థ్య (ఆరోగ్య) తెలంగాణ మరియు స్వాస్థ్య (ఆరోగ్య) భారత్ నిర్మాణంలో పాలు పంచుకుందామని మంత్రి తెలిపారు. వైద్య ఆరోగ్య రంగం మీదే కాకుండా, ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉండి, వారి ప్రాణాలు కాపాడే టీకాల విషయంలోనూ ప్రజలను అవగాహన కల్పించి, చైతన్య పరచడంలో మీడియా ప్రముఖ పాత్ర వహించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజేశ్వర్ తివారీ, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి కరుణ, డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి సతాపతి, యూనిసెఫ్ ప్రతినిధి సంజీవ్ ఉపాధ్యాయ, డాక్టర్ రంగనాథ్, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



జగన్ ఉన్మాదం తారస్థాయికి చేరుతోంది



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : వైకాపా అధినేత జగన్ ఉన్మాదం రోజురోజుకీ తారాస్థాయికి చేరుతోందని ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. జగన్ అధికారం కోసం ప్రజలకు కీడు చేసేందుకు కూడా వెనకాడట్లేదని ఆరోపించారు. తన రాజకీయ జీవితంగా ఇలాంటి విపరీత ధోరణి ఉన్న నేతను ఎన్నడూ చూడలేదన్నారు. ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ ఔన్నత్యానికి జగన్ కళంకం తెస్తున్నారని ఆక్షేపించారు. ముఖ్యమంత్రి ఎన్ని తిట్లు తిడితే అన్ని ఓట్లు పడతాయని జగన్‌కు ఎవరో చెప్పినట్లున్నారని ఎద్దేవా చేశారు. సీఎం పదవి దక్కదనే అక్కసుతోనే జగన్ ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని, ఉన్మాద లక్షణాలున్న ఇలాంటి నాయకుడు ఇలాంటి ప్రతిపక్షనేతగా పనికిరాడన్నారు. జగన్ వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం స్పందించి కఠినచర్యలు తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఒంటరి మహిళలకు పింఛన్ అందజేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కింది



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మహిళల అభ్యున్నతికి చేస్తున్న కృషి అమోఘమని, ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని విధంగా ఏ ఆధారం లేకుండా జీవిస్తున్న ఒంటరి మహిళకు పింఛన్ అందజేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్ పర్సన్ రాగం సుజాతనాగేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి, కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ వారు నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో సుజాత యాదవ్ కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు ఎగ్జిక్యూటివ్ మెంబర్ హోదాలో హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టిన పథకాలు, మహిళలకు అందుతున్న సంక్షేమ ఫలాలు బోర్డు సమావేశంలో వివరించారు. మారుమూల గ్రామాల్లోని మహిళలకు మహిళా చట్టాలు, లింగ నిర్ధారణ, మహిళా నిరక్షరాస్యత, ఉద్యోగ ఉపాధి అంశాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని సుజాత యాదవ్ సమావేశంలో కోరారు. అనంతరం కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్మన్ చేతన్ బి సాంఘి కి వినతిపత్రం అందజేశారు. నిధులు కేటాయించేందుకు చేతన్ బి సాంఘి సానుకూలంగా స్పందించినట్లు రాగం సుజాత యాదవ్ వెల్లడించారు.

కాకినాడ కార్పొరేషన్‌కు 493 నామినేషన్లు



- ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల వ్యవహారం
- చివరి రోజు 451 నామినేషన్లు
- మొత్తం నాలుగు రోజుల్లో 590 దాఖలు
- టీడీపీ, బీజేపీల మధ్య ఇంకా కుదరని సర్దుబాటు
- బలమైన అభ్యర్థుల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్వే

కాకినాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలకు 493 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. సీట్లు సర్దుబాటుపై టీడీపీ, బీజేపీల మధ్య సయోధ్య కుదంలేదు. బీజేపీకి 8 సీట్లు ఇస్తామని టీడీపీ చెబుతోంది. అయితే 25 డివిజన్లలో బీజేపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. కాకినాడ నగరపాలక ఎన్నికల్లో ప్రస్తుతానికి తొలి ఘట్టం ముగిసింది. ఈనెల 7వ తేదీన ప్రారంభమైన నామినేషన్ల దాఖలు ప్రక్రియ గురువారంతో సమాప్తమైంది. చివరి రోజు 451 నామినేషన్లు దాఖలయ్యాయి.నగరపాలక సంస్థలో ఎన్నికలు జరగనున్న 48 డివిజన్లలో నాలుగు రోజుల్లో మొత్తం 590 నామినేషన్లు దాఖలయ్యాయి. గురువారం ఉదయం నుంచే నగరంలో సందడి నెలకొంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు అట్టహాసంగా ఊరేగింపుతో నామినేషన్ కేంద్రాలకు చేరుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల లోపు ఆశావహులంతా తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఒకే అభ్యర్థి రెండు, మూడు డివిజన్లలో కూడా నామినేషన్లు వేయడం విశేషం. 14వ డివిజన్‌లో చివరి క్షణంలో ఎమ్మెల్యే కొండబాబు తన సోదరుని కుమారుడు ఉమతో నామినేషన్ వేయించారు.నామినేషన్ల సందర్భంగా గౌరీశంకర్‌పేటలో తెలుగుదేశం పార్టీ, వైకాపా కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. మేయర్ స్థానాన్ని ఆశిస్తున్న కొందరు అభ్యర్థులు, వారికి మద్దతుగా నేతలు, కార్యకర్తలు తమ బలాన్ని చాటుకునేందుకు ప్రదర్శనగా వచ్చి నామినేషన్లు వేశారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ , భారతీయ జనతాపార్టీ మధ్య సీట్ల సర్దుబాటు వ్యవహారం ఇంకా ఓ కొలిక్కి రాలేదు. మొత్తం 48 డివిజన్లలో 26 డివిజన్లు తమకు కేటాయించాలని బీజేపీ కోరగా దీనికి తెలుగుదేశం పార్టీ నేతలు అంగీకరించలేదు. భారతీయ జనతా పార్టీకి ఎక్కువ స్థానాలు ఇస్తే పార్టీకి నష్టం కలుగుతుందన్న భావన తెలుగుదేశం పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న చర్చలు సఫలం కాలేదు. గురువారం ఉదయం, సాయంత్రం రెండు దఫాలు ఇరు పార్టీల నేతలు పొత్తుపై చర్చించారు. అయినా సీట్ల కేటాయింపులో స్పష్టత రాలేదు. మరోసారి సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని భారతీయ జనతా పార్టీ నేత, దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు తెలిపారు. రెండెంకల సీట్లు కోరుతుండడం వల్ల వారికి కేటాయించే సీట్లపై కసరత్తు చేసి ఇద్దరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప చెప్పారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ఎంపికపై కూడా ఇంకా స్పష్టత రాలేదు. బలమైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఆ పార్టీ నేతలు డివిజన్ల పరిధిలో గురువారం కూడా సర్వే నిర్వహించారు. మరోవైపు పార్టీ అభ్యర్థిత్వాలను ఆశిస్తున్న ఆశావహుల్లో ఎక్కువ మంది గురువారం నామినేషన్లు వేశారు. ప్రస్తుతం ఎక్కువ మంది నామినేషన్లు వేసినా వారిని రెబల్స్‌గా పరిగణించడం లేదని ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప పేర్కొన్నారు. ఈనెల 16న పలువురు తమ నామినేషన్లు ఉపసంహరించుకుంటారని తెలిపారు.

అభ్యదిరశ కోసం వైకాపా సర్వే

నగరపాలక ఎన్నికల్లో బలమైన అభ్యర్థుల కోసం వైకాపా వేట కొనసాగిస్తూనే ఉంది. డివిజన్ల వారీగా అభ్యర్థుల ఎంపికపై ఆ పార్టీ నేతలు సర్వే నిర్వహిస్తున్నారు.ప్రతిపాదనలో ఉన్న అభ్యర్థులందరితో నామినేషన్లు వేయించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు తెలిపారు. నామినేషన్ వేసిన వారిలో బలమైన అభ్యర్థికే పార్టీ బీ-ఫారం అందిస్తామన్నారు. బీ-ఫారం అందని అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకుంటారా..? లేక రెబల్స్‌గా పోటీలా కొనసాగుతారా..? అన్నది ఆ పార్టీ నేతలను కొంత అయోమయానికి గురిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీ 18 డివిజన్లలో పోటీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆ పార్టీ నేతలు అభ్యర్థులతో నామినేషన్లు వేయించారు.

కాంగ్రెస్‌లో చేరే ప్రసక్తే లేదు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కాంగ్రెస్ లో చేరే ప్రసక్తే లేదని రాజ్యసభ ఎంపీ డీ శ్రీనివాస్ స్పష్టం చేశారు. తన పై తప్పుడు వార్తలు కొంతమంది కావాలనే రాస్తున్నారని... వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇవాళ ఆ యన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ లో చేరట్లేదని ఖరాఖ ండిగా చెప్పిన తర్వాత కూడా పార్టీ మారడం పై వార్తలు రావడం బాధాకరమన్నారు. ఇష్టానుసారం రాస్తూ జర్నలిజం విలువలను దెబ్బతీయొద్దని ఆయన తెలియజేశారు. కొంతమంది పని కట్టుకొని తన గౌరవాన్ని తగ్గించాలని చూస్తున్నట్లు ఆయన చెప్పారు. కొన్ని పత్రికలు, చానెల్స్ ఇష్టానుసారంగా రాయడం పరిపాటిగా మారిందని ఆయన చెప్పారు. తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలు ఎంత మాత్రం నిజం కాదు.. అసత్యాలు అని ఆయన నొక్కి చెప్పారు.

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి టీ-టీడీపీ కసరత్తు

- త్వరలో నియోజకవర్గాల ఇన్‌చార్జిల నియామకం
- సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా పార్టీ పటిష్ఠతకు చర్యలు
- ప్రజా సమస్యలపై ఆందోళనలు ప్రభుత్వ విధానాలపై ఉద్యమాలు
- పార్టీ విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు పార్టీ నాయకత్వం పథక రచన

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతంపై తెలంగాణ టీడీపీ నేతలు దృష్టిసారించారు. నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జిలను నియమించడానికి కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ సర్కార్ తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వ విధానాలపై పోరుచేస్తూనే మరోవైపు పార్టీ బలోపేతం చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా టీ టీడీపీ నేతలు పార్టీని సన్నద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. క్షేత్ర స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ నాయకత్వం అన్ని నియోజకవర్గాల్లోని నేతలతో త్వరలోనే సమావేశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తెలంగాణా లో ఇప్పటికే కొన్ని నియోజకవర్గాలకు ఇన్‌చార్జీలను నియమించినప్పటికీ, మిగిలిన నియోజకవర్గాలకు కూడా త్వరలోనే ఇంచార్జిలను నియమించాలని నిర్ణయించారు. నియోజకవర్గ ఇంచార్జిల నియామకంపై గ్రామ, మండల, డివిజన్‌స్థాయి నేతలతో పార్టీ అగ్రనేతలు సమాలోచనలు చేస్తున్నారు. గెలవడానికి అవకాశం ఉన్నచోటల్లా అంకిత భావంతో పనిచేసే వారికి చాన్స్ ఇవ్వాలని టీ టీడీపీ ముఖ్యనేతలు భావిస్తున్నారు. 50 నియోజకవర్గాల్లో చురుకైన యువతకు అవకాశం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నారు.

ఇటీవల జరిపిన ప్రజాపోరు యాత్రలు, రైతు గర్జనసభలు, మిర్చి రైతులకు మద్దతుగా చేసిన పోరాటాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో, క్షేత్రస్థాయిలో తమకున్న క్యాడర్‌ను కాపాడుకునేందుకు త్వరలోనే రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ అగ్రనేతలు భావిస్తున్నారు. సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితుల సమస్యపై పార్టీ తీసుకున్న లైన్, వారిని పరామర్శించిన వివరాలు, డ్రగ్స్ మాఫియాకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నిర్ణయించారు.

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో సమర్థవంతంగా ఎండగట్టేందుకు కూడా టీటీడీపీ కార్యాచరణ రూపొందిస్తోంది. నకిలీ విత్తనాలు, వర్షాభావ పరిస్థితులు, ఇన్‌పుట్ సబ్సిడీ, రుణమాఫీతోపాటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు వివరించాలని డిసైడ్ అయ్యింది. దళితులపట్ల జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైన తీరును ప్రజల్లోకి



తీసుకెళ్లాలని యోచిస్తోంది. ఉద్యోగ నియామకాలు, ప్రాజెక్టుల్లో అవినీతి,అక్రమ ఇసుక వ్యాపారం, మియాపూర్ ల్యాండ్‌స్కామ్, ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరు, గల్ఫ్ బాధితులకు చేయూత అందించడంలాంటి అంశాలపట్ల లోతుగా అధ్యయనం చేసి, వాటిని ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకురావాలని తెలుగు తమ్ముళ్లు ప్రణాళికలు రచిస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వ విధానాలు ఎండగడుతూనే మరోవైపు పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నారు.

కుతంత్రాలకు బాబు బ్రాండ్ అంబాసడర్



హైదరాబాద్, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజాకోర్టులో నిలదీసిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై తెలుగుదేశం పార్టీ మంత్రులు, నేతలు విమర్శించడాన్ని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే రోజా ఖండించారు. నైతిక విలువలు లేని టీడీపీ నేతలకు జగన్ గురిం చి మాట్లాడే అర్హతలేదని, అసలు కుట్రలు, కుతంత్రాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్ర బాబేనన్న విషయం గుర్తుంచుకుంటే మంచిదని హితవుపలికారు. హైదరా బాద్‌లోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో నాటి సీఎం వైఎస్సార్ పనిచేశారు. కానీ ఆయన ప్రతి ప్రయత్నానికి చంద్రబాబు అడ్డుపడ్డారు. ఇవాళ అదే చంద్ర బాబు నేనే సీమకు నిళ్లిచ్చానని చెప్పుకోవడం హాస్యాస్పదం. నంద్యాలలో జగన్ ఏమన్నారు? 600 హామీలిచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చంద్రబాబును పబ్లిసిటీ పిచ్చితో 29 మంది పుష్కర భక్తులను చంపేసిన చంద్రబాబును న్యాయ మూర్తులుగా ప్రజలే శిక్షించాలని అన్నారు. ఇదేదో తప్పయినట్లు, చంద్రబాబేదో మంచివారైనట్లు టీడీపీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు అని రోజా వ్యాఖ్యా నించారు. పు రాణాల్లో రావణుడిని చూశాం. చరిత్రలో తండ్రిని చంపిన ఔరం గజేబును, మహాత్ముడిని పొట్టనబెట్టుకున్న గాడ్సేను చూశామని, ఆ కోవకు చెందిన వ్యక్తే చంద్రబాబు అని రోజా అన్నారు.

రోడ్లు ఎవరు నిర్మిస్తే వారిదే బాధ్యత




హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే రెండేళ్లలో 290 కిలోమీటర్ల వైట్ టాపింగ్ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. శుక్రవారం తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్(టీబీఎఫ్ మూడవ వార్షికోత్సవ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక నుంచి ఏ కాంట్రాక్టర్లు అయితే రోడ్లు నిర్మిస్తారో ఏడెళ్లపాటు వారే పూర్తి బాధ్యత వహించే విధంగా నిబంధన తీసుకొస్తున్నామన్నారు. ఇందు కోసం హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను(హెచ్‌ఆర్‌డీసీఎల్)ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ మంచి నీరు అందించడం పథకంతో సహా ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి కేటీఆర్ వివరించారు.

త్వరలో బిల్డర్లకు మద్దతుగా కాలుష్యం సహా పలు రకాల అనుమతులను సింగి ల్ విండో పద్ధతిలోకి తీసుకురానున్నట్టు ప్రకటించారు. నగర ట్రాఫిక్ కష్టాలు తగ్గించేందుకు ఏడాదిలోపు సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌లను ఏర్పాటు చేస్తామన్నారు.

ముఖ్యమంత్రి బాటలోనే మంత్రులు

- నెలలతరబడి సచివాలయానికి డుమ్మా
- సెక్రటేరియట్‌లో కనిపించేది గ్రేటర్ మంత్రులే
- నియోజకవర్గాల్లోనే తిష్టవేస్తున్న అమాత్యులు
- మంత్రుల తీరుతో సచివాలయానికి తగ్గిన సందర్శకుల తాకిడి

హైదరాబాద్,మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఆయన మంత్రివర్గ సహచరులు అనుసరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనకు కేంద్రమైన, సచివాలయానికి ముఖ్యమంత్రి వచ్చి 500 రోజులకుపైచిలుకుగానే అయింది. ముఖ్యమంత్రే సచివాలయానికి రావడం లేదని, తామెందుకు రావాలని భావిస్తున్నారో ఏమోకానీ చాలమంది మంత్రులు కూడా సెక్రటేరియట్‌వైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర మంత్రివర్గంలోని మంత్రులంతా నిత్యం సచివాలయానికొచ్చి, పాలనాపరమైన విధులను నిర్వహించడంతోపాటు ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉండగా, కొంతమంది మంత్రులు పూర్తిగా దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో 17 మంది మంత్రులుండగా, సగానికి పైగా మంత్రులు ఎప్పుడో ఒకసారి మాత్రమే సచివాలయానికి వస్తుండగా, మంత్రివర్గంలోని ఓ కీలక మంత్రి గత మూడు నెలల నుంచి సచివాలయంలో అడుగే పెట్టలేదని తెలుస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు మాత్రమే ప్రతిరోజూ సెక్రటేరియట్‌లో కనిపిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్ విధిగా సచివాలయానికొచ్చి, ప్రజల్ని కలుసుకుంటున్నారు. ఇతర మంత్రులంతా ఎక్కువగా సొంత నియోజకవర్గాల్లోనే ఉంటు న్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తరచూ సర్వేలు చేయిస్తూ, గెలుపోటములపై హెచ్చరికలు చేస్తుండడం వల్లే వారు నియోజకవర్గాలకు పరిమిత మవుతున్నారని, అందుకే సచివాలయానికి రావడంలేదని



తెలుస్తోంది. మంత్రులే సెక్రటేరియట్‌కు దూరంగా ఉంటుండడంతో వార్ని కలుసుకునేందుకు వచ్చే సందర్శలకు తాకిడి తగ్గిపోయింది. కేవలం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 24 నియోజకవర్గాలకు చెందిన సందర్శకులు మాత్రమే సచివాలయంలో అధికంగా కనిపిస్తున్నారు. ఇతర జిల్లాలకు చెందిన వారు తమ జిల్లా మంత్రిని జిల్లా హెడ్ క్వార్టర్‌లోనో ఆయన సొంత నియోజకవర్గానికో వెళ్లి కలుసుకుని తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించాల్సిందిగా కోరుతున్నారు. దీంతో సెక్రటేరియట్‌కు గతంలో మాదిరిగా పెద్దగా ప్రాధాన్యత లేకుండాపోయింది.

ఓట్లేయకపోతే ప్రజల్నీ బుద్ధిలేని వారంటారేమో?



అనంతపురం, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ప్రతిపక్ష నేత జగన్ చేసిన వ్యాఖ్యలను అనంతపురం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. అనంతపురం జిల్లా ఉరవకొండలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, అంతమాత్రాన ముఖ్యమంత్రి హోదాను, ఆయన వయస్సును కూడా గౌరవించకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని బుద్ధిలేని వాడు అని అంటున్న జగన్ రేపు ప్రజలు తనకు ఓట్లేయకపోతే వారిని అలాగే పిలుస్తాడా? అని విమర్శించారు. నంద్యాల ఉపఎన్నికల్లో ఇప్పటివరకు ప్రతిపక్షాలు గెలిచిన సందర్భాలు లేదని, తెలుగుదేశం పార్టీ ఖచ్చితంగా 40-50 వేల మెజారిటీతో గెలిచి తీరుతుందని జేసీ ధీమా వ్యక్తం చేశారు.

సీఎం చంద్రబాబు పర్యటనకు ముమ్మరంగా ఏర్పాట్లు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి ఏలేరు జలాశయానికి ఈ నెల 15న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాగునీరు విడుదల చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ విజయ రామరాజు గురువారం సీతానగరం మండలంలోని గండికోట–చీపురుపల్లి వద్ద నీరు విడుదల అయ్యే ప్రాంతాన్ని, జలవనరులశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతానగరం డిగ్రీ కళాశాల వద్ద ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగి, రోడ్డు మార్గంగుండా పురుషోత్తపట్నం పంపుహౌస్ వద్దకు చేరుకుని నీటిని విడుదల చేస్తారన్నారు. ఆ నీరు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న గండికోట డిశ్చార్జింగ్ పాయింట వద్ద బయటకు విడుదల అయ్యేసరికి మరో 20 నిమిషాలు పడుతుందన్నారు. ఆ లోపు ముఖ్యమంత్రి తిరిగి సీతానగరం వచ్చి అక్కడ మళ్లీ హెలికాప్టర్ ఎక్కి, గండికోటకు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగుతారన్నారు. అయితే అదే సమయంలో మంత్రులు, ఉన్నతాధికారులంతా రోడ్డు మార్గంగుండా గండికోట వద్దకు చేరుకోవాల్సి ఉండడంతో అక్కడికి వెళ్లే రహదారుల పరిస్థితిని ఆర్అండ్‌బీ అధికారులు పరిశీలించాలని సబ్‌కలెక్టర్ ఆదేశించారు. ఈ ఈ ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పంపుహౌస్ నుంచి ఒక ప్రెజర్‌మైన్ ద్వారా రెండు పంపుల నుంచి 700 క్యూసెక్కుల నీటిని వదులుతామన్నారు.

ప్రాజెక్టులు నిర్మించిందెవరో ప్రజలకు కేసీఆర్ చెప్పాలి

టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రాజెక్టుల విషయంలో మొసలి కన్నీరు కారుస్తున్నారని, తెలంగాణలో ప్రాజెక్టులు నిర్మించిన చరిత్ర కాంగ్రెస్‌దేనని టీ–పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులకు కనీసం చివరి దశ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావడానికి కేసీఆర్ మనస్సు అంగీకరించడం లేదన్నారు. గురువారం పోచంపాడులో ఎస్సారెస్పీ పునర్జీవన సభ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించారన్న ఆయన, ఎస్సారెస్పీ వరద కాలువ , ఎల్లంపల్లి ఇంకా రాష్ట్రంలోని అనేక ప్రాజెక్టులు ఎవరు నిర్మించారో ప్రజలకు చెబితే బాగుండేదని ఆయన అన్నారు. తెలంగాణకు మా త్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని, అక్కడ రీడిజైన్ల పేరుతో కొత్త ప్రాజెక్టులకు రూప కల్పన చేస్తూ దక్షిణ తెలంగాణకు అన్యా యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయల్ సాగర్ ప్రాజెక్టులు అన్ని దా దాపు 90 శాతం పూర్త య్యాయని ఇంకా పది శాతం పను లు చేయకుండా పక్క న పడేశారని ఆయన విమర్శించారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాగిన తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి, ఇద్దరు సహాయ మంత్రులు సంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం. నిర్వహించిన శాసన సంబంధిత వ్యవహారాల పరంగా ఇవి విజయవంతంగా సాగిన సమావేశాలని, జాతీయ ప్రాధాన్యం కలిగిన వివిధ అంశాలపై చర్చలలో అన్ని రాజకీయ పార్టీలు విస్తృతంగా పాల్గొన్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంత్ కుమార్ వెల్లడించారు. అయితే, ఉత్పాదకత శాతం కొద్దిగా క్షీణించినా ఉభయ సభలలో శాసన సంబంధిత కార్యక్రమాలపై దాని ప్రభావం పడలేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి ఎస్ఎస్ అహ్లూవాలియా చెప్పారు. లోక్‌సభ 14 బిల్లులను, రాజ్యసభ 9 బిల్లులను ఆమోదించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అహ్లూవాలియా ఇందుకు కారణాలు కూడా వివరించారు. ‘ఈ సమావేశాలు స్వల్ప వ్యవధి ఉన్నవి. మధ్యలో సెలవులు వచ్చాయి. రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ జరిగింది. గత సమావేశాల తరువాత మరణించిన సభ్యులు, మాజీ సభ్యులకు సంతాపం తెలియజేయడమైంది. ”

తగ్గిన పార్లమెంట్ ఉత్పాదకత

మరొక విడత పార్లమెంట్ సమావేశాలు ముగిసాయి. జూలై 17న మొదలైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సుమారు నెల రోజుల పాటు జరిగి శుక్రవారం పరిసమాప్తి అయ్యాయి. క్రితం సారి సమావేశాలతో పోలిస్తే ఈ పర్యాయం ఉభయ సభలలో ఉత్పాదకత పడిపోయింది. ఈ తడవ సమావేశాలు మరొక విధంగా విశిష్టమైనవి. సమావేశాల తొలి రోజు అంటే జూలై 17న దేశానికి 14వ రాష్ట్రపతిని ఎన్నుకోవడానికి వోటింగ్ జరిగింది. ఈ సమావేశాల సమయంలోనే 13వ ఉప రాష్ట్రపతి ఎన్నికకు వోటింగ్ ఈ నెల 8న జరిగింది. ఆ రోజు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన ఎం వెంకయ్య నాయుడు రాజ్య సభ ఎక్స్ అఫీషియో చైర్మన్‌గా సమావేశాల చివరి రోజు కార్యక్రమాలకు ఆధ్వర్యం వహించారు. ఇంత వరకు ఉప రాష్ట్రపతిగా, రాజ్యసభ ఎక్స్ అఫీషియో చైర్మన్‌గా వ్యవహరించిన హమీద్ అన్సారీ గురువారం పదవీ విరమణ చేశారు. ఈ సమావేశాలలో మరొక విశేషం కూడా చోటు చేసుకుంది. అధికార కూటమి జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ)కు సారథ్యం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ ఎగువ సభకు ఇటీవల జరిగిన ఎన్నికల అనంతరంసభలో ఏకైక పెద్ద పార్టీగా ఆవిర్భవించింది. ఇంతకు ముందు వరకు కాంగ్రెస్ పార్టీ ఈ స్థానాన్ని ఆక్రమించింది. ఇది ఇలా ఉండగా, పూర్వపు సెషన్‌ల వలె కాకుండా ఈ పర్యాయం దిగువ సభ లోక్‌సభతో పోలిస్తే ఎగువ సభ రాజ్యసభ అధిక ఉత్పాదకతను నమోదు చేయడం గమనార్హం. లోక్‌సభలో బిజెపి తన ఎన్‌డిఎ మిత్ర పక్షాలతో పోలిస్తే మెజారిటీని కలిగి ఉన్నది. ఉభయ సభల సెక్రటేరియట్‌లు సమకూర్చిన డేటా ప్రకారం లోక్‌సభ ఉత్పాదకత 77.94 శాతానికి క్షీణించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో లోక్‌సభ ఉత్పాదకత 114 శాతంగా ఉన్నది. లోక్‌సభతో పోలిస్తే రాజ్యసభ ఉత్పాదకత స్వల్పంగా మాత్రమే ఎక్కువ. రాజ్యసభ ఉత్పాదకత 79.95 శాతంగా ఉన్నది. బడ్జెట్ సమావేశాలలో ఎగువ సభ సుమారు 93 శాతం ఉత్పాదకతను నమోదు చేసింది. (సభకు నిర్ణయించిన పని గంటల సంఖ్య, వాస్తవంగా పని చేసిన గంటల సంఖ్య మధ్య నిష్పత్తే ఉత్పాదకత.)

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాగిన తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి, ఇద్దరు సహాయ మంత్రులు సంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం. నిర్వహించిన శాసన సంబంధిత వ్యవహారాల పరంగా ఇవి విజయవంతంగా సాగిన సమావేశాలని, జాతీయ ప్రాధాన్యం కలిగిన వివిధ అంశాలపై చర్చలలో అన్ని రాజకీయ పార్టీలు విస్తృతంగా పాల్గొన్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంత్ కుమార్ వెల్లడించారు. అయితే, ఉత్పాదకత శాతం కొద్దిగా క్షీణించినా ఉభయ సభలలో శాసన సంబంధిత కార్యక్రమాలపై దాని ప్రభావం పడలేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి ఎస్ఎస్ అహ్లూవాలియా చెప్పారు. లోక్‌సభ 14 బిల్లులను, రాజ్యసభ 9 బిల్లులను ఆమోదించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అహ్లూవాలియా ఇందుకు కారణాలు కూడా వివరించారు. ‘ఈ సమావేశాలు స్వల్ప వ్యవధి ఉన్నవి. మధ్యలో సెలవులు వచ్చాయి. రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ జరిగింది. గత సమావేశాల తరువాత మరణించిన సభ్యులు, మాజీ సభ్యులకు సంతాపం తెలియజేయడమైంది. ఇంకా క్విట్ ఇండియా ఉద్యమం వార్షికోత్సవం సందర్భంగా చర్చకు ఒక రోజు కేటాయించడమైంది. అంతే కాకుండా వివిధ కారణాలతో సభా కార్యక్రమాలకు అంతరాయాలు కలిగాయి. ప్రతిపక్షాలు కోరినట్లుగా చర్చకు మేము సిద్ధమని చెప్పినప్పటికీ ఆ పార్టీల సభ్యులు కార్యక్రమాలకు అడ్డుపడ్డారు’ అని మంత్రి వివరించారు.

వర్షాకాల సమావేశాలో పలు అంశాలపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేశాయి. వ్యవసాయ సంక్షోభం, వంట గ్యాస్ సబ్సిడీ ఉపసంహరణ, హర్యానా బిజెపి నేత ఒకరి కుమారుడు ఒక యువతి వెంట పడి వేధించిన ఉదంతం వంటివి వాటిలో ఉన్నాయి. కాగా, గో రక్షణ పేరిట కొందరు సాగిస్తున్న హింసాకాండ పట్ల ప్రతిపక్షాలు ముఖ్యంగా పెద్ద ఎత్తున రాజ్యసభలో నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రతిపక్ష సభ్యులు సభ ప్రశ్నోత్తరాల సమయాన్ని రద్దు చేసి మరీ ఈ అంశంపై చర్చించాలని పట్టుపట్టడమే కాకుండా సభాధ్యక్షుని వేదిక ముందుకు వెళ్లి ఆందోళన చేశారు. ఫలితంగా సభను కొంత సేపు వాయిదా వేయడం, తరువాత తిరిగి సమావేశమైన అవే దృశ్యాలు పునరావృతం కావడంతో సభను ఆ రోజుకు పూర్తిగా వాయిదా వేయడం జరిగింది. మరొక ఉదంతం కూడా ఉభయ సభలలో కాకను పెంచింది. గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు పార్లమెంట్‌లో ఉద్రిక్తతకు దారి తీశాయి. తమ ఎంఎల్ఎలను ప్రలోభపెట్టడానికి ధన, కండ బలం ఉపయోగించారని ప్రతిపక్ష కాంగ్రెస్ ఆరోపించింది.

పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంత్ కుమార్ ఈ సమావేశాలకు సంబంధించి మరొక విశేషాన్ని కూడా చెప్పారు. వివిధ కారణాలతో సభా కార్యక్రమాలకు అంతరాయం వాటిల్లినప్పటికీ, ఆ లోటును భర్తీ చేసేందుకు సభ్యులు అదనపు గంటలు కూర్చున్నారని మంత్రి తెలియజేశారు. లోక్‌సభ అంతరాయాల వల్ల రమారమి 30 గంటలు నష్టపోయినా పది గంటలకు పైనే అదనంగా సమావేశమైంది. ఇక రాజ్యసభలో నష్టపోయిన సమయం సుమారు 25 గంటలు కాగా సభ్యులు అదనంగా ఏడు గంటల పాటు కూర్చున్నారు.

ఇక ఈ సమావేశాలలో ఆమోదించిన బిల్లులలో సమీకృత జిఎస్‌టి (జమ్మూ కాశ్మీర్‌కు విస్తరణ) బిల్లు, బ్యాంకింగ్ నిబంధనల (సవరణ) బిల్లు, పిల్లల ఉచిత, నిర్బంధ విద్య (సవరణ) బిల్లు కూడా ఉన్నాయి. రైల్వేలతో సహా వివిధ శాఖలకు సంబంధించిన 2017–18 సంవత్సరానికి పద్దులను, 2014–15 అదనపు గ్రాంట్ల పద్దులను, సంబంధిత ద్రవ్య వినియోగ బిల్లులను లోక్‌సభ చర్చించి ఆమోదించింది. మన దేశ విదేశాంగ విధానంపై చర్చను ఎగువ సభ చేపట్టినప్పుడు సిక్కింలో సరిహద్దు పొడుగునా చైనాతో నెలకొన్న ప్రతిష్టంభనపైన విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ వివరణాత్మక ప్రసంగం చేశారు.

కాకతాళీయమే కావచ్చు కాని వెంకయ్య నాయుడు ఉప రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసి, ఎక్స్ అఫీషియో చైర్మన్‌గా రాజ్యసభ కార్యక్రమాలకు ఆధ్వర్యం వహించనారంభించిన రోజే సమావేశాలు నిరవధికంగా వాయిదా పడడం విచిత్రం.

యు.జి.సి నిబంధనల మేరకే నియామకాలుండాలి

కందగట్ల శ్రవణ్ కుమార్, సామాజిక రచయిత

- ఖాళీలను భర్తీ చేయడం మంచి పరిణామం
- గతంలో ఎన్నో అవకతవకలు జరిగాయి
- ఇంటర్వ్యూ విధానంపై అపోహలు
- అర్హత పరీక్ష ద్వారానే మెరిట్‌కు ప్రాధాన్యం
- నియామకాలకోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు

తెలంగాణా రాష్ట్రంలో ఈ మధ్య విశ్వవిద్యాలయలలోని సహాయ ఆచార్య నియామకాలు జరిపి ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేయాలనుకోవటం మంచి పరిణామం. అనేక మంది నిరుద్యోగులు, పరిశోధకులు, తాత్కాలిక, ఒప్పంద అధ్యాపకులు ఎదురు చూస్తున్న తరుణమిది. గతంలో జరిగిన కొన్ని నియా మకాలల్లో అవకతవకలు జరిగిన విషయం విదితమే. కానీ అనేక న్యాయ, సాంకేతిక సమస్యలను అధిగమించి ప్రస్తుత నియామకాలు పారదర్శకంగా జరపటం ముందున్న సవాలే. యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియామ కాలు ఇంటర్వ్యూ లేదా అర్హత పరీక్ష విధానం ద్వారా జరిపే ప్రతిపాదనని ప్రభు త్వం ముందు ఉంచింది, కానీ అందులో ఏ విధానం ద్వారా నియామకాలు జరపాలానే తుది నిర్ణయానికి ఇంకా రాలేదు.

ఇంటర్వ్యూ విధానం ద్వారా తమకు అనుకూలమైన అభ్యర్దులను నియమించుకోవచ్చు అనే అపోహ ఉంది, అర్హత పరీక్షా ద్వారా మెరిట్ అభ్యర్దులు ఎంపిక చేసే అవకాశం ఉన్నా అందులో స్థానికత దెబ్బతింటుందని కొందరి భావన. రాష్ట్రంలో అనేక మంది చాలా సంవత్సరాల నుండి ఒప్పంద, తాత్కాలిక అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్నారు అలాగని స్థానికతను ప్రామాణికం చేసుకొని అంతర్గత, ఇంటర్వ్యూ విధానం ద్వారా నియామకాలు జరిపితే ఎలాంటి ఫలితాలు వస్తాయో ఊహించినదే, ఎందుకంటె విశ్వవిద్యాలయం అనేది ఒక నిర్ణీత ప్రదేశానికో, రాష్ట్రానికో పరిమితం కాదు, అది దేశానికి, ప్రపంచానికి విస్తరించి ఉంటుది, ఒక యూనివర్సిటీకి సంభదించిన విద్య,

పరిశోధక ఆవిష్కరణ కానీ, ప్రతిభను కానీ, ఖ్యాతిని దేశం, ప్రపంచవ్యాప్తంగా ఏ రకంగా విస్తరిస్తామో నియమాలకు కూడా అదే విధంగా జరగాలి అప్పుడు విశ్వవిద్యాలయల మధ్య వైవిధ్యం కనిపిస్తుంది లేకపోతే అంతర్గత కుల , మత, సామజిక, రాజకీయ, ఆర్థిక అంశాలు విశ్వవిద్యాలయలని ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. ఈ మధ్య కాలంలో కొంత మంది యూ.జి.సి ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ అర్హత పరీక్షను సైతం విమర్శించటం, కొన్నినియామకాలలో జాతీయ అర్హత పరీక్ష యెక్కప్రాముఖ్యతను గుర్తించకపోవటం విచారకరం, ఎందుకంటె ప్రతి ఏడాది సగటున ఆరు నుండి ఏడు లక్షల మంది అభ్యర్థులు పరీక్ష రాస్తుంటే అందులో ఇరవై రెండు వేల అభ్యర్థులు

మాత్రమే అర్హత సాదిస్తున్నారు, రాష్ట్ర స్థాయిలో కూడా స్టేట్ ఎలిజిబిటి టెస్ట్ ద్వారా అభ్యర్దులు అర్హత సాధిస్తుంటే వీటిని కాదని స్థానికతతో పాటు విద్యేతర వివిధ అంశాలను తీసుకోని రావటం ఎంతవరుకు సమంజసం?. దేశంలో పదవ తరగతి నుండి పి.హెచ్.డి వరకు వివిధ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తూ ప్రవేశాలు మరియు నియామకాలు జరుపుతుంటే అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియామకాలకి జాతీయ అర్హత పరీక్ష లేదా సంభదిత స్క్రీనింగ్ పరీక్షన్ నిర్వహించటం తప్పా? ఈ మధ్య కాలంలో తెలంగాణా రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియామకాలకి అర్హత పరీక్ష



జరపాలని త్రిసభ్య కమిటి ఇచ్చిన ప్రతిపాదనలు ప్రతిభకి నిదర్శనం.

ఈ మధ్య కాలంలో కేంద్ర మనవ వనరుల అభిమంత్రిత్వశాఖ కూడా జాతీయ స్థాయిలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియామకాలకి సంభదించిన నిబంధనల

గురించి ప్రొఫెసర్ సునీల్ కుమార్ గుప్తా నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో ఒక కమిటి వేసింది. ఆ కమిటి అర్హత పరీక్ష ద్వారా మెరిట్ అభ్యర్దులు వచ్చే అవకాశం ఉంది. స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా అభ్యర్దుల స్థానికతకు ప్రమాదం వచ్చే అవకాశం ఉందని వ్యతిరేకించటం సరికాదు ఎందుకంటె అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియామకాలలో కేవలం ఒక అర్హత పరీక్షనే ప్రామాణికం కాదు ఇది కేవలం స్క్రీనింగ్ టెస్ట్ అభ్యర్థి విద్యా, పరిశోధన , భోధన సామర్యాలను , నైపుణ్యాలను పరిగణలోకి తీసుకొని అన్ని అంశాల ద్వారా నియామకాలు జరుపుతారు. అంతేకాని స్థానికత, తెలంగాణా ఉద్యమ స్పూర్తి అంశాల్ని పరిగణలో తీసుకోని సెట్, నెట్ , పి.హెచ్.డి అంశాల అర్హత పరీక్షలను తప్పు పట్టటం సరికాదు. ఇంత ప్రాముఖ్యం, ఆవశ్యకత లేనిదే ఎందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు నెట్ , సెట్ పరీక్షలను నిర్వహిస్తున్నారు? స్థానికత, తెలంగాణా ఉద్యమ స్పూర్తి అంశాల్ని కొన్ని అంశాలలో తీసుకోవచ్చు కానీ దానికి పరిధి ఉంటుంది. స్థానిక అభ్యర్దులకు విశ్వవిద్యాలయం స్థానిక సమస్యలపై అవగాహన ఉంటుంది కానీ ఈ స్థానికత విషయంలో ఒకే రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయలకి చెందిన అభ్యర్దులు స్థానికత సమస్యలు ఎదుర్కొంటున్నారు ,కాకతీయ విశ్వవిద్యాలయంలో చదివిన అభ్యర్దులు ఉస్మానియా విశ్వవిద్యాలయం వెళితే అంతర్గత స్థానికత సమస్యలను ఎదుర్కొంటున్నారు, స్థానికత అనేది ఒక యూనివర్సిటీకి పరిమితం కాకూడదు అది రాష్ట్రానికి, దేశానికి సంభందించిన సున్నిత అంశం. కేవలం ఒక రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయల పి.హెచ్.డి నుండి నియామకాల వరకు స్థానికత లేవదీస్తే మిగతా రాష్ట్రాల యూనివర్సిటీ అభ్యర్దుల పరిస్థితి ఏమిటి వారికీ దేశంలో నచ్చిన చోట ఉన్నత విద్య , ఉద్యోగం చేసే స్వేచ్ఛ, సమానత్వం లేదా? మన రాష్ట్రం చెందిన విద్యార్దులు విదేశాలలో విద్యనబ్యిస్తూ ఉంటె మన వాళ్లు ఇంకా స్థానికత , స్థానికేతర అంశాలపై కొట్టుమిట్టాడటం ఎంతవరకు సమంజసం? ఈ మధ్య కాలంలో యు.జి.సి పి.హెచ్.డి అనేది అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియామకాలకి అదనపు మార్కింగ్ అంశమే కానీ అంత్యంత ఆవశ్యకం కాదని నోటిసుని కూడా విడుదల చేసింది ఇలాంటి పరిస్థితులలో జాతీయ, రాష్ట్ర అర్హత పరిక్షలకు, స్క్రీనింగ్ టెస్ట్ లకు అత్యంత ప్రాదాన్యత ఇవ్వాలి. ఎక్కడైనా విశ్వవిద్యాలయకు కావాల్సింది స్థానికత, సామజిక, రాజకీయ, ఆర్థిక అంశాలు కాదు. ప్రతిభ, విద్య, పరిశోధన, భోధనా సామర్యాలు కావాలి అప్పుడే విశ్వవిద్యాలయాలు విశ్వ వ్యాప్తంగా కీర్తి, ప్రతిష్టలతో విరజిల్లుతాయి. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వాళ్ళు

అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియామకాలకి నిభందనలు, నియమాలు ప్రతిపాదిస్తే అవి కేవలం కేంద్ర విశ్వవిద్యాలయలు, జాతీయ సంస్థలు మాత్రమే అనుసరించి నియామకాలు జరుపుతున్నాయి , రాష్ట్ర విశ్వవిద్యాలయలు కొన్ని వీటిని పాటిస్తున్నాయి మరికొన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయలు యూ.జి.సి నిభందనలను విస్మరిస్తున్నాయి. కొన్ని విశ్వవిద్యాలయాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలలో కూడా ఏ.పి.ఐ స్కోర్ ని పరిగణలో తీసుకుంటున్నాయి ఎందుకంటె కేవలం కొన్ని అంశాలకే ప్రాధాన్యత ఇవ్వకుండా అన్ని అంశాలు పరిగణలో తీసుకుంటున్నాయి. పక్క రాష్ట్రాల అభ్యర్దులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే విశ్వవిద్యాలయాల మధ్య వైవిధ్యం బహిర్గతమవుతుంది.

బడుగుల సమూహామే మహాజన సమాజం

ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్

- బ్యాలట్ పోరుకు సిద్ధమైన గద్దర్
- పూలే, అంబేద్కర్, కాన్షీరాంల బాట
- అధిక సంఖ్యాకులకే అధికారం దక్కాలి
- పల్లెపల్లెకు పాట పార్లమెంట్‌కు బాట
- పాటే ఆయుధంగా రాజకీయ పోరాటం

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణల ఇప్పుడు ఐఖ్యత కరువైంది. నిమ్నవర్గాలు,బడుగు,బలహీనవర్గాల మధ్య ఐఖ్యత సాధిస్తే అదో గొప్ప రాజకీయశక్తిగా మారుతుంది. తద్వారా రాజకీయాధికారం దక్కుతుంది. రాజ్యాధికారం లేనిదే ఏదీ సాధించలేని నేటి పరిస్థితుల్లో బడుగు, బలహీనవర్గాలలో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు గద్దర్ నడుం బిగించారు. ఇప్పుడు గ్రామ,గ్రామాన అలుపెరుగకుండా తిరుగుతూ సామాజిక చైతన్య పతాకాలను ఎగురవేసే ప్రయత్నంలో ఉన్నారు. తెలంగాణాల సామాజిక, విప్లవ చైతన్యం విస్తారంగా ఉంది. తెలంగాణల బహుజనులు తొంభైమూడు శాతం. ఇక పై ఓట్లు మనయే. సీట్లూ మనయే అన్న కాన్షీరాం స్పూర్తితో రాజ్యాధికారం సాధించడమే ఆ మహనీయులకు మనమిచ్చే నిజమైన నివాళి. అందుకే మార్క్స జ్ఞాన సిద్ధాంతానికి, పూలే–అంబేద్కర్ ల ఆలోచన విధానాన్ని జోడించి కాన్షీరాం కార్యాచారణ ముఖ్యమని గద్దర్ పేర్కొంటున్నారు. అందుకే బుల్లెట్ బాట నుంచి బ్యాలెట్ బాట పట్టిండు. పల్లె పల్లెకు పాట, పార్లమెంటుకు బాట వేస్తున్నడు. అందుకోసమే మహాజన సమాజం ను ఆయన నిర్మించారు. కాన్షీరాం బహుజన సమాజం కు గద్దర్ గౌరవాధ్యక్షుడిగా ఉన్న మహాజన సమాజం కు మధ్య ఏమంత తేడా లేదు. రెండు పర్యాయ పదాలే. బహుజనులన్నా, మహాజనులన్నా బిసి, ఎస్సి, ఎస్టి మైనారిటీస్. వాళ్లే ఈ దేశంల ఉత్పత్తి శక్తులు, సేవా కులాలు.

నిజం చెప్పాలంటే బహుజనులు లేని ఊరు లేదు. ఉత్పత్తీ లేదు. ఉద్యమమూ లేదు. ప్రతి చారిత్రక సందర్భంలో బహుజనులు ఉన్నరు. తెలంగాణల సాయుధ పోరాటంల, నక్సలైట్ రైతు కూలీ పోరాటంల, ప్రత్యేక తెలంగాణల తొలి దశ, మలి దశ పోరాటాలల్ల త్యాగాలు చేసింది బహుజనులు, బహు కొద్దిమంది అయిన అగ్రకుల దొరలు పదవులు, ఫలితాలు అనుభవిస్తున్నరు. చిన్న రాష్ట్రంల బహుజనులు రాజ్యాధికారంలకు వస్తారని బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నడు. ఆ మాటలను అక్షరాల నిజం చేసేందుకు నేడు తెలంగాణ తుది దశ పోరాటం మిగిలే ఉంది. త్యాగాలు మాయే, ఇకపై భోగాలు మాయే అంటూ మహాజన సమాజం ఆవిర్భవించింది. త్యాగాల తెలంగాణ కోసం మల్ల త్యాగాల బాట పట్టింది. ప్రజలకు ఓటు చైతన్యం కల్పించాలని కంకణ కట్టుకుంది. ప్రజాస్వామ్యంల ఓటును అమ్ముడు, కొనుడు నేరం. ప్రజలు తమను తాము పరిపాలించు కోవడానికి ఓటు సాధనం. తెలంగాణల బహుజన రాజ్యం స్థాపన కోసం మహాజన సమాజం అంకితమైంది.

గద్దర్ గళాన్ని నేరుగా ఎదుర్కోలేని అప్పటి సీమాంధ్ర సర్కారు దొంగదెబ్బ తీయలనుకుంది. గుర్తు తెలియని దుండగులరూపంల 1997 ఏప్రిల్ 6న గద్దర్ మీద కాల్పులకు పాల్పడింది. గద్దర్ వజ్ర సంకల్పం ముందు పోలీస్ తూటా సాగిలపడి సలాం అన్నది. జనం పాట ముందు దొంగ పోలీస్ తూటా బలాదూర్ అని రుజువైంది. వెన్ను పూసల తూటాలు దిగినా వెన్ను చూపని ధీరుడు గద్దర్. ఆయన మొండి ధైర్యం మడమ తిప్పని వీరుడిగా నిలబెట్టింది. రాజీలేని ఆయన వ్యక్తిత్వం గద్దర్ది. ప్రలోభాలకు తలవంచలేదు. కాలంతో పోటిపడి కదం తొక్కిండు. ఇరవై ఏండ్లుగా తూటాలు వెన్నెముకల ఉన్నా తెలంగాణా జనం కోసం పాట పాడుతున్నడు. ఆట ఆడుతున్నడు. ప్రజలను చైతన్యం చేస్తున్నడు. పాటే ఊపిరిగా ఉద్యమిస్తున్న సూరీడు గద్దర్. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమై సాగిపోతున్న పోరాట పాట గద్దర్. జనం పాటై జనం గుండెల చప్పుడు వినిపిస్తున్నడు. మీ పాటనై వస్తున్ననమ్మో. మీ పాదాలకు వందనాలమ్మో. పల్లె పల్లెకు పాట, పార్లమెంటుకు బాట అంటూ గద్దర్ ఓట్ల రాజకీయం బాట పడుతున్నడు. రాబోయే ఎన్నికలల్ల తెలంగాణల బహుజన రాజ్యం సాధించేందుకు ఓటు చైతన్యం ప్రధానం. త్యాగాల తెలంగాణ ఇకపై



కావాలి సామాజిక తెలంగాణ అంటూ ఆయన ముందుకొస్తున్నడు. పూలే దంపతుల స్పూర్తితో బహుజనులకు అభివృద్ధి, అధికారంల దామాష రీతిల భాగస్వామ్యం కావాలని కాంక్షించిన భారత రాజ్యంగా నిర్మాత అంబేద్కర్ కు జేజేలు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించుడే భారతదేశానికి ముఖ్యమని మహత్తర సందేశం ఇచ్చిన మహాత్మ జ్యోతిరావు పూలే తన గురువు అని భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రకటించిండు.

భారతదేశంల కుల, వర్గ వ్యవస్థలు సమ్మిళితమై ఉన్నయని పూలే–అంబేద్కర్ అవగాహన. భారతదేశంల శ్రమ విభజనే కాదు, శ్రామికుల విభజన ఉందని అంబేద్కర్ చెప్పిండు. ఈ సత్యాన్ని శోధించిన పూలే–అంబేద్కర్ అవగాహనతో నూతన ప్రత్యామ్నాయ సమన్వాయ ఉద్యమం తక్షణ అవసరం అని మాన్యశ్రీ కాన్షీరాం గుర్తించిండు. నిచ్చెనమెట్ల బ్రాహ్మణీయ వర్ణ–కుల వ్యవస్థ నిర్మూలనకు బహుజన సమాజం నిర్మించుడే పరిష్కారం అన్నడు. బహుజన హితాయ, బహుజన సుఖాయ అన్న బుద్ధుడి సూక్తే స్పూర్తిగా బహుజన సమాజం ఏర్పడాలని కాన్షీరాం కాంక్షించిండు. బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నట్టు రాజ్యధికారమే సకల సమస్యలకు పరిష్కారం అని భావించిండు. భారత ప్రజాస్వామ్యంల రాజకీయ పార్టీ ద్వారానే బహుజనులకు రాజ్యధికారం వస్తుందన్న నిజాన్ని బాబాసాహెబ్ టో పాటు కాన్షీరాం గ్రహించిండు. బహుజన సమాజ్ పార్టీని స్థాపించిండు. ఓట్లు మాయి, సీట్లు మీయా? అన్న కాన్షీరాం విప్లవాత్మక నినాదం భారతపార్లమెంట్ ల మనువాదుల పునాదులను కుదిపేసింది. సామాజిక చైతన్యాన్ని రాజకీయ చైతన్యంగా, రాజకీయ చైతన్యాన్ని ఓటుగా మార్చిండు కాన్షీరాం. ఓటు చైతన్యమే మనుధర్మాకి మరణ శాసనం అని గుర్తించిండు. ఓట్ల ద్వారానే బహుజన రాజ్యం సాధ్యమని ఉత్తర్రప్రదేశ్ ల నిరూపించిండు. గది దేశంల మారుమూల మారు మోగింది. గట్లనే మన భారతదేశంల కూడా బుద్ధుడు మొదలు మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరాం వరకు ఎంతో మంది మహనీయులు విశేషంగా కృషి చేశారు. ఇలాంటి వారి ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఇప్పుడు మహాజన సమాజం పని ఇందులో భాగంగా బడుగు, బలహీనవర్గాలను ఏకం చేసేందుకు పెద్ద సమూహమే సిద్దమైంది. నేతలు ఎన్ని చెప్పినా, గద్దెనెక్కినాక అన్నీ మరిచిపోతారు. అదే నాయకుడే మనోడైతే, గద్దెమీద కూర్చున్నదే మనోడైతే మన సమస్యలకు సత్వరం పరిష్కారం లభిస్తుందన్న ఉద్దేశంతో ఇప్పుడు తెలంగాణల బడుగు, బలహీనవర్గాలు ఒక్కటైతున్నయి. సమాజంలో 93 శాతానికి పైగా ఉన్న బడుగులు ఒక్కటై పిడికిలి బిగిస్తే రాజకీయంగా ముందుకు పోవడం పెద్ద సమస్యేమీ కాదన్నది స్పష్టంగా అర్థమవుతుంది. అందుకే ఇంతవరకు బుల్లెట్లే పోరాటానికి మార్గాలని నమ్మిన గద్దర్ ఇప్పుడు బ్యాలెట్లే పోరు మార్గాలని విశ్వసిస్తున్నారు. అందుకే సామాజిక అంశాన్ని ఎంచుకుని పోరుబాట పట్టారు. పోరుబాటలో పయనిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో సామాజిక శక్తుల శక్తి ఏమిటో చూపించేందుకు సిద్ధమవుతున్నారు.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha,
Plot.No.185, MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: *editpage@suryaa.com*

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 12

జననాలు

1892: ఎస్.ఆర్.రంగనాధన్, భారతదేశ గ్రంథాలయ పితామహుడు.

1919: విక్రం సారాభాయ్, భారతదేశవు భౌతిక శాస్త్రవేత్త

1930: జార్జ్ సోరోస్, హంగేరియన్–అమెరికన్ కరెన్సి స్పెకులేటర్

1939: సుశీల్ కొయిరాలా, నేపాల్ మాజీ ప్రధాని. (మ.2016)

1965: పల్లెర్ల రామ్మోహనరావు, ప్రముఖ కళాకారుడు

మరణాలు

30 బి.సి: క్లియోపాత్ర, గ్రీసు రాణి

1944: కైవారం బాలాంబ, ప్రముఖ అన్నదాత

కైవారం బాలాంబ

కైవారం బాలాంబ (1849– 1944 ఆగస్టు 12) ప్రముఖ అన్నదాత. ఈమె 1849లో గుంటూరు జిల్లాలో జన్మించింది. చిన్నప్పుడే రామాయణం, భాగవతం వంటి పురాణ గ్రంథాలసారాన్ని గ్రహించారు. కైవారం సుబ్బన్న గారితో వివాహం జరిగి భర్తతో మంగళగిరి అత్త వారింటికి వచ్చారు. అనతికాలంలోనే భర్త మరణించారు. మంగళగిరి నరసింహస్వామిని ఉపాసించి దేవుని సేవలోనే శేషజీవితాన్ని గడిపారు. కొంత కాలం తపస్సుచేసి గ్రామంలో అన్నదానం ప్రారంభించారు. నిరాడంబరత, స్వపరభేదం లేని సమదృష్టి, ప్రశాంతచిత్తం వీరి వ్యక్తిత్వ లక్షణాలు. ఈమె మొదలుపెట్టిన అన్నదానం ప్రజల, దాతల ఆదరణకు నోచుకొని క్రమంగా విస్తృతమై వందలాది మంది భక్తులకు బాటసారులకు అన్నదానంచేసే స్థాయికి ఎదిగింది.

పల్లెర రామ్మోహన రావు



పల్లెర్ల రామ్మోహనరావు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ కవి, కళాకారుడు. విమోచనోద్యమకారుడు, రాష్ట్ర మంత్రిగా పనిచేసిన పల్లెర్ల హనమంతరావు ఇతని పెద్దనాన్న. రామ్మోహనరవు 1965, ఆగస్టు 12న జన్మించాడు. పాలమూరు పట్టణంలోనే విద్యాభ్యాసం చేశాడు. ప్రస్తుతం మహబూబ్ నగర్ జిల్లాలోని అడ్డాకుల మండలం వేముల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి శ్రేణి తెలుగు పండితులుగా పనిచేస్తున్నాడు. జిల్లాలోని కళాకారులను ఏకం చేసి రంగస్థల నాటకాలపై ఉపన్యాసాలు ఇవ్వడమే కాకుండా స్వయంగా భజన కీర్తనలు కూడా రచించాడు. శ్రీఅప్పన్నపల్లి ఆంజనేయస్వామి చరిత్ర, శ్రీపార్వతీశ్వర భజనకీర్తనలు రచించాడు. కళారంగానికి సంబంధించి ఇతను రాసిన ఎన్నో వ్యాసాలు వివిధ పత్రికలలో ప్రచురించబడ్డాయి. నాటకాలలో పాత్రలు కూడా వేశాడు.

విక్రం సారాభాయి



విక్రం అంబాలాల్ సారాభాయి (ఆగస్టు 12, 1919 డిసెంబరు 30, 1971) భారతదేశవు భౌతిక శాస్త్రవేత్త. భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు ఆద్యుడు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించినవుడు భారత భవిష్యత్ అవసరాలకు శాటిలైట్ల అవసరం గురించి ఎంతో విషయ సేకరణ చేయటమే గాకుండా, ఆ శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధాని నెహ్రూకు వివరించి, ఆయనను ఒప్పించారు సారాభాయ్. 1962లో భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడయిన హోమీబాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ సెంటర్‌ను ఆయన ఏర్పాటు చేశారు. తదనం తరం ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ఇస్రో ఎన్నో విజయాలను సాధించి భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపచేసింది. భారత అంతరిక్ష రంగ పితామహుడుగా కీర్తి గడించిన సారాభాయ్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 1962లో శాంతి స్వరూప్ భట్నగర్ అవార్డుతో, 1966లో పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది. ఆధునిక శాస్త్రవిజ్ఞానాన్ని మానవ సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగిం చుకోవడంలో మనం ఎవరికీ తీసిపోకుండా ఉండాలని చెప్పాడు.



ఓలా 'షేర్', ఉబెర్ 'పూల్' వాడితే చట్టాన్ని ఉల్లంఘించినట్లే


న్యూఢిల్లీ: క్యాబ్ సంస్థలు ప్రవేశపెట్టిన పూలింగ్, షేరింగ్ సౌకర్యాల వల్ల చాలా లాభాలున్నాయి. ఎక్కువ దూరాన్ని తక్కువ ఖర్చుతో చేరుకునే సదుపాయం ఉండటం వల్ల చాలా మంది ఈ సేవలను ఉపయోగించుకోవడానికి ముందుకొస్తున్నారు. కాకపోతే ఈ సేవలను వాడుతున్న వారందరూ తమకు తెలియకుండానే చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు. ఓలా షేర్, ఉబెర్ పూల్ సేవల ద్వారా భారత మోటార్ వెహికల్ చట్టం సెక్షన్ 66ను పరోక్షంగా ఉల్లంఘిస్తున్నారు.

ఈ చట్టం ప్రకారం ప్రైవేట్ వాహనాల్లో ఇలా ప్రయాణికులను ఎక్కించుకోవడం మధ్యలో దింపి, వేరే వాళ్లను ఎక్కించుకోవడం నిషిద్ధం. సాధారణంగా దేశంలో క్యాబ్లన్నింటికీ కాంట్రాక్ట్ క్యారేజ్ పర్మిట్ మాత్రమే ఉంటుంది. దీని ప్రకారం క్యాబ్ వాహనాలు ప్రయాణికులను ఒక చోట ఎక్కించుకుని వారి గమ్యస్థానంలో చేర్చాలి. అంతే తప్ప మధ్యలో ఎవర్నీ ఎక్కించుకోకూడదు. ఒకవేళ ఓలా షేర్, ఉబెర్ పూల్ వంటి సదుపాయాలకు చట్టబద్ధత కావాలంటే భారత మోటార్ వెహికల్ చట్టం ప్రకారం స్టేజ్ క్యారేజ్ పర్మిట్ పొందాల్సి ఉంటుంది. ఇప్పటికే కర్ణాటక రాష్ట్రం ఈ చట్టానికి విరుద్ధంగా ఉన్నాయని ఉబెర్పూల్, ఓలా షేర్లను నిషేధించింది. ఇప్పటివరకు ఈ సదుపాయాల వల్ల ఎవరికీ ఎలాంటి ప్రమాదాలు, ఇబ్బందులు కలగలేదు కాబట్టి ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదు.



7.5 శాతం వృద్ధి అసాధ్యం

- స్పష్టంగా చెప్పిన ఆర్థిక సర్వే
- పార్లమెంటుకు మిడ్ టర్మ్ నివేదిక
- ప్రవేశపెట్టిన అరుణ్ జైట్లీ
- 6.75 శాతం జీడీపీ క్లిష్టతరం
- జీఎస్టీ, నోట్ల రద్దు కారణాలు
- సంస్కరణలు కొనసాగాల్సిందే
- సిఫార్సు చేసిన ఆర్థిక సర్వే



న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ శుక్రవారం నాడు 2016-17 సంవత్సరానికి సంబంధించి ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. భారత ఆర్థికవ్యవస్థలోని వివిధ అంశాలపై దృష్టిని సారించిన ఈ సర్వే, దేశ ఆర్థిక పరిస్థితుల నిర్వహణ తదితర అంశాలపై తన నివేదికను అందించింది. 2017-18 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం తొలిసారిగా మధ్యంతర ఆర్థిక సర్వేను ముందుంచగా, పుంజుకుంటున్న రూపాయి విలువ, వ్యవసాయ రుణాల రద్దు, జీఎస్టీ అమలు తదితర సవాళ్ల కారణంగా గతంలో అంచనా వేసిన 6.75-7.5 శాతం వృద్ధిని సాధించడం చాలా కష్టమవుతుందని అభిప్రాయపడింది. ముఖ్యంగా జీఎస్టీ నిర్మాణాత్మక సంస్కరణలు, డీమానిటైజేషన్ తదనంతర పరిణామాలను చర్చిస్తూ, ఎయిర్ ఇండియా ప్రైవేటీకరణ సహా, పలు రంగాల్లో ప్రారంభించిన సంస్కరణలను కొనసాగించాలని ఆ నివేదిక ప్రతిపాదించింది. దీంతోపాటు భారతదేశ ఆర్థికవ్యవస్థ ప్రస్తుత స్థితి, మొత్తం వాణిజ్యం, బాహ్య రుణం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఎఫ్డీఐ కింది విదేశీ నిధుల ప్రవాహం తదితర అంశాలపై నివేదికలో ఆర్థిక సర్వే వివరించింది. మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో వేగంగా సంస్కరణలు సాగాలని సర్వే ప్రతిపాదించింది. కాగా, ప్రస్తుత పరిస్థితుల్లో 7.5 శాతం స్థూల జాతీయోత్పత్తి రేటు సాధించడం అసాధ్యమేనని అభిప్రాయపడింది. పలు రాష్ట్రాల్లో రైతు రుణమాఫీతో వృద్ధి రేటు కుదేలైందని పేర్కొంది. ద్రవ్యోల్బణం 2018 మార్చినాటికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన 4 శాతం లక్ష్యం కిందికి దిగి వస్తుందని పేర్కొంది. మరోవైపు 2017-18 సంవత్సరానికి పెట్టుకున్న జీడీపీ టార్గెట్ రేటును సాధించడం పెద్ద సవాల్ అని ప్రధాని ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రహ్మణ్యన్ మీడియా సమావేశంలో వెల్లడించారు. నెమ్మదిగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ ఆర్థిక పరిస్థితిని ప్రతిబింబిస్తూ, భారత ఎగుమతులు 2016-17 నాటికి 12.3 శాతం వద్ద సానుకూలంగా మారాయి. దిగుమతులు 1.0 శాతం పెరగడంతో 2016-17 నాటికి వాణిజ్య లోటు 112.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2015-16 నాటికి ఇది 130.1 బిలియన్ డాలర్లు. ప్రస్తుత ఆర్థిక లోటు 2016-17 నాటికి జీడీపీ 0.7 శాతం వరకు పెరిగింది, 2015-16లో 1.1 శాతం నుండి వాణిజ్య లోటులో పదునైన సంకోచం ఏర్పడింది. 2013-14 నుంచి 2015-16 మధ్యకాలంలో చెల్లింపుల పరిస్థితిని నిరుపయోగం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుత ఆర్థిక లోటు తగ్గడంతో 2016-17లో మరింత మెరుగుపడింది. విదేశీ మారకద్రవ్యం మరింత పెరిగిందని ఆర్థిక సర్వే పేర్కొంది. 2015-16 నాటికి 55.6 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాగా, 2016-17లో స్థూల ఎఫ్డీఐ 60.2 బిలియన్ డాలర్లకు పెరిగింది. అయితే నికర పెట్టుబడులు 35.6 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2015-16 నాటికి ఇది 36.0 బిలియన్ డాలర్ల నుంచి 1.1 శాతానికి పరిమితమైంది. కరెంట్ అకౌంట్ లోటును నడువుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో, బ్రెజిల్ తర్వాత 2017 జూలై 7 వ తేదీ నాటికి 386.4 బిలియన్ డాలర్ల నిల్వలతో భారత్ రెండవ అతిపెద్ద విదేశీ మారక ద్రవ్యాన్ని కలిగి ఉందని సర్వే తేల్చింది.


2017 మార్చి చివరినాటికి విదేశీ రుణ సూచికలు 2017 చివరినాటికి మెరుగయ్యాయి. 2017 మార్చి చివరినాటికి భారత్ మొత్తం విదేశీ రుణాల నిల్వ 471.9 బిలియన్ డాలర్లుగా నమోదైంది. 3.1 బిలియన్ డాలర్లు (2.7 శాతం) విదేశీ మారకద్రవ్యం గత ఏడాది 74.3 శాతంతో పోలిస్తే విదేశీ మారకద్రవ్యం 78.4 శాతం విదేశీ రుణాన్ని అందించింది. అయితే, విదేశీ మారకద్రవ్యం జిడిపికి 20.2 శాతానికి పడిపోయింది. ఋణ సేవల నిష్పత్తి 8.8 శాతం నుండి 8.3 శాతానికి పడిపోయిందని ఆర్థిక సర్వే నివేదించింది.

11-8-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	31,187.25
గరిష్ఠం	31,494.61
కనిష్ఠం	31,121.63
ముగింపు	**31,213.59**
మార్పు (పా)	-317.74
మార్పు (శా)	-1.06

నిఫ్టీ	
ఆరంభం	9,872.85
గరిష్ఠం	9,892.65
కనిష్ఠం	9,776.20
ముగింపు	**9,710.80**
మార్పు (పా)	-109.45
మార్పు (శా)	-1.11

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,090.55	-96.73	-0.95
S&P BSE SENSEX Next 50	32,381.53	-197.51	-0.61
S&P BSE 100	10,063.16	-90.91	-0.90
S&P BSE MidCap	14,726.27	-29.58	-0.20

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
MARKSANS	39.55	+2.30	+6.17
JUBILANT	682.10	+39.45	+6.14
CGPOWER	75.55	+3.80	+5.30
TATAGLOBAL	163.95	+7.90	+5.06
SINTEX	28.55	+1.25	+4.58

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
CENTRALBK	73.30	-8.75	-10.66
JPASSOCIAT	21.30	-2.05	-8.78
ADANITRANS	107.55	-9.50	-8.12
MANAPPURAM	85.85	-7.50	-8.03


టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
HCLTECH	872.70	230.57	2678772
COCHINSHIP	522.00	162.67	3245290
SBIN	280.65	122.25	4249594
FORTIS	151.70	68.69	4514834
AMARAJABAT	800.75	66.50	826261

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.7382	యూరో	75.2876
యన్	57.6300	పౌండ్	83.1465

మార్కెట్లపై అమెరికా, ఉత్తర కొరియాల ఎఫెక్ట్
కుప్పకూలిన స్టాక్ మార్కెట్
వారంలో 1000 పాయింట్లకు పైగా పతనమైన బీఎస్ఈ సెన్సెక్స్



ముంబై: అమెరికా, ఉత్తర కొరియాల మధ్య అంతకంతకూ పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా అన్ని స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూవుతున్నాయి. ఇన్వెస్టర్లు అమ్మకాలకే మొగ్గుచూవుతున్నారు. ఈ నేపథ్యంలో క్యాపిటల్ గూడ్స్, ఇన్ఫ్రా, రియాల్టీ, ఆటో, మెటల్, హెల్త్ కేర్ సూచీలు నష్టాలను చవిచూశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 318 పాయింట్లు పతనమై 31,213కు పడిపోయింది. నిఫ్టీ 109 పాయింట్లు కోల్పోయి 9,711కు చేరింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్‌లో మార్క్ సాస్ ఫార్మా (6.17%), జుబిలెంట్ లైఫ్ సైన్సెస్ (6.14%), సీజీ పవర్ అండ్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ (5.30%), టాటా గ్లోబల్ బెవరేజెస్ (5.06%), సింటెక్స్ ఇండస్ట్రీస్ (4.58%) ఉండగా, నష్టపోయిన కంపెనీల్లో ఇండో కౌంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (-13.24%), సెంట్రల్ బ్యాంక్ (-10.66%), జై ప్రకాశ్ అసోసియేట్స్ (-8.78%), అదానీ ట్రాన్స్ మిషన్ (-8.12%), మనప్పురం ఫైనాన్స్ (-8.03%) తదితరాలు ఉన్నాయి.


దూసుకెళ్లిన బంగారం ధర: కొరియా, అమెరికాల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీయడంతో పలు కంపెనీలు నష్టాల్లో నడిచాయి. అమెరికా అధీనంలోని గువామ్ ద్వీపంపై తాము దాడులు చేస్తామని కొరియా ప్రకటించడం, దానిపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఉద్రిక్తతలు పెరుగగా, గురువారం అమెరికా మార్కెట్లతో పాటు, శుక్రవారం ఆసియా మార్కెట్లు నష్టాల్లో మునిగాయి. యుద్ధం రావచ్చన్న ఆందోళనలో ఉన్న ఇన్వెస్టర్లు నూతన కొనుగోళ్లకన్నా, విక్రయాలవైపే మొగ్గుచూవుతున్నారు. గత వారంలో 10 వేల మార్కును దాటిన నిఫ్టీ, శుక్రవారం నాడు కీలకమైన 9,750 పాయింట్ల స్థాయి వద్ద సైతం మద్దతును కూడగట్టుకోవడంలో విఫలమైంది. గురువారం నాటి ఆసియా మార్కెట్లలో నిక్కీ 0.1 శాతం, స్ట్రెయిట్స్ టైమ్స్ 1.32 శాతం, హాంగ్ సెంగ్ 2 శాతం, కోస్పీ 1.8 శాతం, షాంగై కాంపోజిట్ 1.5 శాతం నష్టపోయాయి. ఇదిలావుండగా, మార్కెట్లు నష్టాల్లో ఉన్న వేళ, తమ పెట్టుబడులు బులియన్ మార్కెట్లో సురక్షితంగా ఉంటాయని భావిస్తున్న ఇన్వెస్టర్లు బంగారం కొనుగోళ్లకు వెల్లువెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో బంగారం ధర మరో రూ. 300కు పైగా పెరిగింది. 10 గ్రాముల బంగారం ధర ప్రస్తుతం రూ. 29.,230 వద్ద ఉండగా, వెండి ధర కిలోకు రూ. 40 వేల వద్ద కొనసాగుతోంది. క్రూడాయిల్ ధర కూడా పడిపోయింది. డాలర్ తో రూపాయి మారకపు విలువ 19 పైసలు పడిపోయి రూ. 64.34 వద్దకు చేరింది.

సింగిల్ బెడ్‌రూంలకు అత్యధిక డిమాండ్

HOUSING.com PROPTIGER.COM makaan

చెన్నై: ప్రముఖ ఎలరా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో భాగమైన హౌసింగ్ డాట్ కాం తాజాగా ప్రోప్ టైగర్ డాట్ కాం, మకాన్ డాట్ కాంల సౌజన్యంతో దేశంలో ఇళ్ల రెంట్‌లకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించాయి. ఈ సర్వేను దేశంలోని ఏడు ప్రముఖ నగరాల్లో నిర్వహించారు. వీటిలో ముంబై, గుర్గావ్, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, పూణె తదితర పట్టణాలున్నాయి. దేశంలో అద్దె ఇళ్లకు మరింత డిమాండ్ పెరుగుతున్నట్లు సర్వేలో వెల్లడైంది. ముంబై, గుర్గావ్, బెంగళూరు, పూణె తదితర ప్రాంతాల్లో అద్దె ఇళ్లకోసం వెతికేవారిలో 75శాతం మంది అన్ ఫర్నిష్డ్ సింగిల్ బెడ్ రూమ్‌ల కోసం చూస్తున్నట్లు తేలింది. అలాగే 61శాతం మంది ప్రజలు ఇండిపెండెంట్ ఇళ్లకోసం వెతుకుతున్నారని సర్వేలో వెల్లడైంది.

బై వన్ - గెట్ వన్ ఆఫర్ ప్రకటించిన లెన్స్‌కార్ట్



ముంబై: దేశంలో ప్రముఖ ఐవేర్ బ్రాండ్‌గా పేరొందిన లెన్స్‌కార్ట్ డాట్ కాం రాబోయే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. వినూత్న సన్ గ్లాసెస్ డిజైన్లను మార్కెట్‌లోకి తీసుకువచ్చినట్లు సంస్థ తెలిపింది. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బైవన్ -గెట్ వన్ ఆఫర్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. ఈ ఆఫర్ ఆగస్టు 16న కూడా ఉంటుందని సంస్థ పేర్కొంది. లెన్స్‌కార్ట్ సంస్థ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా కూడా తమ ఉత్పత్తులను కొనుగోలు చేయవచ్చని సంస్థ తెలిపింది. ఈ అవకాశం దేశవ్యాప్తంగా ఉన్న అన్ని లెన్స్‌కార్ట్ షోరూంలలోనూ అందుబాటులో ఉంటుందని సంస్థ పేర్కొంది.

స్టాంపు డ్యూటీని తగ్గించాలని టిబిఎఫ్ వినతి



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో నిర్మాణరంగం అభివృద్ధి పథంలో సాగాలంటే స్టాంపు డ్యూటీని 2 శాతం తగ్గించాలని ప్రభుత్వాన్ని తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ (టిబిఎఫ్) కోరింది. హైదరాబాద్‌లో టిబిఎఫ్ అధ్యక్షుడు ప్రభాకరరావు అధ్యక్షతన మూడవ వార్షికోత్సవ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో నిర్మాణ రంగంలో 10శాతం వరకూ నష్టాలు ఎదురవుతున్నాయని, వీటిని నివారించాలంటే స్టాంపు డ్యూటీని తగ్గించాలని కోరారు. ఈ సందర్భంగా టిబిఎఫ్ సభ్యుడు రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్నిరంగాలతో స్నేహ పూర్వకంగా మెలుగుతున్నదన్నారు. దీనిలో భాగంగా తెలంగాణ అభివృద్ధికి ఏడు జీవోలు తీసుకువచ్చినట్లు తెలిపారు.

ఈపేలేటర్‌తో ఐఆర్‌సీటీసీ భాగస్వామ్యం

హైదరాబాద్: డిజిటల్ చెల్లింపులు పెంచడం వైపు మరో ముందడుగా పని చేస్తున్న ఐఆర్‌సిటిసి తాజాగా ఈపేలేటర్ సంస్థ తో భాగస్వామ్యం ద్వారా బుక్ నౌ పే లేటర్ సేవతో ముందుకు వచ్చింది తద్వారా వేగంగా టిక్కెటింగ్ చేసే సౌలభ్యం ఉంటుంది. బుధవారం పార్లమెంటు సమావేశాలలో రెల్వే మంత్రి రాజెన్ గోహెన్ దీనిపై చర్చించారు. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న అర్థశాస్త్ర ఫిన్‌టెక్ కంపెనీ కి చెందిన ఈ పే లేటర్ సంస్థ ద్వారా వినియోగదారులు కేవలం ఒక క్లిక, ఓటిపి ద్వారా టికెట్లను ఎంతో సులువుగా బుక్ చేసుకోవచ్చు, క్రెడిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్ వంటి పద్దతి లో కంటే సరళమెన మరియు వేగంగా టికెట్ లను బుక్ చేసుకునేందుకు ఈ భాగస్వామ్యం అవకాశం కల్పించింది.

ఫెయిర్ సెంట్.కామ్‌లో పెట్టుబడులతో లాభాలు

FAI₹CENT.com

న్యూఢిల్లీ: భారతదేశంలో అతిపెద్ద పీర్-టు-పీర్ లెండింగ్ ప్లాట్ఫారమ్ అయిన ఫెయిర్ సెంట్.కామ్ ఒక లాభదాయకమెన నూతన పెట్టుబడి అవకాశాన్ని అందిస్తోంది. రుణాలు కావాల్సిన రుణగ్రహీతలతో మిగులు నిధులను కలిగి ఉన్న రుణదాతలు వారు వడ్డీకి రుణాలు ఇస్తూ రుణగ్రహీతలతో కలువుతుంది, తద్వారా ఇంటర్మీడియరి మార్జిన్లను లేకుండా ఉంటుంది. దీంతో రుణగ్రహీతలు వేగవంతమైన, చవకైక క్రెడిట్స్ యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుంది దీంతో రుణదాతలు తమ నిష్క్రియాత్మక ధనంపె అధిక రాబడిని పొందవచ్చు.

బిగ్ సిలో నోకియా 5 ప్రి బుకింగ్స్



హైదరాబాద్ : నోకియా ఫోన్ల తయారీ సంస్థ అయిన హెచ్ఎండీ గ్లోబల్ హైదరాబాద్‌లో నోకియా 5 ప్రిబుకింగ్స్‌కు గాను బిగ్ సితో భాగస్వామ్యం కుదుర్చుకుంది. నోకియా 5 అనేది స్లీక్‌గా ఉండే కాంపాక్ట్ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్. చేతిలో చక్కగా ఇమిడిపోతుంది. నోకియా 5 అనేది 6000 సిరీస్ అల్యూమినియం సింగిల్ బ్లాక్ నుంచి అద్భుతంగా, కార్నింగ్ గొరిల్లా గ్లాస్‌తో కూడిన లామినేటెడ్ 5.2 అంగుళాల ఐపీఎస్ హెచ్‌డి డిస్ప్లేగా దీనిని రూపొందించారు. 2017 ఆగస్టు 15 నుంచి దేశంలోని ప్రముఖ మొబైల్ రిటైల్ స్టోర్స్‌లో సిఫారసు చేయబడిన బెస్ట్ బై రేటు రూ.12,899లకు నోకియా 5 లభ్యమవుతుంది. ఈ సందర్భంగా హెచ్ఎండీ గ్లోబల్ జీఎం టి.ఎస్. శ్రీధర్ మాట్లాడుతూ 5.2 అంగుళాల నోకి యా 5 తిరుగులేని ప్యాకెటబుల్ ఫోన్. దీనికి ఉండే స్లీక్ డిజైన్, దాన్ని మీరు మరింత కాలం చేతిలో పట్టుకునేలా చేస్తుందని అన్నారు.

కార్టూన్ నెట్‌వర్క్‌లో అస్లీ ఓగ్గీ తిరిగిరాక



ముంబై: చిన్నారులను అమితంగా ఆకర్షించే పెస్కీ కాక్రోచస్ బ్యాటిల్ తిరిగి కార్టూన్ నెట్‌వర్క్‌లో ప్రారంభం కానుంది. దీంతో రియల్ ఓగ్గీ, క్రాకోచస్‌ల యుద్ధం చిన్నారులను మరింతగా అలరించేందుకు సిద్ధమైంది. బాలలను మరింతగా అలరించేందుకు నూతన ఎపిసోడ్‌లను రూపొందించినట్లు తెలిపింది. కార్టూన్ నెట్‌వర్క్‌లో ఈ కార్యక్రమం ఆగస్టు 14 నుంచి ప్రారంభంకానుంది. సోమవారం నుంచి శుక్రవారం వరకూ ప్రతీరోజూ సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుందని ఛానల్ పేర్కొంది.

కబడ్డీ పోటీలకు అనూహ్య స్పందన

ముంబై: వివో ప్రో కబడ్డీ సీజన్ -5ను క్రీడాభిమానుల నుంచి అనూహ్య స్పందన లభించింది. టోర్నమెంట్ ఇనాగరల్ వీక్‌ను 132 మిలియన్ల మంది ప్రేక్షకులు వీక్షించారు. సీజన్ 5 వివో ప్రో కబడ్డీకి స్టార్ స్పోర్ట్స్ అధికారిక బ్రాడ్ కాస్టర్‌గా వ్యవహరించింది. ఇండియన్ స్పోర్ట్ గా పేరొందిన కబడ్డీకి అపరిమితమైన ఆదరణ లభించింది. ఈ సీజన్‌లో మొత్తం 13 గేమ్‌లు జరగగా మొత్తం 376 మంది క్రీడాభిమానులు వీక్షించారు. దేశవ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉన్న కబడ్డీకి ఈ పోటీల కారణంగా మరింత ఆదరణ పెరిగింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటకలో కబడ్డీకి క్రీడాభిమానుల సంఖ్య మరింత పెరిగింది.

స్వతంత్ర దినోత్సవంపై ఎన్‌జీసీలో ప్రత్యేక కార్యక్రమం



హైదరాబాద్: భారత స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా ప్రముఖ నేషనల్ జియోగ్రఫిక్ ఛానల్‌లో దేశానికి సమున్నత సేవలు అందిస్తున్న ఇండియన్ నేవల్ అకాడమీపై ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి ప్రసారం చేస్తున్నట్లు తెలిపారు. కాగా ఐఎన్ఎ ఆసియాలోనే అనిపెద్ద నేవల్ అకాడమీగా పేరొందింది. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఉదయం 9 గంటల నుంచి గంటపాటు ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయనున్నట్టు ఛానల్ తెలిపింది. ఇండియన్ నేవీలో చేరిన యువతీయువకులు అందిస్తున్న సేవలను ప్రసారం చేసే ఈ కార్యక్రమంలో ప్రకటనలకు స్థానం లేదని ఛానల్ వివరించింది. దేశానికి రక్షణ కవచంగా నిలుస్తున్న వీరి సేవలు నిరుపమానమని ఛానల్ పేర్కొంది.


తయారీ రంగంలో మమ్మల్ని చేరలేరు
భారత్‌పై చైనా పత్రిక వ్యంగ్య కథనం

న్యూఢిల్లీ: ఇండియాపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తోన్న చైనా అధికారిక పత్రిక గ్లోబల్ టైమ్స్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. తయారీ రంగంలో తమను చేరుకోవాలంటే భారత్‌కు ఇప్పట్లో అయ్యే పనికాదని పేర్కొంది. తమ దేశంలోని ఇండస్ట్రియల్ చైన్ కారణంగా అక్కడ తయారయ్యే వస్తువుల ధరలు తక్కువగా ఉంటున్నాయని, భారత్లో అది సాధ్యం కాదని విమర్శలు చేసింది. ప్రపంచ తయారీ హబ్గా మారేందుకు భారత్కు చాలా ఏళ్లు పడుతుందని పేర్కొంది. కాకపోతే ఇండియాకు ఓ అడ్డదారి ఉందంటూ ఓ ఉచిత సలహా ఇచ్చింది. విదేశీ పెట్టుబడులతో భారత్ సులువుగా గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్గా మారవచ్చని ఆ కథనంలో పేర్కొంది. వినియోగదారుల మార్కెట్ పరిణితి చెందితే భారత్ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించవచ్చని రాసుకొచ్చింది. భారత్లో విక్రయిస్తోన్న తమ వస్తువులు చవకగా దొరుకుతుండడంతో వాటిని వాడేందుకు ఎంతో మంది ఆసక్తికనబరుస్తున్నారని పేర్కొంది. డోక్లాం వివాదం నేపథ్యంలో తమదేశ వస్తువులను వాడవద్దని ఇండియాలోని కొందరు అతివాదులు వాపోతున్నారని అంది.

ఉద్యోగం మారితే పీఎఫ్ అకౌంట్ బదిలీ మరింత సులువు



న్యూఢిల్లీ: వచ్చే నెల నుంచి ఉద్యోగం మారిన వెంటనే పీఎఫ్ అకౌంట్ కూడా ఆటోమేటిక్గా బదిలీ అయ్యే సౌలభ్యాన్ని ఈపీఎఫ్ఓ కల్పించనుంది. ఈ మేరకు చీఫ్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ వీపీ జాయ్ స్పష్టం చేశారు. ఈపీఎఫ్ఓను ఉద్యోగికి అనుకూలంగా మార్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. 'చాలామంది ఉద్యోగం మారిన వెంటనే పాత పీఎఫ్ అకౌంటును అర్థంతరంగా మూసివేసి, కొత్త అకౌంట్ను ఓపెన్ చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల పాత అకౌంట్లో ఉన్న మెచ్యూర్డ్ అమౌంట్ వృథా అవుతోంది' అని జాయ్ అన్నారు. పాత అకౌంట్ను కొత్త ఉద్యోగానికి బదిలీ చేసుకునే అవకాశం ఉన్నా ధ్రువీకరణ పత్రాలు, పరిశీలన వంటి విధానాలు ఉండటం వల్ల చాలా మంది ఉద్యోగులు బదిలీ చేసుకునేందుకు మొగ్గు చూపడం లేదని ఆయన వివరించారు. ప్రస్తుతం పీఎఫ్ అకౌంట్కు ఆధార్ తప్పనిసరి చేయడం వల్ల ఎలాంటి ధ్రువీకరణ లేకుండానే ఉద్యోగం మారగానే మూడు రోజుల్లో పీఎఫ్ అకౌంట్ కూడా ఆటోమేటిక్గా బదిలీ అయ్యేలా చేసేందుకు అవకాశం ఉందని జాయ్ పేర్కొన్నారు. దీంతో పాటు త్వరలో మరిన్ని సేవలను ప్రవేశపెడతామని జాయ్ చెప్పారు.



ఫెడెక్స్ పోటీల్లో విజేతగా వరుణ్ అగ్రో

న్యూఢిల్లీ: ప్రపంచంలో అతిపెద్ద ట్రాన్స్‌పోర్టు కంపెనీ ఫెడ్ఎక్స్ ఎక్స్‌ప్రెస్ దేశంలోని చిన్న వ్యాపారాలు గ్రాంట్ పోటీలకు సంబంధించిన విజేతలను ప్రకటించింది. ముంబైలో జరిగిన ఫైనల్ పోటీలో నాసిక్ కేంద్రంగా పనిచేస్తున్న వరుణ్ అగ్రో ప్రాసెసింగ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ విజేతగా నిలిచింది. ఎస్ఎస్‌కె ప్రావీ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జయంత్ బెనర్జీ, బ్లూమ్ వెంచర్స్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అశీస్ పాపాడియా తదితరులు విజేతలను ఎంపికచేశారు. ఈ పోటీలకు మొత్తం 100 ఎంట్రీలు రాగా భారతదేశంలో తొలిసారిగా పోటీ జరిగింది.

ఆర్టికల్ 35-ఏ, ఆర్టికల్ 370లపై మోడీ హామీ ఇచ్చారు

జమ్ము కాశ్మీర్ సీఎం మెహబూబా ముఫ్తీ

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీతో జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ శుక్రవారం సమావేశమయ్యారు. భేటీ అనంతరం మీడియాతో మెహబూబా మాట్లాడుతూ, ఆర్టికల్ 35-ఏ, ఆర్టికల్ 370లను గౌరవిస్తామని మోడీ తనకు హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఆర్టికల్ 370పై యథాతథ స్థితిని కొనసాగించాలని, దీనికి వ్యతిరేకంగా వెళ్లరాదని రెండు పార్టీల పొత్తులో భాగంగా తాము విధించుకున్న నిబంధన అని చెప్పారు. ఆర్టికల్ 35-ఏకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను ప్రస్తుతం సుప్రీం కోర్టులోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం విచారిస్తోంది. ఈ ఆర్టికల్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ 'వీ ది సిటిజెన్స్' అనే స్వచ్ఛంద సంస్థ 2014లో సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని వేసింది. ఈ ఆర్టికల్ వల్ల కాశ్మీర్‌లో స్థానికేతరులకు అన్యాయం జరుగుతోందని, ప్రభుత్వ ఉద్యోగాలను పొందలేరని, ఆస్తులను కొనుగోలు చేయలేరని పిటిషన్‌లో పేర్కొంది. కాశ్మీరీల అధికారాలను, ప్రత్యేక హక్కులను ఈ ఆర్టికల్ సంరక్షిస్తుంది. ఈ నేపథ్యంలో గత నెలలో మెహబూబా మాట్లాడుతూ, జమ్ము కాశ్మీర్ ప్రత్యేక హోదాకు భంగం వాటిల్లితే ఇక్కడ ఉన్నవారెవరూ జాతీయ పతాకాన్ని తమ భుజాన మోయరని హెచ్చరించారు. మరో వైపు, ఆర్టికల్ 370, ఆర్టికల్ 35-ఏలను రద్దు చేయడానికి ఇదే సరైన సమయమని జమ్ము కాశ్మీర్ బీజేపీ శ్రేణులు చెబుతుండడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే ప్రధానితో మెహబూబా భేటీ అయ్యారు.

భూమి వంటి రెండు ఉపగ్రహాలను గుర్తించిన శాస్త్రవేత్తలు

న్యూయార్క్ : మన భూమిని పోలిన రెండు కొత్త గ్రహాలను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. మన సూర్యుడి వంటి ఒక నక్షత్రానికి సమీపంలో ఉన్న ఈ రెండు గ్రహాలూ మానవ ఆవాసానికి అనువుగా ఉంటాయని వారు సూచించారు. ఈ రెండు గ్రహాలు ఇంచుమించు భూమి పరిమాణంలోనే ఉన్నాయని వారు చెబుతున్నారు. భూమి కంటే ఈ రెండు గ్రహాలు కేవలం 1.7 రెట్లు పెద్దగా ఉన్నాయని చెప్పారు. టౌ సెటీ అనే నక్షత్ర పరిధిలో ఈ రెండూ తిరుగుతున్నాయని వారు తెలిపారు.

ఆ ఎస్పీపై చర్యలేవీ?



- **నేరెళ్ల ఘటనపై డీజీపీని కలసిన అఖిల పక్ష నేతలు**
- **కేటీఆర్‌ను సంతోష్ పెట్టడానికే**
- **న్యాయం కోసం త్వరలోనే మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తా : రేవంత్**

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఇటీవల సంచలనం సృష్టించిన నేరేళ్ల ఘటనపై తెలంగాణ డీజీపీ అనురాగ్ శర్మతో అఖిలపక్షం భేటీ అయ్యింది. డీజీపీని కలిసిన వారిలో కాంగ్రెస్‌కార్యనిర్వాహక అధ్యక్షుడు భట్టి విక్రమార్క, టీడీపీ కార్యనిర్వహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి డీజీపీని కలిసి సుమారు అరగంటపాటు చర్చించారు. అనంతరం నేతలు మీడియాతో మాట్లాడుతూ.. ఎస్పీ సహా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరామన్నారు. ముగ్గురు బలహీనవర్గాలకు చెందినవారు, నలుగురు దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని డీఎస్పీకి వివరించినట్లు భట్టి మీడియాకు వివరించారు. ఎస్పీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులే కొట్టారని బాధితులు చెప్పినా విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారంటూ మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భేటీలో పోలీస్ అధికారులపై అట్రాసిటీ కేసులు ఎందుకు పెట్టలేదని అడిగామని తెలిపారు. పోలీసులు దాడి చేశారని ప్రభుత్వమే ఒప్పుకుందని.. బాధ్యులైన పోలీసు అధికారులపై వెంటనే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంతడ్డి మాట్లాడుతూ నేరేళ్ల ఘటనలో ఎస్ఐ ఒక్కడినే బాధ్యుడిని చేశారని.. బాధితులు ఎస్పీ విశ్వజిత్‌పై కూడా ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదుపై ప్రభుత్వం స్పందించలేదని తెలిపారు. ఇసుక లారీ యాజమాన్యంపై ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు.

కేటీఆర్‌ను సంతోష్ పెట్టడానికే

రాజకీయ చర్యలకు తలొగ్గకుండా చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరినట్లు రేవంత్‌రెడ్డి ల్లడించారు. సిరిసిల్ల ఎస్పీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీడీపీ నేత రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. సాయంత్రం ఆరు తర్వాత ఇసుక లారీలు తిరగటానికి వీల్లేదు.. రాత్రి తొమ్మిది గంటలకు లారీలు దగ్ధం ఘటన జరిగిందన్న విషయాన్ని రేవంత్ గుర్తు చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గితే కోర్టులను ఆశ్రయిస్తామని డీజీపీకి చెప్పినట్లు ఆయన మీడియాకు వివరించారు. కేటీఆర్‌ను సంతోష్ పెట్టడానికే పోలీసుశాఖ పనిచేస్తోందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. న్యాయం కోసం త్వరలోనే మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు ఎస్పీని సస్పెండ్ చేస్తేనే బాధితులకు న్యాయం జరుగుతుందని వ్యాఖ్యానించారు.

ఫార్మా రంగంలో అపార అవకాశాలు

ఏపీ శాసనసభాపతి కోడెల శివప్రసాద్

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలోని ఇతర రంగాలతో పోలిస్తే ఫార్మా రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆంధ్రప్రదేశ్ స్పీకర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. ఈ రంగంలో ఉన్న అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలన్నారు. విజయవాడ శివారులోని నిమ్రా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఫార్మోరియా ఫార్మా మూడు రోజుల సదస్సును ఆయన మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1997-1998 మధ్యకాలంలో అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన విద్యారంగ సంస్కరణల వల్లే రాష్ట్రంలో పెద్దఎత్తున వైద్య, ఫార్మా కళాశాలలు ఏర్పాటె విద్యార్థులు చదువుకునే అవకాశం కలిగిందన్నారు. సమీప భవిష్యత్తులో ఫార్మా రంగానికి మరింత విస్తృతమైన అవకాశాలు కలుగుతాయని, విద్యార్థులు ఆ అవకాశాలను అందిపుచ్చుకుని పారిశ్రామికవేత్తలుగా మారాలని సూచించారు. ఫార్మోరియా సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, ఫార్మా సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

మొదటి పేజీ తరువాయి

ఉచితమైనా అమ్మకమా!

ధరలను ప్రభుత్వం ప్రకటించింది. ఇసుక రీచ్‌ల నుంచి లారీ, ట్రాక్టర్లకు ఎంత తీసుకోవాలన్నది కమిటీలు నిర్ణయించాయి. కలెక్టర్ ఆధ్వర్యంలో నలుగురు సభ్యులతో కమిటీ నియమించడం జరిగింది. అధిక ధరలకు ఇసుక అమ్మితే కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి...

తమ సమస్య పరిష్కారం కోసం కొంత కాలంగా ఆందోళన చేస్తున్న కడప ఫాతిమా మెడికల్ కళాశాల విద్యార్థులు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఢిల్లీలో కలిసారు. వారి సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. న్యాయం చేయాలని కోరారు. అందుకు చంద్రబాబు కూడా సానుకూలంగా స్పందించారు. విద్యార్థుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీలు, ఇతర అధికారులను ఆదేశించారు.

వైఎస్ జగన్ వల్ల చంద్రబాబుకు ప్రాణహాని...

వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి వల్ల సీఎం చంద్రబాబు నాయుడికి ప్రాణహాని ఉందంటూ టీడీపీ నేతలు డీజీపీకి ఫిర్యాదు చేశారు. శుక్రవారం సాయంత్రం డీజీపీని కలిసిన టీడీపీ నేతలు కడియాల బుచ్చిబాబు, దేవినేని అవినాష్ జగన్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన టీడీపీ నేతలు జగన్ నేరచరిత్ర ఉన్న వ్యక్తని చెప్పుకొచ్చారు. ఇటీవల నంద్యాలలో జరిగిన బహిరంగసభలో జగన్ చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

యుద్ధానికి సన్నద్ధం వార్తలను ఖండించిన భారత్

గ్రామాలను ఖాళీ చేయించలేదన్న ఆర్మీ

న్యూఢిల్లీ : డోక్లామ్ స్టాండాఫ్ విషయంలో భారత్, చైనా మధ్య దాదాపు రెండు నెలలుగా ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో యుద్ధానికి భారత్ సిద్ధమవుతోందన్న వార్తలను ఇండియన్ ఆర్మీ ఖండించింది. సిక్కిం- భూటాన్- టిబెట్ ట్రి కూడలి సమీపంలోని గ్రామాలైన కుప్పుప్, నాథంగ్, జులుక్ మొదలైనవాటిని ఖాళీ చేయిస్తున్నట్టు వచ్చిన వార్తలను ఆర్మీ తోసిపుచ్చింది. అటువంటిదేమీ లేదని తేల్చి చెప్పింది. ఉద్రిక్తతలు పెంచే ఇటువంటి వార్తలను ప్రచారం చేయవద్దని సూచించింది. అయితే, చైనా కనుక ఎటువంటి రెచ్చగొట్టే చర్యలకు దిగినా భారత్ మాత్రం తగిన రీతిలో బదులు ఇస్తుందని ఆర్మీ వర్గాలు స్పష్టం చేశాయి. కాగా, లడఖ్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు 4,057 కిలో మీటర్ల మేర ఉన్న వాస్తవాధీన రేఖ వెంబడి ఇండియన్ ఆర్మీ మాత్రం అప్రమత్తంగా ఉంది.

భారతీయులతో నిండిపోతున్న విదేశీ జైళ్లు

న్యూఢిల్లీ : భారతీయులతో విదేశీ జైళ్లు నిండిపోతున్నాయి. దాదాపు 7,620 మంది భారతీయులు విదేశీ జైళ్లలో మగ్గిపోతున్నారు. వీరిలో అత్యధికులు సౌదీ అరేబియా జైళ్లలో శిక్షలు అనుభవిస్తున్నారు. బుధవారం లోక్‌సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎంజె అక్బర్ సమాధానమిస్తూ ఈ వివరాలు వెల్లడించారు. అయితే, గోప్యత విధానాల కారణంగా ఖైదీల వివరాలను ఆయా దేశాలు వెల్లడించడం లేదని పేర్కొన్నారు. ఖైదీలకు సంబంధించిన వ్యక్తులు ఆ విషయాన్ని వెల్లడిస్తే తప్ప విషయం బయటకు రావడం లేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. తమ వద్ద ఉన్న గణాంకాల ప్రకారం మొత్తం 86 జైళ్లలో 7,620 మంది భారతీయులు జైలు శిక్ష అనుభవిస్తున్నారని, వారిలో 50 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. మహిళల్లో అత్యధికులు ఆగ్నేయ ఆసియా దేశాలైన శ్రీలంక, చైనా, నేపాల్, గల్ఫ్, అమెరికా, బ్రిటన్ దేశాల్లోని జైళ్లలో ఉన్నట్టు వివరించారు. విదేశీ జైళ్లలో ఉన్న భారతీయుల్లో 56 శాతం మంది గల్ఫ్ దేశాల్లోని జైళ్లలో ఉన్నట్టు వివరించారు. ఆర్థిక నేరాలు, దోపిడీ, లంచం కేసుల్లో వీరు శిక్ష అనుభవిస్తున్నట్టు చెప్పారు. వారిలో కొందరు మద్యం తాగడం, విక్రయించడం తదితర నేరాలతో అరెస్టయ్యారన్నారు. సౌదీ అరేబియాలో అది చట్టవిరుద్ధమని మంత్రి వివరించారు. అలాగే థాయిలాండ్, మలేసియా, సింగపూర్, ఇండోనేషియాలో 500 మంది శిక్షలు అనుభవిస్తున్నట్టు తెలిపారు. పాకిస్తాన్ జైళ్లలో 500 మంది జాలర్లు సహా 546 మంది ఉన్నట్టు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా, కెనడా దేశాల్లో 115 మంది శిక్షలు అనుభవిస్తున్నట్టు మంత్రి సభకు తెలిపారు.

తెలంగాణలో

పొడవనున్న కొత్త పొత్తులు?

- **టీడీపీ, వామపక్షాలతో కాంగ్రెస్ జట్టు**
- **కేసీఆర్ ఆపరేషన్ ఆకర్ష్‌తో బలహీనపడ్డ విపక్షాలు**
- **2019లో గెలుపే లక్ష్యంగా జట్టు కట్టే ఛాన్స్**
- **కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం కోసం వేచిచూపు**
- **గ్రీన్‌సిగ్నల్ లభిస్తే పొత్తులపై చర్చలకు అవకాశం**



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణలో కొత్త పొత్తులకు అడుగులు పడుతున్నాయా? దశాబ్దాల వైరాన్ని పక్కనబెట్టి కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం పొత్తులకోసం ప్రయత్నాలు ప్రారంభించిందా?, వచ్చే ఎన్నికల్లో విజయం లక్ష్యంగా రాజకీయ స్నేహాలకు పథకరచన చేస్తున్నారా? అంటే అవుననే వాదనలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయము న్నప్పటికీ, తెలంగాణలో అప్పుడే రాజకీయాలు వేడెక్కాయి. అధికార, ప్రతిపక్ష పార్టీలు వచ్చే ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా ఎత్తులు, పైఎత్తులు వేస్తూ, రాజకీయవాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఇచ్చినప్పటికీ గత ఎన్నికల్లో ఓటమిపాలయిన కాంగ్రెస్‌పార్టీ, వచ్చే ఎన్నికల్లో కొత్త పొత్తులతో బలాన్ని పుంజుకునేందుకు వ్యూహరచన చేస్తోంది.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపరేషన్ ఆకర్ష్ తో కాంగ్రెస్ పార్టీ కొంతమేర బలహీనపడింది. తాము బలహీన పడినవిషయాన్ని గ్రహించిన కాంగ్రెస్ నాయకత్వం, టీడీపీ, వామపక్షాలతో పొత్తుల ద్వారా అధిగమించాలని ప్రయత్నిస్తోంది. వచ్చే ఎన్నికల్లో అధికారపార్టీతో ఒంటరిగా పోరాడితే గెలిచే పరిస్థితి లేదన్న నిర్ణయానికి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం, మిగతాపార్టీలను కలుపుకోవాలని భావిస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతిపక్షాలకు అనుకూలమైన వాతావరణం నెలకొందని భావిస్తోన్న కాంగ్రెస్‌పార్టీ నేతలు, కొత్త పొత్తులు పెట్టుకుంటే సునాయాసంగా విజయం సాధించవచ్చునని అంచనా వేస్తున్నారు. దానిలో భాగంగా టీడీపీ, వామపక్షాలకు స్నేహహస్తం అందించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇక 2019లో టీ-జాక్ చైర్మన్ కోదండరాం నేతృత్వంలో తెలంగాణలో కొత్త పార్టీ వస్తుందన్న అంశంపైనా కాంగ్రెస్‌లో జోరుగా చర్చ జరుగుతోంది. కోదండరాం పార్టీతో తమకు మేలే జరుగుతుందని హస్తం నేతలు అంచనావేస్తున్నారు. టీఆర్ఎస్‌లోని అసంతృప్త నేతలు కోదండరాం పార్టీలో చేరే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. కేసీఆర్‌ను ఢీకొట్టాలన్న లక్ష్యంతో ఏర్పడే కొత్తపార్టీ తమకు మిత్రపక్షమే అవుతుందని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఆ పార్టీని తమతో కలుపు కోవడం ద్వారా టీఆర్ఎస్ విజయావకాశాలను మరింతగా దెబ్బతీయవచ్చునని కాంగ్రెస్ సీనియర్లు భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఇతర విపక్షాలను కలుపుకుని అధికార టీఆర్ఎస్‌ను ఢీకొట్టాలని రాష్ట్ర కాంగ్రెస్‌నేతలు బావిస్తుండగా, ఆపార్టీ అధిష్ఠానం ఎలా స్పందిస్తున్నదని ప్రశ్నార్థకంగా మారింది. ఢిల్లీనుంచిగ్రీన్‌సిగ్నల్ లభిస్తే, ఇతర విపక్షాలతో ఎన్నికల పొత్తులపై చర్చలు జరుపాలని రాష్ట్ర కాంగ్రెస్‌నేతలు యోచిస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగ పదవుల్లో బీజేపీవే

జనతా పార్టీకి చెందిన నేతే అయినప్పటికీ, రాజ్యసభలో కీలకమైన డిప్యూటీ చైర్మన్ పదవిలో కాంగ్రెస్‌కు చెందిన పీజే కురియన్ ఉన్నారు. ఆ పదవిలో ఆయన 2012 ఆగస్టు 21 నుంచి కొనసాగుతున్నారు. ఆ పదవిలోనూ తమ పార్టీ నేతను కూర్చోబెట్టి క్లీన్ స్వీప్ చేయాలని బీజేపీ ఇప్పుడు భావిస్తోంది. వాజపేయి హయాంలో (1998-2004) లోనూ ఈ నాలుగు అత్యున్నత పదవులలో బీజేపీ నేతలు కనిపించలేదు. మోడీ హయాంలో మాత్రం ఈ నాలుగు అత్యున్నత పదవుల్లో బీజేపీ నేతలే సుదీర్ఘ కాలం ఉండే అవకాశం ఉంది. 1977కి ముందు వరకు ఈ నాలుగు రాజ్యాంగబద్ధ అత్యున్నత పదవుల్లో కాంగ్రెస్ నేతలే ఉండేవారు. మురార్జీ (జనతా పార్టీ) ప్రభుత్వం వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అందులోని రెండు పదవులను కోల్పోయింది. వాజపేయి హయాం తరువాత మొదటిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఈ నాలుగు అత్యున్నత పదవుల్లో తమ పార్టీ నేతలను ఉంచలేకపోయింది. ఆ పార్టీ రెండవ సారి (2009-2014) అధికారంలోకి వచ్చిన సమయంలో మాత్రం ఈ నాలుగు పదవులను కాంగ్రెస్ పార్టీకి నేతలే అధిష్ఠించారు.

పులివెందుల తరువాత నంద్యాలే



ప్రజలను నేను ఒక్కటే కోరుతున్నా. ధర్మానికే ఓటేయండి... న్యాయాన్ని గెలిపించండి. ద్రబాబులా నా దగ్గర డబ్బులులేవు, సీఎం పదవిలేదు. నా దగ్గర పోలీసులు, చానళ్లు, పేపర్లు లేవు. ఆయనలా నాకు మోసం చేయడం చేతకాదు. అబద్ధాలు చెప్పడం రాదు. నాకున్నది ఒక్కటే ఆస్తి...అది మీరే. ఇంత పెద్ద కుటుంబాన్ని నాకు నాన్నగారు ఇచ్చారు. నాన్న సంక్షేమ పథకాలే నా ఆస్తి అని జగన్ అన్నారు. ఈ మూడున్నరేళ్లలో చంద్రబాబును నంద్యాల రోడ్ల మీద చూశారా?. మంత్రులు ఎప్పుడైనా ఇక్కత తిప్ప వేశారా?. కానీ ఇప్పుడు నంద్యాలలో చంద్రబాబు, మంత్రులు తిరుగుతున్నారు. కారణం నంద్యాల ఉప ఎన్నిక... అది కూడా వైఎస్ఆర్ సీపీ పోటీ చేసింది కాబట్టి, ఎన్నికలప్పుడే చంద్రబాబుకు అభివృద్ధి గుర్తుకొస్తుంది. ఆ మాట నేను చెప్పడం కాదు. స్వయానా భూమా నాగిరెడ్డి బావమరిది ఎస్వీ మోహన్ రెడ్డే చెప్పారు. ఎమ్మెల్యేలు పోతేనే బాగుండునని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. అభివృద్ధి పేరుతో మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు చూస్తున్నారు. గత ఎన్నికలలో రైతులను మోసం చేశారు. అక్కాచెల్లెమ్మలను మోసం చేశారు. జాబు రావాలంటే బాబు రావాలంటూ యువకులను మోసం చేశారు. ఇల్లు కట్టిస్తానని పేదలను మోసం చేశారు.


సీఎం పదవి కోసం ఇన్ని అబద్ధాలా...

ముఖ్యమంత్రి పదవి కోసం చెప్పని అబద్ధం లేదు. చేయని మోసం లేదు. కర్నూలులో స్వాతంత్ర్య వేడుకలకు వచ్చి ఎన్నో హామీలు ఇచ్చారు. ఒక్క హామీని నెరవేర్చలేదు. ఇప్పుడు నంద్యాలకు వచ్చి మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారు. అలాంటి వ్యక్తిని ఏమీ అనకూడదంట... ప్రశ్నిస్తే కేసులు పెడతారంట. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినా అడగొద్దట.. రాజీనామా చేయకపోయినా నిలదీయొద్దట. మంత్రి పదవులిచ్చినా ప్రశ్నించకూడదంట. ఆయన ఏమీ చేసినా రైటట... మనం ఏం చేసినా తప్పంట. అలాంటి వ్యక్తిని ఏం చేయాలి? సీఎం పదవిలో ఉన్న వ్యక్తి ఏమైనా మాట్లాడొచ్చా. అలా మాట్లాడే వ్యక్తిని ప్రశ్నిస్తే... నా దిష్టిబొమ్మలు కాల్చి వేయిస్తారా?. నా దిష్టి బొమ్మలను కాల్చివేయంచడం సరైనదేనా?. షేమ్ బాబు.. షేమ్.. బాబు తప్పు చేస్తున్నావ్. అన్యాయం, మోసం చేసే వ్యక్తులకు ఏ శిక్ష విధించినా తప్పులేదని మళ్లీ మళ్లీ అంటాం. నాయకుడంటే ఇచ్చిన మాటపై నిలబడాలి. లేకుంటే కాలర్ పట్టుకుంటారన్న భయం రావాలి. నేతలకు విశ్వసనీయత ఉండాలి. ఇలాంటి సందర్భాల్లో దివంగత నేత వైఎస్ఆర్‌ను గుర్తు చేసుకోవాలి. మాట తప్పకపోవడం, మడవ తిప్పకపోవడం వైఎస్ఆర్ నైజం. కాని మాట తప్పడం, మడమ తిప్పడం చంద్రబాబు మనస్తత్వం. అలాంటి చంద్రబాబుకు బుద్ధి రావాలంటే మార్పు రావాలని, ఓ ఓటుతో నేను వెంటనే ముఖ్యమంత్రి కాకపోవచ్చు. కానీ ఏడాది తర్వాత జరిగే మార్పుకు ఈ ఎన్నికే నాంది అని జగన్ అన్నారు.

గోరఖ్‌లో ఘోరం

శుక్రవారం మరో ఏడుగురు మృతిచెందినట్టు కలెక్టర్ రాజీవ్ రౌటెలా వెల్లడించారు. ఆక్సిజన్ అందకపోవడంవల్లే వీరంతా మృతిచెందినట్టు ఆయన నిర్ధారించారు. ఆక్సిజన్ సరఫరా కంపెనీకి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో సరఫరాకు అంతరాయం కల్గినట్టు చెప్పారు. సదరు కంపెనీకి ఆస్పత్రి సుమారు రూ.66లక్షలు చెల్లించాల్సి ఉండగా, సకాలంలో ఆ మొత్తాన్ని చెల్లించలేదు. దీంతో ఆ కంపెనీ ఆసుపత్రికి ఆక్సిజన్ సరఫరాను నిలిపేయడంతో ఈ మహావిషాదం చోటుచేసుకుంది. వీరంతా మెదడు వావు వ్యాధి కారణంగా చికిత్స పొందుతున్నారు. ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ సొంత నియోజకవర్గంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. గోరఖ్‌పూర్‌లోని బీఆర్‌డీ మెడికల్ ఆస్పత్రిలో ఈ విషాదం చోటు చేసుకున్నట్లు కలెక్టర్ రాజీవ్ రౌటెలా తెలిపారు. రెండు రోజుల కిందటే సీఎం యోగి ఆదిత్యనాథ్ ఈ ఆస్పత్రికి తనిఖీకోసం వచ్చి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అక్కడి వారంతా సమస్యల ఏకరువు పెట్టగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటనలో ఆసుపత్రి వర్గాలు, ప్రభుత్వ వర్గాల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, మరో 45మంది చిన్నారులు వెంటిలేషన్‌పై ఉన్నారని తెలుస్తోంది. ముప్పైమంది చిన్నారులు చనిపోవడం, పైగా బీజేపీ పాలిత రాష్ట్రంలో ఈ దుర్ఘటన సంభవించడం పలు వివాదాలకు తావిచ్చేలా ఉంది.

నేను అందరివాడిని



నాయుడు విమర్శ చేశారు. సభలో నిర్మాణాత్మకంగా జరిగే చర్చలను మీడియా ప్రసారం చేయాలని అన్నారు. మీడియా అలా చేయకుండా సభలో చెలరేగే వివాదాలు, సంచలనాలకు ప్రాధాన్యం ఇచ్చి చూపడం సరి కాదని అన్నారు.

రాజ్యసభ చైర్మన్ సీటులో కూర్చున్న వెంకయ్య నాయుడు

శుక్రవారం ఉదయం ఉప రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన ముప్పవరపు వెంకయ్య నాయుడు ఆపై రాజ్యసభకు వచ్చి చైర్మన్ స్థానంలో తొలిసారిగా కూర్చుని సభను నడిపించారు. రాజ్యసభ చైర్మన్‌గా సభకు వచ్చిన వెంకయ్య నాయుడుకు పలువురు బీజేపీ ఎంపీలు, మంత్రులు ప్రతిపక్షాల సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పుట్టిన వ్యక్తి తొలిసారిగా ఉప రాష్ట్రపతి బాధ్యతలు స్వీకరించారని గుర్తు చేశారు. విద్యార్థి దశలోనే తనలోని నాయకత్వ లక్షణాలను బయటకు తెచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగారని కొనియాడారు. వ్యక్తిత్వ వికాసానికి పదును పెట్టుకుంటూ, రాజకీయ క్షేత్రంలో రాణిస్తూ వచ్చారని, ఇప్పుడు దేశ అత్యున్నత పదవుల్లో ఒకదాన్ని అధిరోహించారని అన్నారు. ఓ రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తిగా వెంకయ్యతో ఎన్నో సంవత్సరాలు కలసి పని చేసే అవకాశం తనకు దక్కిందని అన్నారు. తనకు ఎన్నో మార్లు విలువైన సలహాలు, సూచనలు అందించారని, పట్టణాభివృద్ధికి సంబంధించి ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశాభివృద్ధికి దోహదం చేశాయని మోడీ వివరించారు. తన శాఖకు సంబంధించిన విషయాలను చర్చించే సమయంలో తమకు మరో మాట మాట్లాడేందుకు అవకాశం ఇచ్చేవారు కాదని, గ్రామీణాభివృద్ధి శాఖపైనా ఆయనకు ఎంతో పట్టు ఉందని చెప్పుకొచ్చారు. రాజ్యసభను ఆయన సమర్థంగా నడిపించగలరన్న నమ్మకం తనకు ఉందని మోడీ తెలిపారు.

గద్దెనెక్కిన తెలుగుబిడ్డ

ప్రాంతం నుంచి వచ్చి, పార్టీ అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా ఎన్నో బాధ్యతలు చేపట్టి, ఇప్పుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని అన్నారు. ఇదే సభలో పెరిగి పెద్దవాడైన వెంకయ్య నాయుడు ఇదే సభకు నాయకుడిగా రావడం ఆనందకరమని అన్నారు. వెంకయ్య నాయుడు ఏమి మాట్లాడినా బాగుంటుందని ఆయన చెప్పారు. అదే వెంకయ్య నాయుడు తెలుగులో మాట్లాడుతుంటే మాత్రం అనర్గళంగా మాటల మంత్రమేసినట్టు ఉంటుందని అన్నారు. అప్పుడు ఆ మాటల వేగం చూసి మజా వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎంతో మంది జాతీయ స్థాయి నాయకులతో వెంకయ్య నాయుడు పని చేశారని, ఆయనకు అభినందనలని అన్నారు. సభలో ఎంతో అనుభవమున్న వెంకయ్య నాయుడు సభను సమర్థంగా నడిపిస్తారని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు.

వెంకయ్యను స్వర్గం నుంచి జయలలిత ఆశీర్వదిస్తున్నారు: తమిళ ఎంపీ నవనీతకృష్ణన్ : వెంకయ్య నాయుడు ఉప రాష్ట్రపతి బాధ్యతలు స్వీకరించి, రాజ్యసభ అధ్యక్ష స్థానాన్ని అలంకరించిన వేళ, తనలోని ఉత్సాహాన్ని, ఆనందాన్ని తెలియజేస్తూ అన్నా డీఎంకే ఎంపీ నవనీతకృష్ణన్ మాట్లాడారు. వెంకయ్య తమిళనాడుకు చెందిన వ్యక్తి అని చెప్పారు. గౌరవనీయ అధ్యక్షుడు గౌరవనీయ అమ్మకు ఎంతో కావలసిన వారు అనడంతో సభంతా నవ్వులతో నిండిపోయింది. అమ్మ బతికి ఉంటే వెంకయ్య ఈ పదవికి రావడంపై అందరి కన్నా ఎక్కువగా ఆనందించి ఉండేవారని, ఆమె ఇప్పుడు స్వర్గం నుంచి ఆశీర్వదిస్తున్నారని ఆయన చెప్పారు. ఇండియాలోని అన్ని ప్రాంతాలనూ ఎన్నో మార్లు పర్యటించిన అనుభవం ఆయనకు సొంతమని, తనకు సంబంధించినంత వరకూ వెంకయ్య తమిళనాడుకు చెందిన వ్యక్తేనని, ఆయన ఉమ్మడి తమిళనాడులో జన్మించిన వ్యక్తి అని అన్నారు. సభలోని ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా ఉండే ఆయన సభను సమర్థంగా నడిపించడంలో విజయం సాధిస్తారన్న నమ్మకం తనకు ఉందని తెలిపారు.



'విలీన గ్రామాల అభివృద్ధికి సహకరిస్తాం'

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి: గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థలోకి విలీన గ్రామాల అభివృద్ధికి సర్కార్ కట్టుబడి ఉందని రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ పేర్కొన్నారు. శుక్రవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో విలీనమైన గ్రామాల అభివృద్ధి కోసం ఒక్కో గ్రామానికి కోటి రూపాయల నిధులను కేటాయిస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ కార్పొరేషన్ కోసం కేటాయించిన మూడు వందల కోట్ల రూపాయల నిధుల నుండే వీటిని మంజూరు చేస్తామన్నారు. రెండవసారి అధికారంలోకి వచ్చిన సంవత్సరం వరకు పన్నుల రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. వరంగల్ నగరాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్న ఆయన రాబోయే రెండేళ్లలో నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ నెలలోనే టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తున్నారని దీని ద్వారా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ నెల ఆఖరులో ఏడవన టిఆర్ఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభ కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మేయర్ నన్నపునేని నరేందర్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, డాక్టర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

టి టిడిపి నేతలలో సన్నగిల్లిన ఆత్మవిశ్వాసం

- తెలంగాణలో టిడిపి బలోపేతానికి ప్రయత్నిస్తున్న రేవంత్‌రెడ్డి
- పార్టీ అధినేత చంద్రబాబుతో తరచు సమావేశాలు
- టి టిడిపి నేతలలో ధైర్యం నింపలేకపోతున్న చంద్రబాబు
- ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమవుతున్న పార్టీ కార్యక్రమాలు
- టిఆర్ఎస్‌ను విమర్శించే సాహసం చేయలేకపోతున్న బాబు
- పేరుకే జాతీయ పార్టీ, ఇక ఎపికే పరిమితమయ్యే అవకాశాలు
- తెలంగాణలో పార్టీ కోలుకోవడం కష్టమేనంటున్న నేతలు



మేజర్ న్యూస్ తెలంగాణ ప్రతినిధి : తెలంగాణలో టిడిపికి గడ్డు రోజులు ఎదురవుతున్నాయి. పార్టీకి చెందిన కింది స్థాయి క్యాడర్ నుండి మొదలు అగ్రనేతల వరకు అధికార పార్టీలోకి జంప్ చేశారు. ఓటుకు నోటు కేసులో ముద్దాయిగా ఉన్న రేవంత్‌రెడ్డితో పాటు సండ్ర వెంకటవీరయ్య, ఆర్ క్రిష్ణయ్యలు మాత్రమే పార్టీ ఎమ్మెల్యేలుగా మిగిలారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బిసి నేత ఎల్ రమణ ఉన్నప్పటికి అన్ని వ్యవహారాలు వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి కనుసన్నలలోనే జరుగుతున్నాయని సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా పలుసు పార్టీని తీవ్రంగా కుంగదీశాయి. అయినప్పటికి ఆయా జిల్లాలలో జిల్లాకు ఒక బలమైన నేత పార్టీలో కొనసాగుతున్నారు. వారందరిని సమన్వయం చేసే బాధ్యతను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి తన భుజస్కందాలపై వేసుకున్నారు. అయితే అధినేత చంద్రబాబు నుండి రేవంత్‌కు ఆశించిన స్థాయిలో మద్దతు లభించడం లేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడు లోను తెలంగాణ రాష్ట్రాన్ని చంద్రబాబు బృందం పెద్దగా పట్టించుకోలేదు. వేదికపైన రాష్ట్ర నే తలకు అవకాశం ఇచ్చినప్పటికి మహానాడు తీర్మానాల విషయంలో తెలంగాణకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలలో పార్టీని విస్తరిస్తామని ఆ పార్టీ నేతలు చెబుతూ వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోను అనేక సమస్యలు ఉండడంతో తాము ఆ రాష్ట్రానికి కాస్తా ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సి వస్తుందని వివరణ ఇస్తున్నప్పటికి అందులో వాస్తవం కనిపించడం లేదు. గత సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణలో బిజెపితో కలిసి పోటీ చేసిన టిడిపి ఓ పార్లమెంటు స్థానంతో పాటు ఐదు అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంది. మరో ఎనిమిది స్థానాలలో రెండో స్థానంలో నిలిచింది. ఉన్న ముగ్గురిలో ఆర్ క్రిష్ణయ్య బిసి ఉద్యమాలతో బిజీ బిజీగా ఉన్నారు. పార్టీ వ్యవహారాలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఎల్ రమణ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నప్పటికి రేవంత్‌రెడ్డి కనుసన్నలలోనే పార్టీ వ్యవహారాలు నడుస్తున్నాయి.

తెలంగాణను వదిలివేసిన చంద్రబాబు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తెలంగాణ లో పార్టీని పట్టించుకోవడం లేదని టి టిడిపి నేతలు వాపోతున్నారు. ఎపిలో పార్టీతో పాటు ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ నేతలు అంటున్నారు. ఓటుకు నోటు కేసుకు ముందు రాష్ట్రంలో టిడిపి బలంగానే ఉండేది. ఆ కేసులో పార్టీ అగ్రనేత రేవంత్‌రెడ్డితో పాటు చంద్రబాబు పాత్ర ఉందనే విషయాలు బయటకు వచ్చాయి. ఆడియో టేపులు బహిర్గతమయిన తరువాత నారా వారు కళ్ళుకుంట్ల వారితో రాజీపడ్డారని పుకార్లు షికార్లు చేశాయి. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలలో టిఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కొంటామని టిడిపి నేతలు చెప్పినప్పటికి ఫలితాలు మాత్రం తీవ్ర నిరాశను కలిగించాయి. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌ను వదిలేసిన పార్టీ ఇపుడు తన మకాంను అమరావతికి మార్చింది. మధ్య మధ్యలో పార్టీ నేతలు బాబును కలవాల్సి వచ్చినపుడు కూడ అపాయింట్‌మెంటు లభించడం లేదని తెలంగాణ నేతలు ఆరోపిస్తున్నారు. అక్కడ కూడ పలు సందర్భాలలో చంద్రబాబు అపాయింట్ మెంటు లభించడం లేదని తెలంగాణ నేతలు ఆరోపిస్తున్నారు.

ప్రతి జిల్లా నుండి ఓ బలమైన నేత ఉన్నారంటున్న రేవంత్‌రెడ్డి

తెలంగాణలోని పది జిల్లాల నుండి ఇప్పటికి టిడిపికి బలమైన నేతలు ఉన్నారని రేవంత్‌రెడ్డి అంటున్నారు. జంట నగరాల బాధ్యతను మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్‌తో పాటు ఆయన సమీప బంధువు అరవింద్‌కుమార్‌గౌడ్‌కు అప్పగించారు. రంగారెడ్డి జిల్లాలో గౌడ్ కుమారుడు వీరేందర్ గౌడ్ పార్టీ వ్యవహారాలను నడిపిస్తున్నారు. పాలమూరులో రేవంత్‌రెడ్డికి తోడుగా కొత్తకోట దయాకర్‌రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి అండగా ఉన్నారు. నిజామాబాద్‌లో అరికెల నర్సారెడ్డి, అన్నపూర్ణమ్మ ఖమ్మం నుండి నామా నాగేశ్వరరావు పార్టీకి అండగా ఉంటున్నారు. కరీంనగర్ జిల్లాలో రమణకు తోడుగా విజయరమణారావు ఉండగా ఆదిలాబాద్‌ను రమేశ్‌రాథోడ్‌కు అప్పగించారు. నల్గొండ జిల్లాలో మోత్కుపల్లి నర్సింహులు, ఉమా మాధవరెడ్డి పార్టీ వ్యవహారాలను చక్కదిద్దుతున్నారు. వరంగల్ జిల్లాలో రేవూరి ప్రకాష్‌రెడ్డి, సీతక్క వంటి నాయకులు నడిపిస్తున్నారు. వీరంతా గతంలో కీలక స్థానాలలో పనిచేసిన నేతలు కావడంతో వారందరిని సమన్వయం చేసే బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి 20 కి పైగా స్థానాలలో విజయం సాధించాలని, మరో ఇరవై స్థానాలలో గట్టిపోటీ ఇవ్వాలనే వ్యూహంతో టిడిపి తన కార్యాచరణను పదును పెట్టిందని రేవంత్ అనుచరులు పేర్కొంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ తదితర నేతలంతా ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలకే పరిమితమవుతున్నారని టి టిడిపి నేతలు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని బలోపేతం చేయడం పై చంద్రబాబు దృష్టి సారించారని తెలంగాణ లో పార్టీని బతికించుకోవాల్సిన బాధ్యత టి టిడిపి నేతలపైనే ఉందని వారు చెబుతున్నారు.

ఘనంగా స్పీకర్ తనయుడి వివాహం:హాజరైన కేసీఆర్



హైదరాబాద్, సూర్యప్రధాన ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనా చారి కుమారుడు క్రాంతి వివాహం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో ఘనంగా జరిగింది. (క్రాంతికి పాడేనగర్‌కు చెందిన అవుసల రవి కూతురు కావ్యల వివాహ)నికి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. కొత్త జంటను ఆశీర్వదించారు. కౌన్సిల్ చైర్మెన్ స్వామిగౌడ్, మంత్రులు కేటీఆర్, మహ్మద్ అలీ,ఇంద్రకరణ్‌రెడ్డి, కడియం శ్రీహరి, తలసానితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నాయిని, మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు ఈ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

కోదండరాం యాత్రను అడ్డుకున్న టీఆర్ఎస్



బిక్నూర్: కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం బస్వాపూర్ వద్ద కోదండరామ్ యాత్రను టీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. కోదండరామ్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో అమరుల స్ఫూర్తి యాత్ర నిర్వహించేందుకు తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరాం వచ్చారు. టీఆర్ఎస్ కార్యకర్తలకు సర్దిచెప్పేందుకు కోదండరాం ప్రయత్నిస్తున్నారు. నిర్బంధించిన పోలీసులు కోదండరామ్ స్ఫూర్తి యాత్రను భిక్నూరులో పోలీసులు అడ్డుకున్నారు. వాహనాలకు అనుమతులు లేవని పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై వేచి చూసిన ఆయన స్వయంగా మాట్లాడేందుకు పోలీసు స్టేషన్‌కు వెళ్లారు. తిరిగి బయటకు వెళ్ళే ప్రయత్నం చేస్తుండగా పోలీసులు గేట్లు మూసివేసి నిర్బంధించారు. పోలీసు స్టేషన్ ఆవరణలోనే చెట్టు కింద కూర్చున్న కోదండరామ్ నిరసన తెలిపారు. అనుమతి లేని మార్గంలో వచ్చారని, వాహనాలు కూడా ఎక్కువ తెచ్చారని సీఆర్పీసీ 151 కింద కేసు నమోదు చేశారు.

తెలంగాణాలో నం.2 పార్టీ ఏది ?

- టీలో ఒంటరి పోరుకు సై అంటున్న బీజేపీ
- టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం మేమేనంటున్న టి.కాంగ్రెస్
- ఎమ్మెల్యేల ఫిరాయింపులతో తోక పార్టీగా మిగిలిన టీడీపీ
- తెలంగాణాలో విపక్షాల ప్రచారంలో వాస్తవ పరిస్థితులేంటి ?

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీకి తామే ప్రత్యామ్నాయమంటూ ఎవరికి వారే విపక్ష పార్టీలు జోరుగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. టీఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయమని ఒకవైపు భారతీయ జనతా పార్టీ నేతలు ప్రచారం చేస్తుండగా.. మరో వైపు కాదు..కాదు 2019 ఎన్నికలల్లో తెలంగాణలో అధికారం మాదేనంటూ కాంగ్రెస్ నేతలు ప్రచారంలో జోరును పెంచారు. కాగా.. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, తెలుగుదేశం పార్టీలు ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వచ్చే అవకాశాలు కష్టతరమేనని చెప్పాలి. ముఖ్యంగా కాంగ్రెస్‌లో అసమ్మతి సెగ, బీజేపీకి రాష్ట్ర స్థాయి క్యాడర్ కరువు, టీడీపీలోని 15 మంది ఎమ్మెల్యేలలో 12 మంది అధికార పార్టీలోకి చేరడంతో ఆ పార్టీ కార్యకర్తల్లో గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ కలిసి వచ్చే పార్టీలతో ముందుకు సాగాలని చూస్తుండగా... బీజేపీ మాత్రం తాము ఒంటరిగానే పోటీ చేస్తామని సవాళ్లు విసురుతోంది. ఇక తెలంగాణలో ప్రజల్లో కొంత అభిమానమున్నా.. నేతల కరువుతో టీడీపీ ఇక తోక పార్టీగానే మిగిలిపోనుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఎందుకంటే గులాబీ దళపతి కేసీఆర్ తన రాజకీయ చతురతతో బలమైన ప్రతిపక్ష నేతలకు గులాబీ తీర్థాన్ని అందించి ఆయా పార్టీలను కోలుకోలేని స్థితిలో దెబ్బతీశారు. కాంగ్రెస్, టీడీపీల నుంచి అత్యధిక మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు టీఆర్ఎస్‌లో చేరడంతో ఆయా పార్టీలు డీలాపడ్డాయి. ఇక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికలలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ అవతరించినా..ప్రజలకు చేరువ కాలేకపోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ పార్టీ నుంచి కేకే, డి.శ్రీనివాస్, గుత్తా సుఖేందర్ రెడ్డిలా సహ పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గులాబీ తీర్థం పుచ్చుకోవడంతో ఆ పార్టీ సంఖ్యాబలం తగ్గింది. ఆ పార్టీ నేతల మధ్యన సఖ్యత లేదన్నది జగమెరిగిన సత్యం. అపార అనుభవజ్ఞులు ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలున్నా.. ఏకతాటిపైకి వచ్చే అవకాశాలు కనిపించడంలేదు. అడపాదడపా అంతర్గత కుమ్ములాటలతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీనేతల డొల్లతనం బయటపడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఆ పార్టీ శాసనసభా పక్ష నేత జానారెడ్డి వ్యవహరిస్తున్న తీరును స్వయంగా ఆ పార్టీ నేతలు పలు సందర్భాలలో తప్పుపడుతూనే ఉన్నారు. ఇటీవల ఎన్డీయే పక్షాన ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో నిలిచిన ఎం.వెంకయ్యనాయుడిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సందర్భంగా సొంత పార్టీ నేతలు విమర్శించిన సంగతి తెలిసిందే. అలాగే ఆ పార్టీ మరో నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి దూకుడు వ్యవహరిస్తూ...తానే రాష్ట్ర పార్టీ పగ్గాలను చేపట్టనున్నట్లు పలు సమావేశాలలో ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్‌లో భిన్న స్వరాలు వినిపిస్తున్న నాయకుల మధ్యన ఐక్యత పెంపొందించడం అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారింది. అలాగే తాజాగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జిగా దిగ్విజయ్ సింగ్‌ను మార్చి, కుంతియాను ఏఐసీసీ నియమించారు. దీంతో ఆయన ఆ పార్టీ నేతలను సమన్వయపరిచే పనిలో పడ్డారు. మరో ఏడాదిన్నర కాలంలో రాబోయే ఎన్నికల నాటికి తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది.


ఇక కేంద్రంలో అధికారాన్ని ఛేలాయిస్తున్న బీజేపీ ఉత్తరాదిన బలంగా ఉన్న పార్టీని దక్షిణాదిన పాగా వేసేందుకు ఆ పార్టీ జాతీయ నేతలు వ్యూహాలు పన్నుతున్నారు. తెలంగాణలో మాత్రం బీజేపీ ఒంటరి పోరు చేసే అవకాశం లేదు. ఎందుకంటే ఉమ్మడి రాష్ట్రంలో సైతం ఎప్పుడూ ఒంటరిగా పోటీ చేసిన దాఖలాలు లేవు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సైతం టీడీపీతో జతకట్టినా కేవలం గ్రేటర్ హైదరాబాద్‌కు మాత్రమే పరిమితమైంది బీజేపీ. దీంతో 5గురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ స్థానంతో సరిపెట్టుకుంది. గోషామహల్ ఎమ్మెల్యే పార్టీ రాష్ట్ర నాయకత్వంపై పలు సందర్భాలలో బహిరంగంగా విమర్శించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఓ వెలుగు వెలిగిన తెలుగుదేశం పార్టీ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. టీడీపీ నుంచి గెలిచిన 15 మంది ఎమ్మెల్యేలలో 12 మంది ఎమ్మెల్యేలు గులాబీ తీర్థం పుచ్చుకోవడంతో ఆ పార్టీ కోలుకోలేని విధంగా దెబ్బతిని. మిగిలిన ముగ్గురిలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే ఆర్ కృష్ణయ్య గత కొంత కాలంగా ఆయన నమ్ముకున్న సిద్ధాంతం కోసం బీసీ ఉద్యమాలను చేపడుతూ పార్టీ గడప తొక్కడం లేదు. దీంతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ తోక పార్టీగా మిగిలిపోనుందనే ప్రచారం జరుగుతోంది.

టీఎస్ ఎంసెట్ విద్యార్థులకు కౌన్సెలింగ్



జగిత్యాల అగ్రికల్చర్: తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఎంసెట్ ర్యాంకుల ఆధారంగా వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ కోర్సుల్లో సీట్ల భర్తీకి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎస్. సుధీర్‌కుమార్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు షెడ్యూల్ కూడా ప్రకటించారు. ర్యాంకుల ఆధారంగా తేదీలను ప్రకటించి, విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. యూనివర్సిటీలో ఈనెల 28న ఉదయం 10 గంటలకు ఓపెన్ కేటగిరిలో 187 నుంచి 1200వ ర్యాంక్ వరకు, మధ్యాహ్నం 2గంటలకు 1201-1700 ర్యాంకు గల అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. 29న ఉదయం 10గంటలకు ఓపెన్‌లో 1701-2100, మధ్యాహ్నం 2 గంటలకు 2101-2500 ర్యాంకు వరకు, 30న ఉదయం ఓపెన్‌లో 2501-2900, మధ్యాహ్నం 2901- 3200వరకు, 31న ఉదయం 3201-3600 ర్యాంకు వరకు గల అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 1న ఉదయం 10 గంటలకు బీసీ-ఏ ఫార్మర్, నాన్ ఫార్మర్ కోటాల కింద 405-7300 ర్యాంకు వరకు, మధ్యాహ్నం 2 గంటలకు బీసీ- బి కేటగిరిలో 187-4600 ర్యాంకు గలవారు, సెప్టెంబర్ 4న ఉదయం 10 గంటలకు బీసీ-సీ కేటగిరిలో 1193-10000 వరకు, ఉదయం 11 గంటలకు బీసీ-డి కేటగిరిలో 396-4400 ర్యాంక్ వరకు, మధ్యాహ్నం 3 గంటలకు బీసీ-ఈ కేటగిరిలో 257-8000 ర్యాంక్ వరకు, సెప్టెంబర్ 5న ఉదయం 10 గంటలకు ఎస్సీ కేటగిరిలో 768-6600 వరకు, మధ్యాహ్నం 2 గంటలకు 6601-8000 వరకు, సెప్టెంబర్ 6న ఉదయం 10 గంటలకు ఎస్టీ కేటగిరిలో 895-6000 వరకు గల అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

'ఓరుగల్లు నుండే టిఆర్ఎస్ పతనం ఆరంభమవుతుంది'



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి: వరంగల్ నుండే టిఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి దారులు ఏర్పడబోతున్నాయని మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. రాష్ట్రంలో మిర్చి రైతులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, ఆ విషయం తమ పరిధిలో లేదని తప్పించుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయడం మినహా సాధించింది ఏమి లేదన్నారు. నష్టాలలో ఉన్న డిసిసిబి బ్యాంకును లాభాలలోకి తీసుకువచ్చిన జంగా రాఘవరెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పార్టీ పరంగా జంగాకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు చేసిన అభివృద్ధి పనులను తాము చేశామంటూ చెప్పుకోవడం టిఆర్ఎస్ నేతలకు అలవాటయిపోయిందని ఆయన విమర్శించారు. ఓ వైపు రైతులు ఇబ్బందులలో ఉంటే సభల పేరుతో మంత్రులు కాలయాపన చేస్తున్నారని టిఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలచే రాజీనామాలు చేయించి ఎన్నికలకు వెళ్లే దమ్ము అధికార పార్టీ నేతలకుందా అని ఆయన ప్రశ్నించారు. కమలాపూర్ గ్యాస్ ప్లాంట్‌ను తాము అధికారంలో ఉన్నపుడు మంజూరు చేయిస్తే దానిని టిఆర్ఎస్ పార్టీ తీసుకువచ్చినట్లు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమపై ఎవరెన్ని విమర్శలు చేసిన వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అధికారంలోకి వస్తామన్నారు. టి జెఎసి నేతలపై టిఆర్ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేయడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. తటస్థులు మేధావులు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల పై ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, ఇవి శ్రీనివాసరావు, బట్టి శ్రీనివాస్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో జాప్యంపై మంత్రి తుమ్మల ఆగ్రహం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రంలోని రహదారుల విస్తరణ, నిర్మాణ పనులపై ఆర్ అండ్ బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం-సూర్యాపేట, ఖమ్మం-అశ్వారావుపేట జాతీయరహదారి పనులపై చర్చించారు. రాష్ట్ర రహదారుల పనుల్లో జాప్యంపై సంబంధిత అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. భూసేకరణ చేపట్టి పనులు త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సింగరేణి, జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ అధికారులు పాల్గొన్నారు.

పాదయాత్రతో ప్రజల్లోకి కాంగ్రెస్

- రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేస్తానంటున్న కోమటిరెడ్డి
- ఏ హోదాలో చేస్తారని ప్రశ్నిస్తున్న ఆయన వ్యతిరేకులు
- అగ్రనేతలెవరు పాదయాత్ర చేసినా పార్టీకి మేలేనంటున్న క్యాడర్
- గతంలో వైఎస్ పాదయాత్ర వల్లే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- 2019 అధికారంలోకి రావాలంటే ప్రజల్లోకి వెళ్లాల్సిందే
- పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళితే మంచిదేనంటున్న శ్రేణులు




హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్‌పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపేందుకు త్వరలోనే రాష్ట్ర వ్యాప్త పాదయాత్ర చేస్తానన్న మాజీమంత్రి, సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలను ఆపార్టీలోని ఒకవర్గం విభేదిస్తుంటే, మరోవర్గం స్వాగతిస్తోంది. కోమటిరెడ్డి ఏహోదా పాదయాత్ర చేస్తారని ఆయన వ్యతిరేకవర్గీయులు ప్రశ్నిస్తుంటే, పార్టీ రాష్ట్రస్థాయి అగ్రనేతలు ఎవరు పాదయాత్ర చేసిన పార్టీకి మేలే జరుగుతుందని ఆయన మద్దతుదారులంటున్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొన్నదని, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు పార్టీ అగ్రనేతల పాదయాత్ర చేస్తే ఎంతోకొంత దోహదపడుతుందంటున్నారు. రెండుసార్లు అధికారాన్ని కోల్పోయి, నిస్తేజంగా మారిన పార్టీ క్యాడర్‌లో పునరుత్తేజాన్ని నింపేందుకు గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసిన విషయాన్ని ఈసందర్భంగా కాంగ్రెస్‌నేతలు గుర్తు చేస్తున్నారు. వైఎస్ పాదయాత్ర చలువ వల్లే తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందనేది నిర్వివాదాంశమని ఆపార్టీ నేతలు పలుమార్లు బహిరంగానే చెప్పుకొచ్చారు. ఆనాడు వైఎస్ సీఎల్పీనేతగా మాత్రమే కొనసాగుతున్నారని, పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఎం.సత్యనారాయణ నాయకుని పూర్తి స్వేచ్ఛనిచ్చి సహకరించారని గుర్తు చేస్తున్నారు. అలాగే పార్టీ పటిష్టత కోసం కోమటిరెడ్డి పాదయాత్ర చేస్తానంటే అభ్యంతర పెట్టాల్సిన అవసరమేమొచ్చిందని కాంగ్రెస్ నేతలు కొందరు ప్రశ్నిస్తున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించి అధికారంలోకి రావాలంటే, టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన అవసరముందని పేర్కొంటున్నారు. కోమటిరెడ్డి ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రయత్నం చేస్తానంటే, పార్టీ నాయకత్వం ఉత్సాహాన్ని నీరుగార్చేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందంటున్నారు. అంతేకాని అడ్డంకులు సృష్టించడం సరికాదని పేర్కొంటున్నారు. పాదయాత్ర ద్వారా కోమటిరెడ్డి ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించడం స్వాగతించాల్సిన అంశమంటున్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుదీర్ఘ పాదయాత్రలు నిర్వహించి ప్రజాసమస్యలను తెలుసుకునే ప్రయత్నాలు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వైఎస్ పాదయాత్రలో తాను తెలుసుకున్న ప్రజల కష్టాలను తీర్చేందుకు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇక చంద్రబాబు సైతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘపాదయాత్రచేపట్టి, వైఎస్ పాదయాత్ర రికార్డును తిరగరాశారు. ఒకవైపు తెలంగాణ ఉద్యమం తీవ్రంగా కొనసాగుతున్న సమయంలో ఆయన నిర్వహించిన పాదయాత్రకు పార్టీశ్రేణుల నుంచి అనూహ్య స్పందన లభించింది. బాబు పాదయాత్ర ప్రభావం వల్లే తెలంగాణలోను టీడీపీ 15 అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానంలో విజయం సాధించగలిగిందన్న వాదనలు లేకపోలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిదేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగిన సమయంలో కంటే చంద్రబాబు, ప్రస్తుతం పేదప్రజల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారని, దానికంతటికి పాదయాత్రలో తెలుసుకున్న పేదల కష్టాలే కారణమని తెలుగుతమ్ముళ్లు వివరిస్తున్నారు. పాదయాత్రల ద్వారా పార్టీ పటిష్టతకు కృషి చేయడంతోపాటు, అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలోని పేద ప్రజల కష్టాలను తీర్చేందుకు అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలు అమలు చేసేందుకు అనుభవం ఉపయోగపడుతుందని రాజకీయపరిశీలకులంటున్నారు.

తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే తిరిగి టీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆపార్టీ నేతలు ధీమాగా చెబుతున్నా ప్రస్తుత తరుణంలో, రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు, పార్టీ క్యాడర్‌లో నూతనోత్తేజాన్ని నింపేందుకు కాంగ్రెస్ నేతలు ఎవరు పాదయాత్ర చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే ఏపీలో ప్రతిపక్షనేతగా కొనసాగుతున్న జగన్మోహన్‌రెడ్డి సైతం రాష్ట్ర వ్యాప్త పాదయాత్రకు ప్లాన్ చేస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తెలంగాణలో ప్రతిపక్షనేతగా కొనసాగుతున్న జానారెడ్డి అంతటి సాహసం చేయబోవచ్చునని కాంగ్రెస్ నేతలే అంటున్నారు. సౌమ్యుడు, మృదుస్వభావిగా పేరున్న ఆయన ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించే అవకాశాలు లేవని, అదేసమయంలో జానాకు వయస్సు కూడా సహకరించకపోవచ్చునని చెబుతున్నారు. ఇక టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టివిక్రమార్క, సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకటరెడ్డిలో ఎవరు రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేసిన పార్టీకి మేలు జరుగుతుందని శ్రేణులు చెబుతున్నాయి. మరి పాదయాత్ర చేసే నాయకుడెవరన్నది హాట్‌టాపిక్‌గా మారింది.

100 లారీలు సీజ్

ఇసుక అక్రమ రవాణాపై అధికారుల కొరడా



కరీంనగర్: ఇసుక అక్రమ రవాణాపై అధికారులు కొరడా ఝళిపించారు. ఎనిమిది మంది అధికారులతో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటై తనిఖీలు ప్రారంభించారు. నకిలీ వేబిల్లులు, ఓవర్ లోడ్‌తో పాటు పర్మిట్ లేకుండా తరలిస్తున్న ఇసుక లారీల గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకూ 100 లారీలను సీజ్ చేసినట్టు అధికారులు మీడియాకు వివరించారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో మాఫియా నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోందని అధికారులు చెబుతున్నారు. సీజ్ చేసిన వాహనాలను తీసుకెళ్లకుండా అడ్డుకుంటున్నారని రవాణాశాఖ అధికారి వినోద్ కుమార్ మీడియాకు వివరించారు. అధికారుల విధులకు అడ్డుతగిలేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వినోద్ కుమార్ హెచ్చరించారు.

సెక్రటేరియట్‌లో నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సమావేశం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: సెక్రటేరియట్‌లో నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మంత్రులు హరీశ్ రావు, నర్సింహారెడ్డి, ఈటల రాజేందర్ హాజరయ్యారు. సమావేశంలో హోంమంత్రి నాయిని మాట్లాడుతూ త్యాగాలతో ఉద్యమం నడిపి తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో ఉద్యోగులదే కీలకపాత్ర అని తెలిపారు. సచివాలయం ఉద్యోగులు రాష్ట్రానికి ఆదర్శంగా ఉండాలని నాయిని సూచించారు. మంత్రి ఈటల మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగులకు ఫైళ్లు రాయొద్దని అని విమర్శలు ఎదుర్కొన్నాం. మూడేళ్లలోనే మన పనితనాన్ని చూపించామన్నారు. ఉద్యోగుల పనితనం మీదనే ప్రభుత్వానికి పేరొస్తుందని స్పష్టం చేశారు.

అనుమతి లేకుండానే కాంగ్రెస్ హయాంలో బాబు పాదయాత్ర

ముద్రగడ భేటీలో మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు స్పష్టీకరణ

కాకినాడ, సూర్య ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు చంద్రబాబునాయుడుగానీ, టిడిపి అధికారంలో ఉన్నపుడు వైఎస్. రాజశేఖర్‌రెడ్డి గానీ ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు తీసుకోలేదని మాజీ ఎమ్మెల్సీ, పిసిసి ప్రధాన కార్యదర్శి గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. కిర్లంపూడిలో ముద్ర గడ పద్మనాభం గృహానికి శుక్రవారం ఉద యం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పంతం నానాజీతో కలిసి వచ్చి తన సంఘీభావాన్ని ఆయన తెలియజేసారు. ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం గత ఎన్నికల్లో ఏవైతే చంద్రబాబు నాయుడు వాగ్దానాలు చేసారో, దానికోసం మాత్రమే పద్మనాభం'ఛలో అమరావతి' పాదయాత్రకు శ్రీకారం చుట్టారని ఆయన తెలియజేసారు. అలాగే తెలంగాణాలో కె.సి.ఆర్ ఉద్యమాలు చేసినపుడు దానిని అడ్డుకునే ప్రయ త్నాలు అప్పుడు అధికారంలో ఉన్న తమ కాంగ్రెస్ పార్టీ అడ్డుకోలేదన్నారు. అయితే ప్రస్తుతం చంద్రబాబునాయుడు వ్యవహారశైలిని గమనిస్తే పోలీసులతో కలిసి కాపులను ఉక్కుపాదంతో అణచివేయడానికి ప్రయత్ని స్తున్నట్లు కనిపి స్తోందని రుద్రరాజు పేర్కొన్నారు. ముద్రగడ పద్మనాభం నిజాయితీగల నాయకుడు అని అతిపిన్న వయస్సులోనే మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తిఅని ఆయన తెలియ జేసారు. కాపుల డిమాండ్ల కోసం అహర్నిశలు శ్రమించే పద్మనాభానికి కాంగ్రెస్ పార్టీ మద్ధతు ఎప్పుడూ ఉంటుందని ఆయన తెలియజేసారు. ఈ సందర్భంగా పలుఅంశాలను రుద్రరాజుతో కాపు జెఎసి నాయకులు చర్చించారు. తుని సంఘటనకు సంబంధించి రెండేళ్ళు గడుస్తున్నప్పటికీ దీనిపై వాస్తవాలు తెలిసిన ప్రభుత్వం అసలు దోషులను పట్టుకోవడం, వాస్తవాలు వెల్లడించాల్సి ఉన్నప్పటికీ కాపులపైనే కేసులు పెట్టి ఎందుకు అరెస్టులు చేయడం లేదని రుద్రరాజు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాపు జెఎసి నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు,అకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబే వాటికి కేరాఫ్ అడ్రస్

- మూడేళ్లలో లేని డబ్బు ఇప్పుడెక్కడి నుంచి వచ్చింది
- చంద్రబాబు దేశంలోని నంబర్ వన్ అవినీతి చక్రవర్తి
- ఏపీకి మూడేళ్లలో చంద్రబాబు చేసిందేమిటి?
- రైతు, డ్వాక్రా రుణాలు మాఫీ చేశామని అడుగుతారా?
- ఎన్నికల్లో ఏమని ఓట్లు అడుగుతావు బాబూ?
- వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి తమ్మినేని సీతారాం



హైదరాబాద్, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కుట్రలు, హత్యా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు నాయుడు అని, ఆయన మాయమాటలు నమ్మి మోసపోవద్దంటూ నంద్యాల ప్రజానీకానికి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి, హైపవర్ కమిటీ అధ్యక్షుడు తమ్మినేని సీతారాం విజ్ఞప్తి చేశారు. శుక్ర వారం ఆయన పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లభిస్తున్న ప్రజాదరణ చూసి చంద్ర బాబు నాయుడు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. జగన్ నీడను చూసి కూడా చంద్రబాబు, మంత్రులు భయపడుతున్నారని, మూడున్నరేళ్లలో చంద్రబాబు ఏపీకి చేసిందేమిటని తమ్మినేని సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు ఇచ్చే జీవో లను నమ్మవద్దని తమ్మినేని సూచించారు. ఆయన దృష్టిలో జీవో అంటే గో అని అర్థమని, ఎన్నికల తదనంతరం జీవో అవసరం తీరాక గో అంటారని ఎద్దేవా చేశారు. నంద్యాలలో మంత్రులకేం పని అని తమ్మినేని ప్రశ్నించారు. రాష్ట్రంలో పాలనను వదిలేసి నెలన్నరగా అక్కడ ఏంచేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి కోసమని ముఖ్యమంత్రి వందలకోట్లు ఇప్పుడు ప్రకటించాల్సిన అవసరమేముందని ప్రశ్నించారు. మూడేళ్లలో లేని డబ్బు ఇప్పుడు ఎక్కడినుంచి వచ్చిందని కడిగిపారేశారు. మీ అభివృద్ధే గెలిపిస్తుందనుకుంటే, 2019నాటికి ఈ ఎన్నికను ముఖ్యమంత్రి రెఫరెండంగా స్వీకరిస్తారా..? అని తమ్మినేని సవాల్ విసిరారు.

ఎన్నికల్లో ఏమని ఓట్లు అడుగుతావు బాబూ...

రైతు, డ్వాక్రా రుణాలు మాఫీ చేశామని అడుగుతారా..? ఇంటికో ఉద్యోగం ఇచ్చాం, నిరుద్యోగ భభృతి ఇచ్చాం ఓటేయండి అని అడగుతారా..? నేతన్నలకు రుణాలు మాఫీ చేశామని అడుగుతారా..? ఏ ఒక్కటి చేయకుండా ప్రజలను ఏమని ఓట్లు అడుగుతారని తమ్మినేని సీతారాం ఈ సందర్భంగా నిలదీశారు. అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నరేళ్లలో నిన్నటి నోటిఫికేషన్ కు ముందు అభివృద్ధికోసమని ఒక్క పైసా అయినా విదిల్చారా అంటూ నిప్పులు చెరిగారు. 16లక్షల హెక్టార్లలో 6 లక్షల్లో కూడ నాట్లు పడని పరిస్థితి ఉందన్నారు. దేశం మొత్తంమ్మీద అన్ని సెక్టార్‌లు కలుపుకుని 7.0 శాతం గ్రోత్ రేట్ ఉందని కేంద్రమే ఒప్పుకుంటే వ్యవసాయంలో గ్రోత్ రేటు 24 శాతం సాధించామని బాబు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. పరిటాల రవి హత్య కేసులో చంద్రబాబుపై అనుమానాలున్నాయని తమ్మినేని అన్నారు. పరిటాల రవిని అడ్డు తొలగించుకునేందుకు బాబు కుట్రపన్నారన్న ఆరోపణలున్నాయన్నారు. దీనిపై సీబీఐ ఎంక్వయిరీ వేయగలరా బాబు అని ప్రశ్నించారు. పరిటాల రవి హత్య కేసులో బాబు ఆరోపణలు చేస్తే...ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు కొడుకు మీదే సీబీఐ ఎంక్వైరీ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. సీబీఐ నివేదికలో జగన్ పాత్ర లేదని స్పష్టంగా వచ్చిందన్నారు. వంగవీటి రంగా హత్య కేసులో చంద్రబాబు పాత్రపై అప్పటి కేబినెట్లో మంత్రిగా ఉన్న హరిరామజోగయ్య పుస్తకంలో స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు. వీటిపై సీబీఐ ఎంకై వ్రీ వేయగలరా బాబు..? అని తమ్మినేని ప్రశ్నించారు. అలిపిరి ఘటన తర్వాత ప్రజాసేవకే అంకితమవుతాను, నేను మారాను మీరు మారండి అని మాట్లాడిన బాబు దేశంలోనే అవినీతి చక్రవర్తిగా నంబర్ వన్ స్థానానికి ఎదిగారని విమర్శించారు. అలిపిరిలో నక్సలైట్ల దాడి తర్వాత సానుభూతి కోసం ముందస్తు ఎన్నికలకు వెళ్లిన చంద్రబాబుకు అప్పట్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. అలాంటి మీరు జగన్ గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటారని తమ్మినేని ధ్వజమెత్తారు.

గరగపర్రు దళితులను అడ్డుకున్న పోలీసులు

• బహిష్కరణ అనంతరం నష్టపరిహారం కోరుతూ బస్సులో ఏలూరు బయలు దేరిన దళితులు • సమాచారం తెలుసుకున్న పోలీసులు దళితుల బస్సును రైల్వే స్టేషన్ వద్దే అడ్డుకున్న వైనం • రైల్వే స్టేషన్ నుండి నేరుగా బస్సు వన్‌టౌన్‌కు తరలింపు • రెండు గంటల పాటు స్టేషన్ వద్ద బస్సులోని దళితులను నిర్బంధం

ఏలూరు, మేజర్‌న్యూస్ : రగపర్రు బహిష్కరణకు గురైన దళితులు తమకు న్యాయం చేయాలంటూ సుమారు 50 మందికి పైగా బస్సులో శుక్రవారం ఏలూరుకు బయలు దేరారు. సమాచారం తెలుసుకున్న ఏలూరు పోలీసులు, దళితులు వస్తున్న బస్సును ఏలూరు రైల్వే స్టేషన్ వద్ద నిలిపివేశారు. అక్కడ నుండి బస్సును నేరుగా వన్ టౌన్‌పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ బస్సులో సుమారు 20 మందికి పైగా మహిళలు కూడా ఉన్నారు. బస్సునుండి ఎవ్వరిని క్రిందకు దిగనివ్వకుండా పోలీసులు బస్సును నిర్భంధిచారు. దీంతో మహిళలు పలు రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గరగరపర్రుగ్రామంలో దళితుల బహిష్కరణ అనంతరం రాష్ట్ర మంత్రులు దళితులందరిని బహిష్కరణ నుండి విముక్తి కల్పించే దిశగా కృషి చేసారు. దళితులందరికి నష్టపరిహారం అంది స్తామని ప్రకటించారని బాధితులు తెలిపారు. అయితే గ్రామంలో కొంత మందికి మాత్రమే నష్టపరిహారం అందిందని, సుమారు 84 కుటుంబాల దళితు లకు మొండి చెయ్యి చేపారని బాధిత దళితులు మీడియా ముందు వాపో యారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మీరంతా దళిత క్రైస్తవులని అందుకే మీకు నష్టపరిహారం ఇవ్వడం కుదరదని అధికారులు తెలువుతున్నారు. ప్రభుత్వం గరగపర్రు దళితులను విభజించి పాలించే విధంగా వ్యవహరిస్తుందని విమర్శిం చారు. గ్రామంలో మిగిలిన 84 దళిత కుటుంబాలకు కూడా న్యాయం చేయా లని, శాంతియుతంగా బస్సుపై ఏలూరు వస్తున్నామని ఏలూరు చేరుకోగానే రైల్వే స్టేషన్ వద్ద బస్సును అడ్డుకుని మహిళలని కూడా చూడకుండా మగ పోలీసులు దురుసుగా వ్యవహరించి చెయ్యి చేసుకున్నారని మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. బస్సులో వచ్చిన 10 మంది దళిత నాయకులను కె.వి.పి.ఎస్. నాయకులను పోలీసులు అదువులోకి తీసుకుని స్టేషన్‌లో బందించారు. విషయం తెలుసుకున్న జిల్లా స్థాయి దళిత సంఘాల నేతలు ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని గరగపర్రు దళితులును ఏ నేరం చేశారని స్టేషన్‌లో, బస్సులో నిర్భంధించారని పోలీస్ అధికారులను నేతల రమేష్ బాబు, మెండెం సంతోష్, సిపిఎమ్ నాయకులు కిలారి శ్రీను, సోమయ్య, కిషోర్ నిలదీశారు. గరగపర్రు దళితులు నేరగాళ్ళు కారు, గుండాలు కాదు, రౌడీలు కాదని వారిని ఏ నేరం క్రింద నిర్భందించారో చెప్పాలంటూ పోలీసులను ప్రశ్నించారు. పోలీసులు హంతకుల్లా, ముద్దాయిల్లా అదువులోకి తీసుకోవడం ఘోరమన్నారు. ఈ నిర్భంధంపై పోలీసులు తక్షణమే సమాధానం చెప్పాలంటూ పట్టుపట్టారు. దీనిపై ప్రస్ఫుటంగా సమాధానం చెప్పలేని పోలీసులు నగరంలో 144 సెక్షన్ అమలులో ఉందని అందువల్లే వీరిని అదువులోకి తీసుకున్నామని చెప్పారు. ఇతర కులాలు కలెక్టరేట్ వద్ద ధర్నాలు చేసుకోవచ్చుకాని దళితులు మ్రాం చేయకూడదని రాజ్యాంగంలో ఎక్కడా లేదని నేత రమేష్ పోలీసులను నిలదీశారు. స్టేషన్‌లోను, బస్సులోను ఉన్న దళితులను పోలీసులు వదిలివేయడంతో దళితులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా కొద్ది సేపు బైఠాయించి అనంతరం అక్కడ నుండి పాదయ్త్రా చేస్తూ కలెక్టర్ కార్యాల యానికి చేరుకున్నారు. కలెక్టర్‌ను కలిసి గరగపర్రు గ్రామ దళితులందరికి నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని వినతి పత్రం అందజేసారు.



నంద్యాల ఉప ఎన్నికలో

'కాపు' కాస్తున్న ఎమ్మెల్యే బోండా ఉమా

- బలిజ ఓట్లను టీడీపీకి అనుకూలంగా మార్చుతున్న బోండా
- టీడీపీ ప్రభుత్వం కాపు, ఉపకులాలకు చేస్తున్న న్యాయంపై వివరిస్తున్న వైనం
- నంద్యాల ఉప ఎన్నికలో బలిజల ఓట్లే కీలకం
- పార్టీ ప్రతిష్ఠను కాపాడడానికి సర్వశక్తులు ఒడ్డుతున్న బోండా ఉమా
- విజయవాడలో బోండా ప్రచారంపై తీవ్ర చర్చ

విజయవాడ, మేజర్‌న్యూస్ : నంద్యాల ఉప ఎన్నిక ప్రచారం వేడెక్కింది. టీడీపీ, వైసీపీల మధ్య సమరం జరుగుతోంది. రెండు పార్టీలు కుల సమీకరణలకు పాల్పడుతున్నాయి. నంద్యాల గెలుపును రెండు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రంగం లోకి దిగారు. అలాగే ప్రతిపక్ష నేత వైయస్ జగన్ కూడా ప్రత్యక్షంగా రంగం లోకి దిగి అధికార పార్టీపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఈ దశలో టీడీపీకి బలమైన ఓటింగ్ బ్యాంక్ అవసరం అనడంలో సందేహం లేదు. నంద్యాల నియోజకవర్గంలో బలిజ కులస్తులు సుమారు 25 వేలు ఓటర్లుగా ఉన్న విష యాన్ని గమనించిన చంద్రబాబు ఆ సామాజికవర్గ ఓటర్లను తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా మార్చేందుకు పావులు కదిపారు. దానిలో భాగంగా కావు సామాజికవర్గానికి చెందిన విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమాను రంగంలోకి దించారు. అధినేత ఆదేశాలతో నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలోకి దిగిన బోండా ఉమా కావు సామాజిక వర్గానికి చెందిన బలిజ కులస్తులకు స్వయం గా కలుసుకుని కావు, బలిజ, ఒంటరి, తెలగ కులస్తుల కోసం కావు కార్పొ రేషన్ ఏర్పాటు చేసి, కోట్లాది రూపా యలు వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వైనాన్ని నంద్యాలలోని బలిజ ఓటర్లకు వివరిస్తూ, ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడిడకి ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారనడంలో సందేహం లేదు. అత్యంత ప్రతిష్టా త్మకంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో టీడీపీ విజయం కోసం బోండా ఉమా మహేశ్వర రావు తీవ్రంగా కృషి చేస్తున్నారనడంలో సందేహం లేదు. నంద్యా లలో టీడీపీ గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బోండా ఉమా ప్రచా ర పర్వంలో కూడా అంతే విధంగా నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే నంద్యాలలో టీడీపీ గెలువు కోసం బోండా ఉమా చేస్తున్న ప్రచార పర్వాన్ని చూసిన విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ నేతలు కూడా బోండా ప్రచా రానికి మద్దతుగా నంద్యాల బాట పట్టారనడంలో సందేహం లేదు. ఏది ఏమైనప్పటికీ ఆశించిన మంత్రి పదవి రానప్పటికీ, అధిష్టా నానికి విధేయు డుగా ఉంటూ, పార్టీ విజయానికి కృషి చేస్తున్న బోండా ఉమాను తెలుగుదేశం కార్య కర్తలు ప్రాంతాలకు అతీతంగా అభిమానిస్తున్నారనడంలో సందేహం లేదు. నంద్యాల ఉప ఎన్నికల్లో బోండా ఉమా కృషి ఫలిస్తోందని టీడీపీ కార్య కర్తలు కోరుకుంటున్నారు.



అంగ రంగ వైభవంగా శిద్ధా షష్ట్యబ్ధిపూర్తి వేడుకలు

- పండగ వాతావరణాన్ని తలపించిన ఏ1 కన్వెన్షన్ హాల్
- అతిరథులతో జనసంద్రమైన సభా ప్రాంగణం
- వేలాది మంది ఆశీస్సులందుకున్న శిద్ధా దంపతులు
- షష్టిబ్ధి పూర్తి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు
- జన రద్దీతో కోలాహలంగా మారిన కన్వెన్షన్ హాల్ పరిసర ప్రాంతం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సేవే శ్వాసగా...తెలుగుదేశమే ధ్యాసగా... ప్రకాశం జిల్లా ముద్దు బిడ్డ నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన లో రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖా మంత్రిగా అలు పెరగకా... అహర్నిశలు శ్రమిస్తున్న దర్శి శాసన సభ్యులు మంత్రి శిద్ధా రాఘవరావు మంత్రి దంపతులు షష్ఠిబ్ధిపూర్తి రిసెప్షన్ గుంటూరులోని ఏ1 కన్వెన్షన్ హాల్లో శుక్రవారం అంగరంగ వైభవంగా జరి గింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు శిద్ధా అభిమానులు రాష్ట్ర మంత్రు లు, ప్రజా ప్రతినిధులు, శాసన సభ్యులు, తెలుగు దేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద యెత్తున పాల్గొన్నారు. అలాగే ఆయన సొంత నిధులతో నిరంతరం సేవా కార్యక్రమాల ద్వారా ఆప్తులకు అండగా నిలిచి వారి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించు కున్న మంత్రి శిద్ధా రాఘవరావు అభినందించి, షష్టిబ్ధిపూర్తి శుభాకాంక్షలు తెలిపేందుకు భారీ ఎత్తున ప్రజలు బారులు తీరారు. అంతే కాకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తెలుగు దేశం పార్టీ కార్యకర్త లు మంత్రి శిద్ధారాఘవరావును ప్రజా సేవకుడిగా మంత్రిగా ప్రకాశం నలు దిశలా వ్యాపించాలని అభిలాషించారు. జిల్లా నుంచే కాకుండా రాష్ట్రం నుంచి వేలాదిగా అభిమానులు తరలివచ్చి గజ మాలలు, పూల దండలు, పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. శిద్ధా ఏర్పాటు చేసిన విందు ఇచ్చి అందరిని అభిమానాన్ని సొంతం చేసుకున్నారు. తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు నందమూరి హరికృష్ణ, మంత్రులు అచ్చయ్య నాయుడు, పి నారా యణ, పత్తిపాటి పుల్లా రావు, దేవినేని ఉమ, గంటా శ్రీనివాసరావు, జవహర్, జిల్లా కలెక్టర్ వి వినయ్ చంద్, మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి, పార్టీ రాష్ట్ర నాయకులు పుష్ప రాజు, సినీ నటుడు గిరిబాబు, శాసన మండలి సభ్యులు బలరాం, మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధనర్, గొట్టిపాటి రవికుమార్, అశోక్‌రెడ్డి, డోలా వీరాంజనేయ స్వామి, ఆమంచి కృష్ణమోహన్, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు బీఎన్ విజయకుమార్, కరణం వెంకటేష్, దివి శివరాం, ఏపి బయోడైవర్సిటీ ఛైర్మన్ ఎస్‌బిఎల్ మిశ్రా, రాష్ట్ర వన్య మృగ అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సారంగ్, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనంతరాములు, అటవీ శాఖాధికారులు మహబూబ్ బాష, రామచంద్రారెడ్డి, ఖాదర్‌భాషా, స్టేఫ్ సీపీవో బి రవి, ఒంగోలు డెయిరీ ఛైర్మన్ చల్లా శ్రీనివాసరావు, నగర డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు, దర్శి డీఎస్పీ రాంబాబు, మన్నం శ్రీధర్, దామచర్ల సత్య తదితరులు పుష్ప గుచ్ఛాలతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ వేడుకల్లో మంత్రి శిద్ధా తనయుడు శిద్ధా సుధీర్‌బాబు, కోడలు శృతి, కుమార్తె సునీత, అల్లుడు మన్యం ఫణికుమార్, మనవళ్ళు చి ఆరాధ్య, అక్షయ్, మోహన్ శిద్ధా వెంకటేశ్వరరావు, శిద్ధా పాండురంగారావు, శిద్ధా నాగేశ్వరరావు, చలూది బదరీ నారాయణ, మన్నం శ్రీధర్, కాట్రగడ్డ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మెంటల్ హాస్పిటల్‌లో చేర్పించాలి

మంత్రి గంటా శ్రీనివాసరావు



విజయవాడ, సూర్య బ్యూరో : జగన్ ఉన్మాదిలా మాట్లాడుతున్నారని ఏపీ మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న సీఎం చంద్రబాబును ఇష్టాను సారం మాట్లాడుతున్న జగన్ తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇవాళ ఆయన మీడి యాతో మాట్లాడుతూ జగన్‌కు విశాఖ మెంట ల్ హాస్పిటల్‌లో చికిత్స చేయించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే ధోరణి కొనసాగితే రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయే అవకాశం ఉందన్నారు.

జగన్ హద్దుమీరి మాట్లాడుతున్నారు



మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నంద్యాల, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్య మంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రకంపనలు రేపుతు న్నాయి. వ్యక్తిగత వ్యాఖ్యలు చేయ వద్దని ఈసీ చెబుతున్నా జగన్ బుద్ధి మారడం లేదని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నా రు. శుక్రవారం నంద్యాలలో ఆయన మాట్లా డుతూ జగన్ వ్యాఖ్యలపై ఈసీకి ఫిర్యాదు చేస్తామన్నారు. జగన్, ఆయన పార్టీ నేతలు హద్దులు మీరి మాట్లాడుతున్నారని, క్రిమినల్ యాటిట్యూడ్‌తో మాట్లాడుతున్నారన్నారు. నంద్యాల ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసి ఎన్నికను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సోమిరెడ్డి ఆరోపించారు. సీఎం గురించి జగన్ చేస్తున్న అభ్యంతరకరమైన భాషపై ఈసీ చర్య తీసుకోవాలని కోరారు. నంద్యాల ఉపఎన్నిక ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతోందన్నారు.

జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

టీడీపీ అధికార ప్రతినిధి వర్ల రామయ్య



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రతిపక్ష నేత వై.ఎస్ జగన్ నోటి నుంచి వచ్చిన ప్రతి మాట ప్రశాంత్ కిషోర్ రాసిచ్చిందేనని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వర్ల రామయ్య అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పాటైన తెలుగుదేశం ప్రభుత్వాన్ని క్రిమినల్ ఆలోచన లతో పడగొట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నా రని ఆరోపించారు. ఒకసారి సీఎంపై అను చిత వ్యాఖ్యలు చేసి ఎన్నికల కమిషన్‌కు వివరణ ఇచ్చి కూడా మళ్లీ అలాగే వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో ప్రశాంత్‌కిషోర్‌పై 7 సైబర్ క్రైమ్ కేసులు ఉన్నాయని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టింగ్‌లు పెట్టి ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారం చేస్తున్నారన్నారు. వైకాపా చేస్తున్న దుష్ప్రచారాన్ని సుమోటోగా స్వీకరించి వారిపై కేసులు నమోదు చేయాలని డీజీపీ సాంబశివరావుకు విజ్ఞప్తి చేశారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమల శ్రీవారి సన్నిధిలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. క్యూకాంప్లెక్స్‌లోని కంపార్టుమెంట్లన్నీ భక్తులతో నిండి పోయి క్యూలైన్లు వెలుపలకు వచ్చాయి. శ్రీవారి దర్శనానికి 14 గంటలు, నడక దారి దర్శనానికి 3 గంటలు సమయం పడుతున్నట్లు అధికారులు ఒక ప్రకట నలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు శ్రీవారిని 50,817 మంది భక్తులు దర్శించుకొని ముడుపుల రూపంలో 2.38 కోట్లు శ్రీవారికి సమర్పించారు. భక్తుల రద్దీ సోమవారం వరకు కొనసాగనుంది.

17వ రోజు పాదయాత్రకు పోలీస్‌ల బ్రేక్

అసహనం వ్యక్తం చేసిన 'ముద్రగడ'



కాకినాడ, సూర్య ప్రతినిధి : ప్రభుత్వం పోలీస్‌లను 23 రోజు లుగా వేలాది మంది ని మోహరింపు చేసి ప్రజాధనాన్ని పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ ఇచ్చిన హామీని అమలు చేయకుండా నియంతృత్వ పోకడలతో ఈ ప్రభు త్వం పరిపాలన సాగిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వాలు ఎప్పుడు ప్రజలతో మమేకమై పరిపాలించాలి కానీ పోలీస్‌లను ఉపయోగించి పరిపాలన చేస్తే ప్రభుత్వాలు కూలిపోయి కాలగర్భంలో కలిసిపోయిన సంఘటనలు చరిత్ర చెబుతోంది. ఈ ప్రభుత్వం కాపు తెలగా ఒంటరి బలిజ కులాలను అధికారం లోకి వచ్చిన 6 మాసాల్లో చేరుస్తామన్న వాగ్దానాన్ని తుంగలోకి తొక్కి అణచివేసి విధానాన్ని పోలీసులతో కొనసాగిస్తోంది. పక్కా మహారాష్ట్రలోమ రాఠీలు రిజర్వేషన్ల కోసం ఏడాదికాలంలో 92 ప్రదర్శనలు చేశారని పత్రికల ద్వారా తెలిసిందే అక్కడ ప్రభుత్వాలు వారి హక్కులకి భంగం లేకుండా ప్రభుత్వాలు వారి సమస్యల పరిష్కారానికి వేడెక్కుతున్నాయి. ఇక్కడ మన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 4 యేడాదిలో అడుడు పెట్టిన కూడా ఇంకా కుంటిసాకులు వెతుకుతూ సమస్యని పక్కదోమ పట్టిస్తున్నాయి. నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. పోలీస్ ఉన్నతాధికారులు కూడా చట్టాన్ని గౌరవించాల్సిన బాధ్యత మరిచిపోయి చంద్రబాబుకి తొత్తుగా వ్యవహ రించడం బాధ కలుగుతుందని ఏదీ ఏమి అయినా నిరవధిక పాదయాత్రని మొదట నుండి చెప్తున్నారని సమస్య పరిష్కారం అయ్యే వరకు ఈ పాదయాత్ర ఆగదు... ఆగదు.. అని అన్నారు. లేదా మేము సంఘ విద్రోహ భక్తులుగా మీరు భావిస్తున్నారు. కాబట్టి మమ్మల్ని అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టండి నా వ్యక్తిగత పనులకు కూడా వెళ్లే ప్రసక్తే లేదని ముద్రగడ ఇటు... చంద్రబాబు మీద, అటు పోలీస్లు మీద మండిపడ్డారు.

వెంకన్నకు కారు విరాళం



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కి శుక్రవారం ఉదయం ఓ భక్తుడు కారును విరాళంగా అంద జేశా రు. తమిళనాడు రాష్ట్రా నికి చెందిన చెన్నై వాసి శరవణ కుమార్ అనే భక్తుడు అంతర్జాతీయ జిప్ కంపెనీకి చెందిన కాంపాక్ట్ కారును విరాళంగా అందజేశారు. కారుకు శ్రీవారి ఆలయం వద్ద పూజలు నిర్వహించి అనంతరం సంబంధిత పత్రాలను, తాళాలను శ్రీవారి ఆలయ డిప్యూటి ఇఓ కోదండరామారావుకు అందజేశారు.



కలర్స్

LIFE IS A RAINBOW

సూర్య
features@suryaa.com

ఆకాశం నీ హద్దురా..! అవకాశం వదలొద్దురా!



గత చరిత్రను, మన పూర్వీకుల అనుభవాలను నెమరువేసుకుంటూ ఆనందం గా జీవితం గడపడానికే ఉత్సవాలు చేస్తూ ఉంటాము. సమాజానికి ఒక నిర్దేశిత సందేశము ఇవ్వడానికి దినోత్సవాలు చేస్తూఉంటాం. సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం పండుగలు చేస్తాము. ఏది చేసినా ఎక్కడ చేసినా ప్రపంచ మానవాలి శ్రేయస్సు కోసమే నిర్దేశించబడుతుంది. వుట్టిన రోజు, పెళ్లి రోజు, అమ్మల రోజు, నాన్నల రోజు, ప్రేమికుల రోజు.. ఏదైనా ఈ రోజుల్లో మనం ప్రత్యేకంగా వారి గురించి అలోచించి, వాళ్ళను కొనియాడి, మన బాధ్యతను గుర్తు చేసుకొంటాము. మరి ఆగస్టు 12.. అంతర్జాతీయ యువజన దినోత్సవం. మరి వారి గురించి అలోచించి మన బాధ్యతలేమిటో తెలుసుకుందాం!

ఆకాశమే హద్దు..

ఆకాశం నీహద్దురా..అవకాశం వదలొద్దురా అంటాడో సినీ కవి యువతను ఉద్దేశించి. నిజమే వారు అవకాశం కోసం ఎదురు చూడరు...వచ్చిన అవకాశం వదులు కోరు. నిరంతర కార్యదీక్షాపరులై ముందుకు సాగుతుంటారు. తమకంటూ ఒక మార్గం.. ఒక దిశా నిర్దేశం... ఒక లక్ష్యం... ఉంటుంది. దానికోసం కఠోర సాధన చేస్తుంటారు. మరి నేటి యువతర్మం అలానే ఉందా? తమ భవిష్యత్తు కోసం తపిస్తుందా? యూత్ ఆలా లేకుంటే పెద్దలు ఏమి చేయాలి? యువత ఎలా ముందుకు సాగాలి? అనేది ప్రస్తుతం చర్చనీయాంశం. ఎముకలు కుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి అని శ్రీశ్రీ అన్నట్లు యువతలో ఇటీవలి కాలంలో సోమరి తనం పెరిగి పోతోంది. ఈజీ ఎర్నింగ్ కోసం పక్కదారులు పడుతోంది. డ్రగ్స్ లాంటి మత్తులో పడి కొట్టుకు పోతోంది. అదే సయంలో ఎంచుకున్న రంగాల్లో గగనం చేరేవరకు వీరికి గమనమే గమ్యంగా సాగిపోతూ... జీవితం కనికరించకున్నా.. ఎదురొడ్డి పోరాడగలమన్న ధీమాతో .. . వివిధ రంగాల్లో భవిష్యత్తు తరాలకు తామే దీపధారులం కాగలమని చెప్పకనే చెబుతూ దూసుకు పోతున్న యువరతం ఉంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 12 అంతర్జాతీయ యువజన దినోత్సవం సదర్భంగా సూర్య పాఠకుల కోసం ప్రత్యేక కథనం.



యువత.....దేశ భవిత!

దేశమేదైనా ...నేటి యువతే దేశ భవిత అంటారు. యువతకు గల శక్తి అంతులేనిది. అణు శక్తికి యువశక్తి తీసిపోదు. అంతేకాదు యువశక్తి అపారమైనది. దేశ ఉన్నతికి, ఔన్నత్యానికి ఈ శక్తిని సద్వినియోగం చేస్తే అన్నీ తిరుగులేని విజయాలే ఉంటాయి. వారి విజయాలు వ్యక్తిగతం మాత్రమే కాదు. సామాజిక మైనవి. తద్వారా జాతీయం, అం తర్జాతీయమైనవి. యువ శక్తి ఎల్లప్పుడు అనుకూల పథంలో సాగాల్సి ఉంది. యువ శక్తి దేశానికి ఎంత మేలు చేస్తుందో .. గతి తప్పితే అంతకు రెట్టింపు కీడుచేస్తుంది .నేటి తరా నికి బాధ్యతలు గుర్తు చేసేందుకు, యువతకు గల శక్తిని చాటి చెప్పేందుకుగాను అంతర్జాతీయ యువజనోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు.

> సంఘ సేవా, సామాజిక కార్యక్రమాలే పరమావదిగా భావించి సమాజం పట్ల గౌరవం, అంకితభావంతో పని చేస్తూ పర్యావరణ పరిరక్షణ, యువజన సదస్సులు, పల్స్ పోలియో, ఎయిడ్స్ నిర్మూలన, రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలు వంటి కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలి. యువజనోత్సవాల్లో భాగంగా ప్రపంచ శాంతి, జాతీయ సమైక్యత, ప్రభుత్వ పథకాలు, ఉపాధి అవకాశాలపై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి... బలమే జీవితమని, బలహీనతే మరణం అంటారు స్వామి వివేకానంద. కులం, మతం, ప్రాంతం, భాష వంటి భావోద్రేకాలకు కొట్టుకుపోయి హింసాత్మక ఆందో ళనలకు పాల్పడవద్దని యువతకు సూచించాలి.

ఎలా మొదలైంగంటే....!

1995 లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ యువత కోసం చేపట్టిన ప్రపంచ కార్యాచరణ కార్యక్రమం పట్ల ఎవేర్నెస్ పెంచేందుకు ఓ మార్గంగా.. ఆ కార్యక్రమానికి మద్దతుగా.. ప్రజా సమాచార కార్యక్రమాలు నిర్వహించాలని సిఫార్సు చేసింది . అప్పటి నుండి ఏటేటా ఒక్కో థీమ్ ను అనుసంధానం చేస్తూ .యువజనోత్సవువాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువత సమస్యల పట్ల ప్రభుత్వాలు, ఇతరులు శ్రద్ధ చూపేందుకు ఇదో అవకాశంగా దీన్ని ఎంచుకున్నారు. 1999 లో యువత బాధ్యతలు నిర్వహించే మంత్రుల పపంచసదస్సు చేసిన సిఫార్సులమేరకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆగస్టు 12 వ తీదీని అంతర్జాతీయ యువజన దినంగా ప్రకటిస్తూ తీర్మానము చేసింది. వర్క్ షావులు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాల ద్వారా జాతీయ, స్థానిక ప్రభుత్వాధికారుల్ని , యువజన సంస్థల్ని భాగస్వా ముల్ని చేస్తూ యువజన దినం ఒక్కో థీవ్ తో నిర్వర్తించాలని ఐక్యరాజ్య సమితి నిర్దేషించింది. దీంతో 2000లో తొలి ఇంటర్నేషనల్ యూత్ డే నిర్వహించారు. యువత భావి పౌరులు అన్నది తొలి ఉత్సవాల థీమ్. అప్పటిదాకా యువత కోసం చేపట్టిన ప్రపంచ కార్యక్రమాలపట్ల అవగాహన పెంచడాన్ని లక్ష్యముగా చేసుకున్నారు . విద్య , ఉద్యోగము , పేదరికము , ఆరోగ్యము , వాతావరణము , డ్రగ్స్ , బాలనేరాలు , ఖాళీ సమయాల్లో పనులు వంటివాటిని కార్యక్రమంలో భాగం చేశారు. ఇలా ప్రతియేటా ఒక్కో థీమ్ తో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఎయిడ్స్ , నిరుద్యోగ వ్యతిరేకతలు, ఇప్పుడు మరియు భవిష్యత్ కోసం , సుస్థిర అభివృద్ధికోసం యువత కార్యాచరణ, పరిసరాలు , నిర్ణయాల్లో అభివృద్ధి , దీర్ఘకాలిక విజయాలు, ప్రతిచోట యువతకోసం చక్కని ఉత్పాదికమైన పని చూడడం, అంతర తరాల సమాజం లో యువత, అన్ని స్థాయిల్లో అంటే కుటుంబము, కమ్యూనిటేలు, దేశాలలో తరాలు నడుమ సామరస్య ప్రాముఖ్యం; ఎమైక్యంగా పేదరిక నిర్మూలన – యువజనులు మరియు పేదరిక నిర్మూలన, చూడాలి, వినాలి –అభివృద్ధిలో యువత భాగస్వామ్యము, అన్ని స్థాయిల్లోని నిర్ణయాల్లో యువత భాగస్వామ్యం, సుస్థిరత, మన సవాళ్ళు –మన భవిష్యత్తు , చర్చలు – పరస్పర అవగాహన...... ఇలా ఇప్పటి వరకు అనేక థీమ్ లతో నిర్వహించిన అంతర్జాతీయ యువజన దినోత్సవాలు ముందుకు సాగాయి. అయితే యువతరం తమ ధోరణి మార్చుకొని. తెరుగులేని తమ శకితో వ్యక్తిగతం గాను, సామాజికంగాను, జాతి పరం గాను ఎదగాలన్నదే ఈ యువజనోత్సవాల ఉద్దేశం.

> ఈజీ ఎర్నింగ్ కోసం పక్కదారులు పడుతోంది. డ్రగ్స్ లాంటి మత్తులో పడి కొట్టుకు పోతోంది. అదే సయంలో ఎంచుకున్న రంగాల్లో గగనం చేరేవరకు వీరికి గమనమే గమ్యంగా సాగిపోతూ... జీవితం కనికరించకున్నా.. ఎదురొడ్డి పోరాడగలమన్న ధీమాతో .. . వివిధ రంగాల్లో భవిష్యత్తు తరాలకు తామే దీపధారులం కాగలమని చెప్పకనే చెబుతూ దూసుకు పోతున్న యువరతం ఉంది.

ఇలా ముందుకు సాగాలి..

సంఘ సేవా, సామాజిక కార్యక్రమాలే పరమావదిగా భావించి సమాజం పట్ల గౌరవం, అంకితభావంతో



పని చేస్తూ పర్యావరణ పరిరక్షణ, యువజన సదస్సులు, పల్స్ పోలియో, ఎయిడ్స్ నిర్మూలన, రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలు వంటి కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలి. యువజనోత్సవాల్లో భాగంగా ప్రపంచ శాంతి, జాతీయ సమైక్యత, ప్రభుత్వ పథకాలు, ఉపాధి అవకాశాలపై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి... బలమే జీవితమని, బలహీనతే మరణం అంటారు స్వామి వివేకానంద. కులం, మతం, ప్రాంతం, భాష వంటి భావోద్రేకాలకు కొట్టుకుపోయి హింసాత్మక ఆందోళనలకు పాల్పడవద్దని యువతకు సూచించాలి. మరోవైపు యువత సామాజిక స్పృహ కలిగి ఉండాలి.. మద్యపానం, దూమపానం, మాదక ద్రవ్యాలు వంటి దురలవాట్లకు బానిసలు కాకుండా ఉండాలి. ప్రభుత్వ కార్యక్రమాల పట్ల అవగాహన పెంచుకోవాలి.. ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రామాభి వృద్ధికి కృషి చేయాలి. ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలి.ముఖ్యంగా యువతరం తమ ధోరణి మార్చుకోవాలి .. తిరుగులేని తమ శక్తితొ వ్యక్తిగతం గాను, సామాజికం గాను, జాతి పరం గాను ఎదగాలి. అప్పుడే యువజనోత్సవాలు సార్ధకమౌతాయి .



ఆఫ్రికన్ విముక్తి గీతం...ట్రేసీ చాప్‌మన్



పాట... గుండె గొంతుకలోంచి ఉబికి వస్తుంది. అణచివేతకు గురైన జీవితాలు... వెతలపాలైన బతుకుల నుంచి వుట్టిన పాట ఎప్పుడూ సజీవం. అలాంటి సజీవమైన ఆఫ్రికన్ విముక్తిగీతం ట్రేసీ చాప్‌మన్. కఠిన పేదరికం, అడుగడుగునా వివక్ష ఆమెను కదిలించాయి. ఎనిమిదో ఏటనే పాటను పదునెక్కించింది. పదునాల్గో ఏట వీధి ప్రదర్శనలు ఇచ్చింది. 24 ఏండ్లకే ఆల్బమ్ విడుదల చేసి... అంతర్జాతీయ రికార్డులు, గ్రామీ అవార్డులు దక్కించుకుంది ఆ నల్ల కలువ.

1988.. సామ్రాజ్యవాదం వేళ్లూనుకుంటున్న కాలం. నెల్సన్ మండేలా 70వ వుట్టిన రోజున... వెంబ్లే స్టేడియంలో 24 ఏండ్ల యువతి పాడిన పాట టెలివిజన్‌లో ప్రసారమైంది. ఒకే ఒక పాటతో ప్రపంచాన్నంతా తన వైపు తిప్పుకుంది. ఆమె గాయని, గేయ రచయిత ట్రేసీచాప్‌మన్. పాప్‌మ్యూజిక్‌లో అప్పుడో పెను సంచలనం. తల్లి, సోదరితో కలిసి ఓహియోలోని క్లేవ్‌ల్యాండ్‌లో ఉండేది చాప్‌మన్. జాజ్, సోల్‌తో పాటు అన్ని రకాల మ్యూజిక్ కలెక్షన్స్ ఇంట్లో ఉండేవి. చిన్నవయసులోనే ట్రేసీలో సంగీతం పట్ల ఉన్న ఆకాంక్షను గమనించింది తల్లి. కడు పేదరికం. అప్పటి జీవితానికది ఖరీదైనదే అయినా ఉకులేలీ (గిటార్) కొని ఇచ్చింది తల్లి. అప్పుడు ట్రేసీ వయసు మూడేండ్లు. ఎనిమిదేండ్ల వయసులోనే గిటార్ ప్లే చేయడం, పాటలు రాయడం మొదలుపెట్టింది ట్రేసీ. రోజంతా సంగీతం వింటూ వుస్తకాలు చదువుతూ గడిచిపోయేది. అలా ఇంట్లో ఉన్న పాటలు పాడుతూ, రాస్తూ పెరిగింది. 'గిటార్' పట్ల ఆసక్తి ఓ టీవీ షో చూడటం వల్లే పెరిగిందని చెబుతుంది ట్రేసీ.

బాధాకరమైన బాల్యం... కనెక్టికట్‌లోని ప్రయివేటు బోర్డింగ్ స్కూల్ స్కాలర్‌షిప్ గెలుచుకోవడం ఆమె జీవితాన్నే మార్చేంది. దానివల్లే సామాజిక స్పృహ, రాజకీయ అవగాహన వచ్చాయని చెబుతుందామె. స్కాలర్‌షిప్‌తోనే గ్రాడ్యుయేషన్ ఆంత్రపాలజీ అండ్ ఆఫ్రికన్ స్టడీస్‌లో చదివింది. ట్రేసీది చాలా బాధాకరమైన బాల్యం. జాతి దురహంకార దాడులు, వేధింపులు. స్కూల్ నుంచి ఇంటికి వెళ్లే సమయంలో అతి భయంకరమైన వివక్షను చవి చూసింది. యూనివర్సిటీలో చదివే రోజుల్లోనే ట్రేసీ హార్వర్డ్స్ స్క్వేర్, క్లబ్ పాసిమ్, నేమ్‌లెస్ కాఫీహౌజ్, ఇతర కాఫీ షావుల్లో గిటార్ ప్లే చేసేది. వీధుల్లో ప్రదర్శనలు ఇచ్చేది. ఆమె జీవితాన్ని మలువు తిప్పిన స్టేజ్ షో... 1985లో మే 3న బోస్టన్స్ స్ట్రాండ్ థియేటర్‌లో జరిగిన స్టేజ్ షో. అక్కడ ఆమె ప్రదర్శన చూసిన అదే కాలేజీ విద్యార్థి బ్రియాన్... పబ్లిషింగ్ హౌజ్ నడువుతున్న తండ్రి దృష్టికి ట్రేసీని తీసుకెళ్లాడు. అలా 1987లో ట్రేసీ గ్రాడ్యుయేషన్ వూర్తవ్వడంతోనే రికార్డింగ్ ఒప్పందం కుదిరింది.

24 ఏండ్లకే ఆల్బమ్... 24 ఏండ్ల వయసులో మొట్టమొదటి ఆల్బమ్ చేయడానికి స్టూడియోలో అడుగుపెట్టిన చాప్‌మన్‌కు ఎలాంటి ప్రొఫెషనల్ ఎక్స్‌పీరియెన్స్ లేదు. అయితే ఒప్పందం కుదుర్చుకున్న ప్రొడ్యూసర్ కార్ యాక్సిడెంట్‌లో చనిపోయారు. తరువాత అప్పగించిన వ్యక్తికి రికార్డింగ్‌లో అంతగా అనుభవం లేదు. అయినా... అప్‌కమింగ్ సింగర్ కాబట్టి... ఎలా చేసినా సరిపోతుందనే చిన్నచూవు. ఆమె ప్రొడక్షన్‌లో యాక్టివ్‌గా ఉండటాన్ని కూడా చాలా మంది సహించలేదు. మొదటి రికార్డు చేసినప్పుడు అక్కడ ఉన్నవాళ్లంతా అద్భుతంగా ఉందన్నారు. కానీ తాను కోరుకున్నది అది కాదు. అందుకే మళ్లీ మళ్లీ రికార్డ్ చేసింది. బెటర్‌మెంట్ వచ్చేవరకు ప్రయత్నించింది. తాను సంతృప్తి చెందిన తరువాతే ఫైనల్ చేసింది. కానీ అప్పుడామెకు తెలియదు... ఆ ఆల్బమ్ మూడు గ్రామీ అవార్డులను గెలుచుకుంటుందని, అవన్నీ కచ్చితంగా హిట్‌సాంగ్స్ అవుతాయని. అయితే తాను కెరీర్‌లో స్థిరంగా ఉంటానని మాత్రం నమ్మింది. మొదటి ఆల్బమే ప్రపంచవ్యాప్తంగా 20 మిలియన్ల కాపీలు అమ్ముడు పోయింది.అందులోని పాటలు 'టాకింగ్ అబౌట్ రివల్యూషన్' 'ఫాస్ట్ కార్, ' ఐ కెన్ హౌల్డ్ యు'... హిట్ ట్రాక్స్‌గా నిలిచాయి. ఆ పాటలు వచ్చి మూడు దశాబ్దాలు గడిచాయి.. సామాజిక స్పృహ ఉన్న ఆ అద్భుతమైన పాటలు తన ప్రత్యేకమైన గొంతుతో ఇప్పటికీ శ్రోతల మనసులను గెలుచుకుంటూనే ఉన్నాయి.

రాజకీయావగాహనతో... ఆమె రాసిన పాటల్లో అధికంగా గృహహింస, పేదరికం, అమెరికాలో కల్లలైన ఆఫ్రికన్ల కలల గురించే ఉండేవి. ఆమె పాటలన్నీ సామాజికాంశాలపై ఉంటాయి కాబట్టి... రాజకీయ గేయరచయిత అన్నారు. అయినా ఎక్కడా, ఎప్పుడూ ఇబ్బంది పడలేదు. పాటల్లో పేదరికాన్ని విడమర్చింది. వివక్షను ప్రశ్నించింది. అన్యాయాన్ని నిలదీసింది. ఆమె పాటల్లోని మాటల్లో రెబలిజం ఉండదు... మృదువైన పదాలే ఉంటాయి. కానీ ముల్లులా గుచ్చుకుంటాయి. బాధిస్తాయి.. వేధిస్తాయి. వెంటాడి నువ్వెటువైపో తేల్చుకోమంటాయి. విప్లవమంటే బలమైన నినాదాలు మాత్రమే కాదు... వునా దులు కదిలింపజేసే, ఆలోచింపజేసే పదాలు కావాలంటుందామె. ఆమె ఆర్ద్రమైన పదాలు, మృదువైన స్వరం విన్నవాళ్లను కదిలించక మానదు. ఆమె పాటలో జీవితమున్నది. ఆ గొంతులో ఓ పోరాటమున్నది.

అణువణువూ ..సామాజిక స్పృహ కేవలం రాతలు, పాటలకే పరిమితమై పోలేదు ట్రేసీ. కొన్నేండ్లుంగా సామాజికంగా, రాజకీయంగా ఎన్నో సమస్యలపైనా పనిచేసింది. ఎయిడ్స్‌ను నివారించడానికి, హెచ్ఐవీ ఎయిడ్స్‌తో బాధప డుతున్న వారికి సహాయ సహకారలందించ డానికి పనిచేసింది. 'ఏదైనా చేయగలిగే సామర్థ్యం ఉన్నప్పుడు కచ్చితంగా నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రజ లకు సహాయమందించాలి. నాకు ఆ సామర్థ్యం ఉంది కాబట్టి చేస్తున్నాను' అని అంటుంది ట్రేసీ. సంగీతం ఒక్కటే ప్రపంచాన్ని మార్చదు... కానీ ప్రపంచం మారడానికి సంగీతం కచ్చితంగా ఉపయోగపడుతుందని నమ్ముతుంది. ఫ్రీ టిబెట్ అండ్ యాంటీ వార్‌లాబీ, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్‌తో కలిసి పనిచేస్తున్నది. చాలా చారిటబుల్ ఆర్గనైజేషన్స్ ఆమె మద్దతు కోరాయి. కానీ ఆమె ఆసక్తులు ఆమెకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మానవహక్కుల పోరాటంలో పాలుపంచుకుంటున్నది. క్లేవ్‌ల్యాండ్‌లో ఉన్న ఎలిమెంటరీ స్కూల్స్‌తో కలిసి పనిచేస్తున్నది ట్రేసీ. ఆఫ్రికన్ ఆమెరికన్ చరిత్రలో మైలురాళ్లను హైలెట్ చేస్తూ ఒక మ్యూజిక్ వీడియో రూపొందించింది. క్లేవ్‌ల్యాండ్ పబ్లిక్‌స్కూల్స్‌లో బోధించడానికి ఆ వీడియో ఎంతో ఉపయోగపడుతోంది. హైస్కూల్ లెవెల్లో ఎస్సే కంటెస్ట్ 'క్రాస్‌రోడ్స్ ఇన్ బ్లాక్‌హిస్టరీ'ని స్పాన్సర్ చేస్తున్నది.

అవార్డులు... మొదటి ఆల్బమ్‌కే మూడు గ్రామీ అవార్డులు గెలుచుకున్నది. 'ఆల్బమ్ ఆఫ్ ది ఇయర్'గా పేరు తెచ్చుకుంది. 'ఫాస్టికార్' పాటకు బస్ట్ ఫీమేల్ పాప్ వోకల్ గ్రామీ అవార్డు గెలుచుకుంది. తరువాతి సంవత్సరం 'క్రాస్‌రోడ్స్' ఆల్బమ్ చేసింది. ఇది కూడా గ్రామీ నామినేషన్ పొందింది. కమర్షియల్‌గా విజయం సాధించకపోయినా మల్టీ ప్లాటినమ్ సాధించింది. నాలుగో ఆల్బమ్ 'న్యూ బిగినింగ్' సైతం మల్టీ ప్లాటినమ్ సాధించింది. ఇందులో ఉన్న 'గివ్ మి వన్ రీజన్' బెస్ట్ రాక్‌సాంగ్‌గా ఆమెకు నాలుగో గ్రామీ అవార్డును తెచ్చిపెట్టింది. ఆమె ఇటీవలి ఆల్బమ్ 'అవర్ బ్రైట్ ఫ్యూచర్' 2008లో వచ్చింది.







అవయితే వద్దంట

ఏ క్షణాన ఫిదా సినిమా ఒప్పుకుందో గాని ఆ సినిమా రిలీజ్ అయినప్పటి నుండి సాయి పల్లవి గురించి మాట్లాడని వారు లేరు. ఆ సినిమా సక్సెస్ లో కీ రోల్ పోషించి.. హిట్ కోసం వెయిట్ చేస్తున్న దర్శకుడికి హీరోకి మంచి విజయాన్ని ఇచ్చిందనే చెప్పాలి. తన నటనతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసిన ఈ బ్యూటీ రోజు రోజుకి తన మాటలతో జనాలను ఇంకా ఆకర్షిస్తోంది.

రీసెంట్ ఈ అమ్మడు చెప్పిన కొన్ని మాటల గురించి తెలుసుకుంటే ఎంతటివారైనా ఫిదా అవ్వాల్సిందే.. ఎందుకంటే ఈ అమ్మడికి ఫిదా హిట్ తర్వాత ఆఫర్లు బాగానే వస్తున్నా యట. కానీ కథలో తనకు ప్రాధాన్యత ఉంటేనే ఒకే చేస్తుందట. అంతే కాకుండా కొన్ని షాపింగ్ మాల్స్ ఓపెనింగ్స్ కో మొబైల్ షాప్స్ ఓపెనింగ్స్ కి రమ్మని కోరుతున్నారట. సాయి పల్లవి వస్తే కొంచెం డబ్బును గట్టిగానే ఇస్తామని కూడా రిక్వెస్ట్ చేస్తున్నారట. కానీ ఈ ఫిదా హీరోయిన్ కి అలాంటివి అస్సలు ఇష్టం ఉండదని చెబుతోంది. డబ్బు కోసం అలాంటి పనులు అస్సలు చేయదట కానీ మంచి కార్యక్రమాలకు మాత్రం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా హ్యాపీగా వస్తానని చెప్పి తన మంచి తనాన్ని చాటుకుంది. హాస్పిటల్ చారిటీ ట్రస్ట్ వెల్ఫేర్ ఈవెంట్స్ వంటి కార్యక్రమాలలో పాల్గొనడానికి మాత్రం ఎలాంటి అభ్యంతరాలు లేకుండా వస్తానని చెప్పి అందరి దృష్టిని ఆకర్షించింది సాయి పల్లవి.

ప్రస్తుత రోజుల్లో హీరోయిన్స్ ఒక్క హిట్ రాగానే ఓ వైపు సినిమాలు మరో వైపు యాడ్స్ తో పాటు ఈవెంట్స్ కి వెళ్లి డబ్బులు వెనకేసుకుంటున్నారు. కానీ సాయి పల్లవికి అవేమీ ఇష్టం ఉండదని చెబుతూ.. మంచి కార్యక్రమాలకు సహకరిస్తానని చెప్పిన తీరుకు నిజంగా ఎంతటివారైనా ఫిదా అవ్వాల్సిందే.. అలాగే ఈ అమ్మడికి డాక్టర్ కావాలని అనుకుందట కానీ అనుకోకుండా అవకాశాలు రావడంతో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిందట ఈ ఫిదా బ్యూటీ.





అల్లు లిటిల్ ఫ్యామిలీ

అల్లు వారి ఫ్యామిలీ అంటేనే.. అల్లు అరవింద్ నుండి అందరూ గుర్తొస్తారు. అయితే అందులో మెగాస్టార్ చిరంజీవి భార్య సురేఖ కూడా ఉంటారు. కాని అల్లు వారి లిటిల్ ఫ్యామిలీ అంటే మాత్రం ఇప్పుడు అందరూ అల్లు అర్జున్ గురించే చెప్పుకుంటున్నారు. ఏదో మొన్న మొన్ననె పెళ్ళి చేసుకున్నాడు కుర్రాడు అనుకునేలోపే.. ఇద్దరు పిల్లలకు తండ్రి అవ్వగా.. వారు కూడా అప్పుడు ఫాస్టుగా ఎదిగిపోతున్నారు కూడా.

2011లో స్నేహా రెడ్డిని పెళ్ళి చేసుకున్న స్టయిలిష్ స్టార్ అల్లు అర్జున్.. 2014లో అల్లు అయాన్ కు తండ్రయ్యాడు. అలాగే ఈ దంపతులకు 2016లో కూతురు అర్హా కూడా వుట్టింది. నక్షత్రాలూ నామకరణలు అనే పట్టింపులకు పోకుడా పిల్లలకు కూడా . అనే ఇనీషియల్స్ వచ్చేలా పేర్లు పెట్టాడు బన్నీ. ఇప్పుడు ఆ పిల్లలతో కలసి భార్యాభర్తలిద్దరూ టైమ్ స్పెండ్ చేస్తూ.. ఆ మధురక్షణాలను ఫోటోల్లో బంధిస్తున్నారు. అదిగో అలా బంధించిన ఒక ఫోటో చూస్తుంటే చాలా ముద్దొస్తుంది కదూ. బుడతలిద్దరూ భలే క్యూట్ గా ఉన్నారులే.

ఈ లిటిల్ కుటుంబంతో టైమ్ గడువుతూ.. మరోవైపు తన కొత్త సినిమా 'నా పేరు సూర్య' కోసం కసరత్తులు చేస్తున్నాడు అల్లు అర్జున్. ఇక ఆయన భార్య స్నేహా రెడ్డి 'పీక్ ఎ బూ' అంటూ ఒక ఫోటో స్టూడియో స్థాపించి ఆ బిజినెస్ లో బిజీగా ఉంది.



మనసైనోడు చిత్ర పాటలు విడుదల

నోజ్ నందం ,ప్రియసింగ్ హీరో హీరోయిన్లుగా హెచ్ పిక్చర్స్ పతాకంపై హసీబుద్దిన్ నిర్మాతగా సత్యవరవు వెంకటేశ్వరరావు దర్శకత్వంలో మనసైనోడు చిత్రం రూపొందింది. ఈ చిత్రం ఆడియో విడుదల గురువారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ అడియో పాటలు .మధుర ఆడియో ద్వార రిలీజ్ అయ్యాయి.చిత్ర ట్రైలర్ ను సురేష్ కొండేటి,ఆడియో బిగ్ సి డి ని గోపినాథ్ రెడ్డి లాంచ్ చేశారు.ఆడియో సి డి లను గోపినాథ్ రెడ్డి చిత్ర యూనిట్ కు అందజేశారు. గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ డైరెక్టర్ ఈ సినిమా దేశభక్తి ,లవ్ మీద తీసినందుకు ఆ య ం న ం అభినంధిస్తున్నానన్నారు. ఈ చిత్ర నిర్మాత హసీబుద్దిన్ మాట్లాడుతూ నేను వేరే కంట్రీస్ లోవున్న నా దేశం కోసం ఏదో చేయాలని అనిపంచేది అందుకే ఈ సినిమా ద్వారా నా దేశం చాలా గొప్పదని చూపిసిస్తున్నాము అని అన్నారు. ప్రొడ్యూసర్ నాకు చాల ఫ్రీడమ్ ఇచ్చారు.మనోజ్ నందన్, ప్రియసింగ్ జంట చూడముచ్చటగా ఉటుదని, ఈ చిత్రలో ఆరు పాటలకు సుభాష్ ఆనంద్ చక్కని సగీతం అందిచారు. జయ జయ జయహే భారతావని సద్గుణ సముపేత అంటూ మన భారతదేశ గొప్పతనాన్ని ప్రతి భారతీయుడు గర్వంగా తల ఎత్తుకుని పాడుకునే విధంగా ఒక గొప్ప దేశభక్తీ గీతాన్ని స్వర్గీయ డాక్టర్.సి. నారాయణ రెడ్డి గారు రచిచారు.మగవాళ్ళ జీవితాల్లో ఆడవాళ్ళ లేకపోతే ఎంత నష్టమో కాస్త చిలిపిగా ఒక పాటను భాస్కరబట్ల రచిచారు.పమ కథలో కుటుంబ కధని జోడించి దేశానికి మంచి మెసేజ్ ఇచ్చే విధంగా దేశభక్తిని యువకుల్లో నింపే విధంగా రూపుదిద్దుకున్న చిత్రం. మనసైనోడు అని అన్నారు డైరెక్టర్ సత్యవరవు వెంకటేశ్వరరావు. సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్ మాట్లాడుతూ...ఈ చిత్రంలో ఆరు పాటలు చక్కగా కుదిరాయని, రీరికార్డింగ్ బాగా ఎంజాయ్ చేస్తూ చేశాను, ఈ చిత్రంలో స్వర్గీయ డాక్టర్.సి. నారాయణ రెడ్డి గారు రచించిన జయ జయ జయహే భారతావని సద్గుణ సముపేత పాట ద్వారా మంచి గుర్తింవు లభిస్తుందని అన్నారు .

టాలీవుడ్‌లో మాస్ ను ఊరమాస్ గా మలచి సినిమాలను డైరెక్ట్ చేసే బోయపాటి శ్రీను లెజెండ్, సరైనోడు లాంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాల తర్వాత దర్శకత్వం వహించిన ప్రేమకథా చిత్రం జయ జానకి నాయకా. నిర్మాత బెల్లంకొండ సురేష్ తనయుడిగా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన బెల్లంకొండ శ్రీనివాస్ తొలి సినిమాతోనే తానేంటో ప్రూవ్ చేసుకున్నా ఆ సినిమా క్లయిమాక్స్ సక్సెస్ కాలేదు. ఇక శీను రెండో సినిమా స్పీడున్నోడు డిజాస్టర్ అయ్యింది.

జయ జానకి నాయక

యాక్షన్ లవ్ స్టోరీ కనెక్ట్ అవుతుంది

టాలీవుడ్‌లో మాస్ ను ఊరమాస్ గా మలచి సినిమాలను డైరెక్ట్ చేసే బోయపాటి శ్రీను లెజెండ్, సరైనోడు లాంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాల తర్వాత దర్శకత్వం వహించిన ప్రేమకథా చిత్రం జయ జానకి నాయకా. నిర్మాత బెల్లంకొండ సురేష్ తనయుడిగా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన బెల్లంకొండ శ్రీనివాస్ తొలి సినిమాతోనే తానేంటో ప్రూవ్ చేసుకున్నా ఆ సినిమా క్లయిమాక్స్ సక్సెస్ కాలేదు. ఇక శీను రెండో సినిమా స్పీడున్నోడు డిజాస్టర్ అయ్యింది. ఈ క్రమంలోనే తన మూడో సినిమాతో బోయపాటితో కలసి జయ జానకి నాయక సినిమా చేశాడు. ఈ సినిమా శుక్రవారం విడుదలయ్యింది. అయ్యింది. మీరు ఈ సినిమాతో ఇద్దరు శీను లు విజయం సాధించారా లేదా అన్నది ఇప్పుడు తెలుసుకుందాం...

కథ: కుటుంబం అంటే ప్రేమించే గగన్(బెల్లంకొండ శ్రీనివాస్)కు నాన్న చక్రవర్తి (శరత్‌కుమార్) అన్నయ్య(నందు)లంటే అతనికి ప్రాణం. కాలేజ్‌లో గగన చేసిన పనితో స్వీటి (రకుల్‌ప్రీత్‌సింగ్)తో పరిచయం ఏర్పడుతుంది. ఆ తర్వాత వీరిద్దరూ ప్రేమలో పడతారు సరదాగా సాగిపోతున్న వీరివురి లో స్వీటి కి పెద్ద ప్రమాదం ఉందన్న విషయం గగన్‌కు తెలుస్తుంది. ఆమెను చంపాల్ని కొందరు ప్రయత్నిస్తుంటారు. ఈ విషయం తెలుసుకున్న గగన స్వీటిని ఎలా రక్షించాడు. ఆమెకు అశ్విన్త్ నారాయణ (జగపతిబాబు)కీ ఉన్న సంబంధం ఏమిటి ? అసలు ఆమెను ఎందుకు చంపాలనుకుంటున్నారు ? లాంటి అంశాలు తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే...

ఈ చిత్రం లో ముఖ్యంగా నటనా పరంగా హీరో శ్రీనివాస్ గగన్ రోల్‌లో డ్యాన్సులు, ఫైట్ల్ లో మెప్పించాడు. భారీ డైలాగ్స్ కి శ్రీను న్యాయం చేసాడు. ఎమోషన్ సన్నివేశాల్లో అతడి నటన సూపర్బ్. స్వీటి రోల్‌లో రకుల్ ప్రీత్ సింగ్ అటు అందంతోను ఇటు అభినయంతోను మెప్పించింది. సినిమాకు గుండె కాయల్లాంటి రోల్‌లో రకుల్ తన పాత్రను స్వతంతంగా పోషించింది. ఇటీవల వరుసగా అన్ని సినివ ాల్లోన ం గ్లా ఎ ం ం

సూర్య రేటింగ్-3


పెర్ఫామెన్స్‌తో మెప్పిస్తోన్న కేథరిన్ ఈ సినిమాలో ఐటెం సాంగ్ లో కిక్ ఇచ్చింది. ఇక మరో హీరోయిన్ ప్రగ్యాజైశ్వాల్ కూడా అందంతో అలరించడంతో పాటు డిస్కో బాబు డిస్కో



అనే బీచ్ సాంగ్‌లో చాలా అందంగా ఉంది. శరత్‌కుమార్ పాజిటివ్‌రోల్‌లో మెప్పిస్తే, జగపతిబాబు మరోసారి క్రూరమైన స్టైలిష్ విలన్‌గా పాత్రకు న్యాయం చేశాడు. నందూకి కూడా మంచి పాత్రే దక్కింది. ఇక చాలా కాలం తర్వాత తెలుగు తెరపై మెరిసిన వాణీ విశ్వనాథ్‌కు విభిన్నమైన పాత్ర దక్కింది. ఈ చిత్రం లోని కొన్ని ముఖ్య విషయాల గురుంచి ప్రస్తావిస్తే బోయపాటి శ్రీను సినిమా వస్తుందంటే మాస్ ఆడియన్స్‌కి సంక్రాంతి పండగే. క్లాస్ హీరోను కూడా మాస్‌గా, ఎమోషన్స్‌గా చూపించగా సత్తా బోయపాటిది. సరైనోడు సినిమాతో ఈ విషయాన్ని బోయపాటి ప్రూవ్ చేసేసుకున్నాడు. ఇక టాలీవుడ్‌లో ఏ హీరో అయినా మాస్ హీరోగా ఎదిగేందుకు బోయపాటి మంచి ఆప్షన్‌గా మారాడు. ఈ సినిమాతోను ఈ విషయాన్ని మరోసారి ప్రూవ్ చేశాడు. ఓ ప్రేమకు యాక్షన్‌కు హంగులు అద్దేసిన బోయపాటి తాను అనుకున్న దానిని స్వతంత్రంగా తెరకెక్కించడంలో సక్సెస్ అయ్యాడు. సినిమా స్టార్టింగ్ నుంచి యాక్షన్ మోడ్‌తో ముందుకు సాగిపోతుంటుంది. ప్రతి యాక్షన్ సన్నివేశానికి ముందు వచ్చే సీన్లు దర్శకుడు బాగా డిజైన్ చేసుకున్నాడు. హీరోయిన్ క్యారెక్టర్ చుట్టూ పరువు, పంతాల మధ్య ఆమె ఎలా నలిగిపోయింది అన్న అంశాన్ని బేస్ చేసుకుని దర్శకుడు తీసిన సీన్లు బాగున్నాయి. షాక్ ఏంటంటే ఇది ప్రేమకు అయినా సినిమాలో రొమాన్స్ సన్నివేశాల కన్నా యాక్షన్ సన్నివేశాల మోతే ఎక్కువగా ఉంటుంది.

ఇక సాంకేతిక విభాగాల గురుంచి అయితే టెక్నికల్‌గా సినిమాకు అన్ని డిపార్టమెంట్లు న్యాయం చేశాయి. ప్రతి చిన్న పాత్రలోను గుర్తింవు ఉన్న నటులే కనిపిస్తారు. భారీ కాస్టింగ్ సినిమాను ఎక్కడికో తీసుకెళ్లింది. రిషీ పంజాబీ సినిమాటోగ్రఫీ నిర్మాతలు పెట్టిన ప్రతి పైసాను తెర మీద చక్కగా ప్రజెంట్ చేయడంలో ఆవిష్కృతమైంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతంలో పాటల్లో పాటు కంటెంట్‌కు కనెక్ట్ అయ్యేలా ఇచ్చిన ఆర్ ఆర్ అద్భుతంగా ఉంది. ఎడిటింగ్ క్రిస్పీగా ఉంది. రన్ టైం కథకు స్థిరపడి ఉండడం సినిమాకు మంచి అయ్యింది. ఇక నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి సినిమా కోసం ఎక్కడా రాజీపడకుండా బోయపాటి నమ్మి పెట్టిన ఖర్చుకు బోయపాటి న్యాయం చేశాడు. ఈ విషయంలో నిర్మాత మిరియాల రవీందర్ ను ప్రత్యేకించి అభినందించాల్సిందే అని చెప్పొచ్చు. ఒక్క మాటలో జయ జానకి నాయక యాక్షన్ లవ్ స్టోరీ.

- ఇక చాలా కాలం తర్వాత తెలుగు తెరపై మెరిసిన వాణీ విశ్వనాథ్‌కు విభిన్నమైన పాత్ర దక్కింది.
- ఈ చిత్రం లోని కొన్ని ముఖ్య విషయాల గురుంచి ప్రస్తావిస్తే బోయపాటి శ్రీను సినిమా వస్తుందంటే మాస్ ఆడియన్స్‌కి సంక్రాంతి పండగే.
- క్లాస్ హీరోను కూడా మాస్‌గా, ఎమోషన్స్‌గా చూపించగా సత్తా బోయపాటిది.
- సరైనోడు సినిమాతో ఈ విషయాన్ని బోయపాటి ప్రూవ్ చేసేసుకున్నాడు.
- ఇక టాలీవుడ్‌లో ఏ హీరో అయినా మాస్ హీరోగా ఎదిగేందుకు బోయపాటి మంచి ఆప్షన్‌గా మారాడు.
- ఈ సినిమాతోను ఈ విషయాన్ని మరోసారి ప్రూవ్ చేశాడు. ఓ ప్రేమకు యాక్షన్‌కు హంగులు అద్దేసిన బోయపాటి తాను అనుకున్న దానిని స్వతంత్రంగా తెరకెక్కించడంలో సక్సెస్ అయ్యాడు.
- సినిమా స్టార్టింగ్ నుంచి యాక్షన్ మోడ్‌తో ముందుకు సాగిపోతుంటుంది.



భల్లాల దేవ గా భయపెట్టిన రానా ప్రస్తుతం రిఫష్ అయ్యి, హీరో ఇజం ఉన్న పాత్రలై దృష్టి పెట్టాడు.. వూర్తి ఫెయిల్యూర్ సినిమాలతో సతమతమవుతున్న సీనియర్ డైరెక్టర్ తేజకు అవకాశం ఇచ్చి అందర్నీ అబ్బురపరచాడు రానా. ఈ డిఫికల్ట్ కాంబినేషన్ లో వచ్చిన నేనే రాజు నేనే మంత్రి శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా ఎలా ఉందో తెలుసుకుందాం...

పర్ఫెక్ట్ పొలిటికల్ డ్రామా

నేనే రాజు నేనే మంత్రి

ఈ చిత్ర కథలోకి వెళితే అనంతవురం జిల్లాలోని ఒక ఊరిలో వడ్డీ వ్యాపారం చేసుకుంటూ బతికే వ్యక్తి జోగేంద్ర (రానా దగ్గుబాటి) అతడికి తన భార్య రాధ (కాజల్ అగర్వాల్) అంటే ప్రాణం. వారి ప్రేమకు ఫలితంగా వుట్టబోయే బిడ్డ కోసం ఎన్నో కలలతో ఎదురుచూస్తూ ఉంటారు. ఒక సందర్భంలో ఆ ఊరి సర్పంచ్ భార్య కారణంగా రాధ తన బిడ్డను కోల్పోతుంది. దీంతో తమ బిడ్డ ఆ సర్పంచ్ హోదా ఉన్న భార్య వలెనే తమకు దక్కలేదని ఆ హోదా తమకు ఉండుంటే ఇలాంటి దారుణం జరిగేది కాదని రాధ తన భర్త జోగేంద్ర కు చెప్పడం తో భార్య కోరిక మేరా ఆ సర్పంచ్ పదవి దక్కించుకోవాలన్న కసి పెరుగుతుంది జోగేంద్రలో. ఇక అక్కడి నుంచి రాజకీయాల్లో ఎత్తులు వేస్తూ ఏకంగా ముఖ్యమంత్రి ఖుర్చీ కే ఎర వేసే ప్రయత్నంలో పడతాడు. ఈ క్రమంలో తనకు అనుకోని సంఘటనలు సమస్యలు ఎదురవ్వడంతో రాధ కూడా ఇవ్వన్నీ వదిలేయ మంటూ లేకపోతే వదిలేసి వెళ్తానంటూ చెప్పడం తో సతమతయిన జోగేంద్ర సి ఎమ్ పదవిని పొందగలిగాడా లేక అన్నీ వదిలేసుకొని ఆఖరికి ఏమయ్యాడనేదే మిగిలిన కథ..

తేజ డైరెక్షన్ అనగానే లవ్ స్టోరీస్ ను ఎక్సపెక్ట్ చేసే ప్రేక్షకులకు అతని నుంచి భిన్నమైన కథను ఫీల్ అవుతారు. . తెలుగులో అరుదుగా తెరకెక్కే జానర్లోకి వచ్చి ఆశ్చర్యపరిచాడు. తేజ గత సినిమాలతో పోలిస్తే నేనే రాజు నేనే మంత్రి వూర్తి భిన్నంగా అనిపిస్తుంది. సినిమా చూస్తున్నంతసేపూ ఇది తేజ సినిమా అన్న సంగతే మరిచిపో ఎంతలా ఉంటుందీ చిత్రం. ఇలాంటి పొలిటికల్ డ్రామాల్ని నడిపించడం కత్తి మీద సామే అని చెప్పొచ్చు. ఇక నటీనటుల విషయానికి వస్తే రానా గురుంచే చెప్పుకోవాలి ఇంకా చెప్పాలంటే వన్ మాన్ షో.

జోగేంద్ర పాత్రలో రానా అద్భుత అభినయం.. కొన్ని సన్నివేశాల్లో జోగేంద్ర క్యారెక్టర్ ను ఎలివేట్ చేసిన విధానం, మంచి డైలాగులు ప్రేక్షకుల ఆసక్తి నిలిపి ఉంచుతాయి. ఇంటర్వెల్ ముంగిట వచ్చే మలువు ప్రేక్షకుల మనసుల్ని మెలిపెట్టి ద్వితీయార్థం మీద చాలా ఆసక్తి

సూర్య రేటింగ్-3

రేకెత్తిస్తుంది. కాజోల్ తన పాత్రలో సింపుల్ గా కనపడుతూ నటనతో మెస్మరైజ్ చేసింది. క్యాథరిన్ పాత్ర కొంత వరకు లీడ్ అయినా ఆ పాత్రను చిన్న చూపు చూసేలా చేస్తుంది. ఇక సాంకేతిక విభాగాల గురుంచి తెలుసుకుంటే లక్ష్మి భూపాల్ రాసిన డైలాగ్స్, లిరిక్స్ ఆకట్టుకున్నాయి. అనూప్ రూబెన్స్ తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో, పాటలకిచ్చిన సంగీతంతో అలరించాడు. వెంకట్ సి. దిలీప్ సినిమాటోగ్రఫీ సినిమాలో సహజత్వాన్ని నింపింది. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటింగ్ బాగుంది. సురేష్ బాబు, కిరణ్ రెడ్డి, భరత్ చౌదరిల నిర్మాణ విలువలు గొప్ప స్థాయిలో ఉన్నాయి.

ఈ చిత్రం లో ప్రతికూల విషయాల గురుంచి ప్రస్తావిస్తే.. సినిమా సెకండాఫ్ లో వచ్చే కొన్ని ముఖ్యమైన సన్నివేశాల్లో లాజిక్ కు అందని విధంగా కనపడుతాయి. అలాగే ముందు నుండి కీలకంగా కనిపించిన క్యాథరిన్ పాత్రకు సరైన జస్టిఫికేషన్ కనబడదు. సినిమా ప్రధాన అంశం ప్రేమ కథే అయినా దాన్ని చెప్పడానికి దర్శకుడు ఎంచుకుంది రాజకీయ నైపథ్యం కాబట్టి వీటి రెండింటి మధ్య కాస్త తడబాటు కనపడుతుంది. ఇక ఈ చిత్ర క్లైమాక్స్ చూస్తే మాత్రం చాలా వరకు ప్రేక్షకులు అంగీకరించారేమో అనిపిస్తుంది. ఏది ఏమైనా ఇలాంటి కొత్త తరహా చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తేనే డైరెక్టర్ ల ప్రతిభ కనపడుతుంది. ఇలాంటి మంచి సాహసం చేసిన ప్రొడ్యూసర్లను, దర్శకుడిని అభినందించాల్సిన విషయమే...



ఎయిర్‌హోస్టెస్ అవ్వాలనుకుంది... అన్యాయంగా చంపేశారు

లక్నో : బాలికలపై వేధింపులు ఉత్తర ప్రదేశ్ మారుమూల గ్రామాల్లో రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఎయిర్‌హోస్టెస్ కావాలని ఎన్నో కలలు కన్న ఓ పదిహేడేళ్ల బాలికను ఐదుగురు యువకులు కలిసి వెంటాడి వేధించి, చివరికి చంపేశారు. ప్రధాన నిందితుడు తమ గ్రామ పెద్ద కుమారుడు కావడం వల్ల పేద వారైన బాలిక కుటుంబీకులు ఏమీ చేయలేకపోతున్నారు. పైగా బాలిక హత్య కేసును ప్రేమ విఫలం కేసుగా పోలీసులు మార్చడంతో ఆ తల్లిదండ్రులు మరింత కుమిలిపోతున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని బాలియా ప్రాంతంలో బజాహ ఊరిలో రాగిణి నివసించేది. ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న రాగిణికి ఎయిర్‌హోస్టెస్ కావాలని ఉండేది. అందు కోసం పదవ తరగతి నుంచే ఇంగ్లీషు మీద పట్టు సాధించడానికి ప్రయత్నించేదని రాగిణి చెల్లి నేహ తెలిపింది. కొంత కాలంగా గ్రామ పెద్ద కుమారుడు ప్రిన్స్ తివారీ తన స్నేహితులతో కలిసి అక్కను వేధిస్తున్నాడని, తరువాత కొన్ని రోజులు ఊరి చివర కొండల్లో తన అక్క శవమై కనిపించిందని నేహ వివరించింది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఊరి పెద్ద కృపా శంకర్ తివారీ మాటలు విని, అక్క మృతికి ప్రేమ రంగు పులిమారని నేహ బాధ పడింది. తమకు జరిగిన అన్యాయానికి తమ తల్లిదండ్రులు తీవ్రంగా మానసిక వేదన అనుభవిస్తున్నారని చెప్పింది.



ఉప రాష్ట్రపతిగా ఎం వెంకయ్య నాయుడు శుక్రవారం ఉదయం ప్రమాణస్వీకారం చేసినప్పటి చిత్రావళి

ఉత్తర కొరియా తొలి బాంబు వేస్తే కల్పించుకోబోము అదే అమెరికా అయితే అడ్డుకుంటాం: చైనా

బీజింగ్ : అమెరికాపై ఉత్తర కొరియా తొలి దాడి చేస్తే, తాము కల్పించుకోరాదని, అదే అమెరికా, దక్షిణ కొరియా కలిసి ఉత్తర కొరియాపై దాడికి దిగితే అడ్డుకోవాలని చైనా భావిస్తోంది. ఈ విషయాన్ని అధికార దిన పత్రిక 'గ్లోబల్ టైమ్స్' శుక్రవారం సంచికలో ప్రధానంగా ప్రచురించింది. అమెరికాపై ఉత్తర కొరియా అణు క్షిపణులు వేస్తే, చైనా మధ్యస్థంగానే ఉండాల్సిన అవసరం ఉందని పత్రిక సూచించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రంగంలోకి దిగి ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్‌పై కటువు వ్యాఖ్యలు చేసిన వేళ, చైనా ఈ తరహా కథనాన్ని ప్రచురించడం గమనార్హం. కాగా, ఉత్తర కొరియాకు ప్రధాన వాణిజ్య భాగస్వామిగా, నమ్మకమైన మిత్రుడిగా చైనా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఆ దేశాన్ని అదుపులో పెట్టేందుకు చైనా సహకరించాలని స్వయంగా ట్రంప్ కూడా కోరారు. అయితే, కిమ్‌ను తాము అదుపు చేయలేమని, ఇదే సమయంలో పూర్తిగా స్నేహ బంధాన్నీ తెంచుకోలేమని చైనా స్పష్టం చేసింది. ఇక ఉత్తర కొరియా వద్ద ఉన్న ఆధునిక ఆయుధాల్లో కొన్నింటిని చైనా స్వయంగా విక్రయించింది కూడా. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో తాము ఎటూ కల్పించుకోరాదని చైనా భావిస్తోంది. ఒకవేళ అమెరికా, దక్షిణ కొరియా కలిసి ఉత్తర కొరియాను పూర్తిగా ధ్వంసం చేయాలని భావిస్తే మాత్రం చైనా దాన్ని అడ్డుకుంటుందని 'గ్లోబల్ టైమ్స్' సూచించింది. అమెరికా,

ఉత్తర కొరియా మధ్య యుద్ధం వస్తే మేం అమెరికా పక్షానే ఉంటాం: ఆస్ట్రేలియా

అమెరికా, ఉత్తర కొరియా మధ్య ఉద్రిక్త పరిస్థితులు తార స్థాయికి చేరాయి. యుద్ధం వచ్చే అవకాశాలను కొట్టిపారేయలేమని రక్షణ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా మిత్ర దేశం ఆస్ట్రేలియా కీలక ప్రకటన చేసింది. ఒకవేళ యుద్ధమే వస్తే, తాము అమెరికా వైపే నిలుస్తామని ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ స్పష్టం చేశారు. యుఎస్‌కే తమ మద్దతు అని



ఆయన ప్రకటించారు. 1951 ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, అమెరికా ఒప్పందం ప్రకారం తాము అమెరికాకే అండగా నిలవాల్సి ఉంటుందని, ఒకవేళ తమపై దాడి జరిగితే అమెరికా తమకు సహకారం అందించాల్సి ఉంటుందని ఆసీస్ ప్రధాని తెలిపారు. ఇదే విషయంపై అమెరికా ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్‌తో మాట్లాడినట్టు మీడియాకు ఆయన తెలిపారు. పసిఫిక్ మహా సముద్రంలో అమెరికాకు చెందిన గువామ్ ద్వీపంపై దాడి చేస్తామని ఉత్తర కొరియా ప్రకటించిన తరువాత పరిస్థితులు మరింత దిగజారాయి.

ఉత్తర కొరియా క్షిపణులు కేవలం 14 నిమిషాల్లో ఆ ప్రాంతానికి చేరుకోగలవట!

అమెరికా, ఉత్తర కొరియా మధ్య యుద్ధం జరిగే విధంగా పరిస్థితులు నెలకొంటుండడంతో ఇరు దేశాల బలాబలాల గురించి విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అమెరికా అధీనంలో ఉన్న గువామ్ ద్వీపంపై భీకర దాడి చేస్తామని ఇటీవల ఉత్తర కొరియా ప్రకటన చేసిన నేపథ్యంలో ఆ ప్రాంత హోమ్‌లాండ్ భద్రత విభాగం ప్రతినిధి జెన్నా మాట్లాడుతూ, అక్కడి అన్ని ప్రాంతాల్లో హెచ్చరిక వ్యవస్థలు ఉన్నాయని తెలిపారు. గువామ్‌పై ఉత్తర కొరియా క్షిపణులతో దాడి చేస్తే అవి కేవలం 14 నిమిషాల్లోనే చేరుకొని ఆ ప్రాంతాల్లో విధ్వంసం సృష్టిస్తాయని అన్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంత ప్రజలను భద్రత సిబ్బంది అప్రమత్తం చేశారని తెలిపారు. ఒక్కసారిగా అనుకోని ఘటనలు జరిగితే అక్కడి వారిని 15 హెచ్చరిక వ్యవస్థల ద్వారా అప్రమత్తం చేస్తామని అన్నారు. ఆ ప్రాంతాల్లో సుమారు 7 వేల మంది భద్రత సిబ్బంది ఉన్నారు.

ఆ క్షిపణులా? జపాన్‌ను కూడా దాటలేవు: తీసిపారేసిన అమెరికా

వాషింగ్టన్ : ఉత్తర కొరియా హెచ్చరించినట్టుగా హ్వాసాంగ్-12 క్షిపణులు తమ అధీనంలోని గువామ్‌ను ఏమీ చేయలేవని, కేవలం రెచ్చగొట్టడం తప్ప ఆ రాకెట్ లాంచర్లతో యుద్ధం కాని పనని అమెరికా అధికారులు చెబుతున్నారు. అవి షిమోనో, హిరోషిమా, కైచీ ప్రావిన్స్ మీదుగా గువామ్ చేరుకోవాల్సి ఉంటుందని వెల్లడించిన ఓ సైన్యాధికారి గరిష్ఠంగా 3,356 కిలో మీటర్ల దూరం అవి ప్రయాణిస్తాయని, మార్గమధ్యంలో జపాన్ వాటిని స్వయంగా అడ్డుకోగలదని తెలిపారు. గువామ్‌కు 40 కిలో మీటర్ల దూరంలోనే వాటిని పేల్చి వేస్తామని తెలిపారు. ఇక క్షిపణి ప్రయోగమే జరిగితే, చావును కొని తెచ్చుకున్నట్టేనని హెచ్చరించారు. గువామ్ వద్ద అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన క్షిపణి విధ్వంసక వ్యవస్థలు ఉన్నాయని, వాటి కళ్లు గప్పడం అసాధ్యమని తెలిపారు. అమెరికా ఇప్పటికే ఎన్నో ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొందని, ఉత్తర కొరియా దాడిని తాము లెక్కలోకి తీసుకోబోమని, అదసలు జరిగే పనే కాదని తెలిపారు. కాగా, ఈ నెల మధ్యలో గువామ్‌పై విరుచుకుపడతామని ఉత్తర కొరియా కటువు హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే.

పంద్రాగస్టు ప్రసంగం గురించి ప్రధాని మోడీకి సలహాల వెల్లువ



న్యూఢిల్లీ : 'మన్ కీ బాత్' వేదికగా గత వారం ప్రధాని నరేంద్ర మోడీ స్వాతంత్ర్య దినోత్సవం రోజున తాను ఎర్రకోట నుంచి మాట్లాడాల్సిన అంశాల గురించి సలహాలు ఇవ్వమని శ్రోతలను కోరిన సంగతి తెలిసిందే. ఇదే విషయాన్ని నరేంద్ర మోడీ యాప్, మైగవ్.ఇన్ పోర్టల్ల ద్వారా కూడా ఆయన విన్నవించుకున్నారు. దీంతో వేల కొద్ది సలహాలు వెల్లువలా వస్తున్నాయని ప్రసార, సమాచార శాఖ అధికారులు తెలియజేశారు. ఇప్పటి వరకు నరేంద్ర మోడీ యాప్ ద్వారా 6 వేల సలహాలు, పోర్టల్ ద్వారా 2 వేలకి పైగా సలహాలు వచ్చాయని వారు పేర్కొన్నారు. వీటిలో ఎక్కువ మంది విద్య, ఉద్యోగం, పర్యావరణం, డిజిటలైజేషన్, స్వచ్ఛ్ భారత్, భేటీ బచావో భేటీ పడావో అంశాలపై మాట్లాడాలని సలహాలు వచ్చినట్లు తెలుస్తోంది. తన ద్వారా భారత ప్రజల మాటలు ప్రసంగంలో వినిపించడానికి సహకరించవలసిందని ప్రధాని రేడియో కార్యక్రమంలో కోరారు. ఈ సారి తన ప్రసంగం 40-45 నిమిషాలు మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు.


కోర్టు హాల్‌లో కన్నీరు పెట్టుకున్న వేధింపుల వికాస్ బరాలా



చండీగఢ్ : చండీగఢ్‌లో ఐఏఎస్ అధికారి కుమార్తె వర్ణికా కుందును కారులో వెంబడించి, వేధింపులకు పాల్పడిన వికాస్ బరాలా న్యాయస్థానంలో కన్నీరు పెట్టుకున్నాడు. ఇటీవల అతను పోలీసుల ముందు లొంగిపోయిన నేపథ్యంలో వికాస్‌ను పోలీసులు న్యాయస్థానంలో హాజరు పరిచారు. ఈ సందర్భంగా న్యాయస్థానంలో వాదోపవాదాలు జరుగుతుండగా వికాస్ బరాలా కన్నీటిపర్యంతమయ్యాడు. ఆమెను అనుసరించి, వేధించానని రెండు రోజుల పోలీస్ కస్టడీలో అతను ఒప్పుకున్నట్టు తెలుస్తోంది. ఈ కేసులో వికాస్‌కు వ్యతిరేకంగా సాక్ష్యాలన్నీ ఉన్నాయని, ఆయనకు గరిష్ఠంగా ఏడేళ్ల జైలు శిక్ష పడేలా ఉందని నిపుణులు చెబుతున్నారు.

మదరసాలలో ఆగస్టు 15 వేడుకలు

కీలక నిర్ణయం తీసుకున్న యూపీ మదరసా కమిటీ



లక్నో : స్వాతంత్ర్య దినోత్సవ వేడుక వస్తున్న వేళ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఇటీవల చేసిన సూచనను ఆ రాష్ట్ర మదరసా కమిటీ అంగీకరించి సంచలన నిర్ణయం తీసుకుంది. వచ్చే మంగళవారం జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొనాలని నిర్ణయించుకుంది. ఆ రోజున తమ రాష్ట్రంలోని అన్ని మదరసాల్లో జెండా ఆవిష్కరణతో పాటు జాతీయ గీతం ఆలపించాలని పేర్కొంటూ మదరసా శిక్ష పరిషత్ ఓ సర్క్యులర్‌ను జారీ చేసింది. ఆ రాష్ట్రంలో మొత్తం ఎనిమిది వేల మదరసాలు ఉన్నాయి. ఈ నెల 15న ఉదయం 8 గంటలకు ఆ రాష్ట్రంలోని అన్ని మదరసాలలో జాతీయ జెండాను ఎగరవేయనున్నారు.

సెన్సార్ బోర్డు చీఫ్ తొలగింపు



న్యూఢిల్లీ: సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) చీఫ్‌గా పహ్లాజ్ నిహ్లానీని తొలగించారు. ఆయన స్థానంలో బాలీవుడ్ గీత రచయిత ప్రసూన్ జోషిని నియమించారు. సెన్సార్‌కు వచ్చిన చిత్రాలకు తనకు నచ్చినట్టు కట్స్ చెప్పడంతో పాటు బోర్డులో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారన్న విమర్శల నేపథ్యంలో నిహ్లానీని తొలగించారని తెలుస్తోంది. 2015 జనవరిలో నిహ్లానీ సీబీఎఫ్‌సీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. పలు చిత్రాలకు సర్టిఫికెట్ అందించే విషయంలో ఆయన అభ్యంతరాలు వ్యక్తంచేయడంతో సెన్సార్ బోర్డుపై విమర్శలు వెల్లువెత్తాయి. అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్న కా బాడీ స్కేప్స్, లిప్‌స్టిక్ అండర్ బుర్కా వంటి చిత్రాలకు సర్టిఫికేషన్ ఇవ్వడానికి ఆయన నేతృత్వంలోని సీబీఎఫ్‌సీ నిరాకరించిన సంగతి తెలిసిందే. ఇటీవల విడుదలైన మధుర్ భండార్కర్ ఇందూ సర్కార్, గతేడాది విడుదలైన ఉడ్తా పంజాబ్ విషయంలోనూ ఎక్కువ కట్స్ చెప్పడం వివాదాస్పదమైంది.

యుద్ధానికి సిద్ధమైన ట్రంప్ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ట్వీట్



వాషింగ్టన్ : ఉత్తర కొరియాను రెచ్చగొడుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్విట్టర్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా యుద్ధానికి కావాల్సిన పనులు చక్కబెట్టుకుందని, సిద్ధంగా ఉన్నామని ఆయన ట్వీట్ చేశారు. 'ఇక ఉత్తర కొరియా తెలివి తక్కువగా ప్రవర్తించడమే బాకీ. కిమ్ జాంగ్ వేరే దారి వెతుక్కుంటారని ఆశిస్తున్నా' అని ట్రంప్ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే ఉత్తర కొరియా, అమెరికాల మధ్య జరుగుతున్న వాగ్యుద్ధం ఇక సోషల్ మీడియా యుద్ధంగా మారనుందా? లేక నిజమైన యుద్ధంగా మారనుందా? అని నెటిజన్లు ఆందోళన చెందుతున్నారు. ఇరు దేశాల అధ్యక్షులు ఒకర్ని ఒకరు రెచ్చగొట్టుకునే వ్యాఖ్యలు చేసుకుంటూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో అమెరికా నిజంగానే యుద్ధానికి సై అంటుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఆ ఏడుగురు బీజేపీలో

గాంధీనగర్ : కాంగ్రెస్ బహిష్కరించిన ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీ గూటికి చేరేందుకు మార్గం సుగమమైంది. పార్టీ నుంచి బహిష్కృతులైన వారు తమ శాసనసభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి వ్యతిరేకం గా వోటు వేసిన ఏడుగురు ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ ఈ నెల 9న బహిష్కరించిన విషయం తెలిసిందే. వారంతా గురువారం రాత్రి రాజీనామా పత్రాలను సమర్పించినట్లు అసెంబ్లీ స్పీకర్ రమణ్ లాల్ ఓరా వెల్లడించారు. అంతే కాకుండా వారితో పాటు గతంలో కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన ఆరుగురిలో ముగ్గురు త్వరలోనే బీజేపీలో చేరనున్నారని తెలుస్తోంది. గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ రెబెల్ ఎమ్మెల్యేలు తమ బ్యాలట్ పేపర్లను బీజేపీ చీఫ్ అమిత్ షాకు చూపిన విషయం తెలిసిందే. దీంతో కాంగ్రెస్ ఏకంగా 14 మంది పార్టీ ఎమ్మెల్యేలను పార్టీ నుంచి ఆరేళ్ల పాటు సస్పెండ్ చేసింది. వీరిలో ఇటీవల కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి బీజేపీలో చేరిన శంకర్ సింగ్ వాఘెలా కూటమికి చెందిన మహేంద్ర వాఘెలా, రాఘవ్‌జీ పటేల్, అమిత్ చౌదరీ, బోలాబాయ్ గోహి ల్, సీకే రావుల్జీ, కామీ్స మక్వానా, హకుబా జడేజా ఉన్నారు. కాగా, గుజరాత్ నుంచి రాజ్యసభలోని మూడు స్థానాలకు ఎన్నికలు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మధ్య ప్రతిష్ఠాత్మకంగా, ప్రత్యక్ష యుద్ధంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి, కాంగ్రెస్ అభ్యర్థి అహ్మద్ పటేల్ 44 వోట్లు సాధించి ఐదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఈ పోలీస్ అంకుల్ అందరినీ కొట్టారు

జడ్జీ ముందు సాక్ష్యమిచ్చి ఐపీఎస్ నోట మాట లేకుండా చేసిన ఏడేళ్ల బుడతడు

తిరువనంతపురం :ఇటీవల కేరళలోనిపుదియతోప్ ప్రాంతంలో ఎల్పీజీ ప్లాంట్ వద్దని స్థానికులు ఆందోళనకు దిగిన వేళ, తన బలగాలతో డీసీపీ యతీశ్ చంద్ర అక్కడికి చేరుకుని విచక్షణారహితంగా దాడులు జరిపించారన్న ఘటనపై మానవ హక్కుల కమిషన్ విచారణ చేపట్టిన వేళ, ఓ ఏడేళ్ల బుడతడు, న్యాయమూర్తి ముందు సాక్ష్యమిచ్చి యతీశ్‌కు షాకిచ్చాడు. మరిన్ని వివరాల్లోకి వెళితే, పుదియతోప్ ఘటనలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తడంతో కమిషన్ ఓ నిజ నిర్ధారణ బృందాన్ని పంపింది. ఈ సందర్భంగా తాను ఎవరినీ కొట్టలేదని, ఉద్యోగ ధర్మాన్ని మాత్రమే నిర్వర్తించానని యతీశ్ వెల్లడించిన వేళ, తన తల్లిదండ్రులతో కలసి వచ్చిన ఏడేళ్ల బాలుడు జడ్జి ముందు నిలబడి, 'ఆ అంకుల్ అందర్నీ కొట్టాడు. మరునాడు పేపర్‌లో కూడా అతని ఫోటో వచ్చింది' అని చెప్పాడు. దీంతో షాక్ తిని కాసేపు మౌనంగా ఉన్న యతీశ్, ఆపై తేరుకుని, నేను కొట్టానా అని ప్రశ్నించాడు. దానిపై బాబు స్పందిస్తూ, అవును... నువ్వే కొట్టావు అని సమాధానం ఇచ్చాడు. అనంతరం యతీశ్ మాట్లాడుతూ, ఈ బాలుడికి మంచి తర్ఫీదు ఇచ్చి తీసుకు వచ్చారని ఆరోపించారు. అరెస్ట్ చేసిన



ఆందోళనకారులను తాను బాగా చూసుకున్నానని చెబుతూ, అందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌లను ఆయన కమిషన్‌కు అందించాడు. ఆపై విచారణను వాయిదా వేస్తున్నట్టు కమిషన్ ప్రకటించింది.

ఆత్మహత్య చేసుకున్న మరో ఐఏఎస్ అధికారి



న్యూఢిల్లీ : మరో ఐఏఎస్ అధికారి ఆత్మహత్య చేసుకున్న ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. బీహార్‌లోని బక్సర్ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న ముఖేష్ పాండే వేగంగా వస్తున్న రైలుకు ఎదురువెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆయన మృత దేహాన్ని నిన్న జీఆర్పీ పోలీసులు ఢిల్లీ శివారులోని ఘజియాబాద్ స్టేషన్ సమీపంలో గుర్తించారు. ఆయన జేబులో ఒక కాగితాన్ని గుర్తించిన పోలీసులు దాని ఆధారంగా ఆయన బస చేసిన హోటల్ గదికి వెళ్లి, సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. 2012 బ్యాచ్ బీహార్ క్యాడర్ ఐఏఎస్ అధికారినైన తాను ప్రస్తుతం బీహార్‌లోని బక్సర్ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్నానని లేఖలో పేర్కొన్నారు. తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నానని, ఈ విషయాన్ని తన కుటుంబ సభ్యులకు తెలియజేయాలని సూచించారు. మనిషి అనేవాడికి ఇక్కడ మనుగడ లేదని, బతకాలనే కోరిక చచ్చిపోయిందని, అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నానని తెలిపారు. మరో వైపు, కేవలం ఆత్మహత్య చేసుకోవడానికే ఆయన ఢిల్లీకి వచ్చినట్టు పోలీసులు గుర్తించారు. ఆత్మహత్యకు ముందు ఆయన తన మిత్రులతో మాట్లాడినట్టు పోలీసులు వెల్లడించారు. తాను 10 అంతస్తుల షాపింగ్ మాల్‌పై నుంచి దూకి చనిపోబోతున్నట్టు ఓ స్నేహితుడికి చెప్పారు. దీంతో, అతను వెంటనే పోలీసులకు ఫోన్ చేసి, సమాచారం అందించారు. షాపింగ్ మాల్ సీసీటీవీ ఫుటేజిని పరిశీలించిన పోలీసులు ఆయన మెట్రో స్టేషన్‌కు వెళుతున్నట్టు గుర్తించారు. ఆ తరువాత ఆయన జాడ దొరకలేదు. చివరకు ఘజియాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో విగతజీవిగా కనిపించారు. ఇటీవలి కాలంలో యువ ఐఏఎస్ అధికారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు ఎక్కువవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ప్రభుత్వం కూడా వీటిపై దృష్టి సారించింది.

కాంగ్రెస్ మెడకు మళ్లీ చుట్టుకుంటున్న బోఫోర్స్

న్యూఢిల్లీ : భారత రాజకీయాల్లో పెను ప్రకంపనలకు కేంద్ర బిందువైన బోఫోర్స్ కుంభకోణం కేసును మళ్లీ విచారించనున్నారు. ఈ కేసును పునర్విచారించనున్నట్టు పార్లమెంటరీ కమిటీకి సీబీఐ శుక్రవారం సంకేతాలు పంపింది. ఈ కేసును మళ్లీ విచారించాలని, సుప్రీం కోర్టు ముందు నివేదించాలని పార్లమెంటరీ కమిటీకి చెందిన పలువురు సభ్యులు కోరడంతో సీబీఐ ఈ మేరకు స్పందించింది. సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న స్పెషల్ లీవ్ పిటిషన్‌కు కూడా మద్దతు ఇస్తామని తెలిపింది. కేసు వివరాల్లోకి వెళితే, భారత సైన్యం కోసం 400 అత్యాధునిక గన్స్ కోసం 1986 మార్చి 24న భారత ప్రభుత్వం, స్వీడిష్ ఆయుధ తయారీ సంస్థ ఏబీ బోఫోర్స్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం విలువ రూ. 1437 కోట్లు. అయితే, ఈ ఒప్పందం నేపథ్యంలో భారత్‌లోని ప్రముఖ రాజకీయ నాయకులు, రక్షణ అధికారులకు బోఫోర్స్ సంస్థ భారీగా ముడుపులు చెల్లించిందని 1987 ఏప్రిల్ 16న స్వీడిష్ రేడియో ప్రకటించింది. దీంతో, భారత రాజకీయ రంగంలో పెను దుమారం రేగింది. ఈ కేసులో నిందితులైన విన్ చద్దా, ఖత్రోచి, భట్నాగర్, మార్టిన్ ఇప్పటికే మరణించారు. 2005లో హిందుజా సోదరులు శ్రీచంద్, ప్రకాష్



చంద్, గోపీచంద్‌లపై ఉన్న అభియోగాలను ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ ఆర్‌ఎస్ సోధీ కొట్టివేశారు. 2004లో ఢిల్లీ హైకోర్టు మరో జడ్జి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీపై నమోదైన అభియోగాలను తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో, ఈ కేసును పునర్విచారించాలనే నిర్ణయం రాజకీయ ప్రకంపనలను పుట్టించబోతోంది.

దినకరన్‌ను 420తో పోల్చిన సీఎం పళనిస్వామి



న్యూఢిల్లీ : అన్నా డీఎంకే పార్టీలో రెండు వర్గాల ప్రతినిధులైన ముఖ్యమంత్రి పళని స్వామి, మాజీ సీఎం పన్నీర్ సెల్వం శుక్రవారం ఢిల్లీ వెళ్లారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీతో సీఎం పళనిస్వామి సమావేశమయ్యారు. అనంతరం, ఆయన మీడియాతో మాట్లాడుతూ, అన్నా డీఎంకే నేత, శశికళ మేనల్లుడు టీటీవీ దినకరన్‌పై ఆయన విమర్శల వర్షం కురిపించారు. అన్నా డీఎంకే పార్టీ విచ్ఛిన్నానికి దినకరన్ కారణమయ్యారని, 420 అనే దానికి ఆయన సరిగ్గా సరిపోతారని ఆరోపించారు. డీఎంకే నేత స్టాలిన్ మరోమారు అవిశ్వాస తీర్మానం పెడతారనే విషయమై విలేకరులు ఆయనను ప్రశ్నించగా, మళ్లీ తామే నెగ్గుతామని ధీమా వ్యక్తం చేశారు. నేషనల్ ఎలిజబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) నుంచి తమిళనాడు రాష్ట్రానికి మినహాయింపు ఇవ్వాలని ప్రధాని మోడీని కోరానని పళనిస్వామి చెప్పారు.

'శరద్ యాదవ్ ఎక్కడికైనా వెళ్లవచ్చు.. ఆయనను ప్రసన్నం చేసుకోవడం పెద్ద కష్టం కాదు'



న్యూఢిల్లీ : బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, శరద్ యాదవ్ మధ్య అగాథం మరింత పెరిగింది. ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ శరద్ యాదవ్‌కు ఉందని, ఆయనను ఎవరూ ఆపరని నితీష్ అన్నారు. ఉప రాష్ట్రపతిగా వెంకయ్య నాయుడి ప్రమాణ స్వీకారానికి ఢిల్లీ వెళ్లిన నితీష్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తమకు దూరంగా వెళతానని చెబుతున్న శరద్‌ను ప్రసన్నం చేసుకోవడం తనకు చాలా చిన్న విషయమని చెప్పారు. బీజేపీతో కలసి పని చేయాలనే నిర్ణయం పార్టీ తీసుకున్నదని, దాన్ని ప్రతిఒక్కరూ అంగీకరించాల్సిందేనని అన్నారు. శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ చీఫ్ అమిత్ షాలతో నితీష్ కుమార్ భేటీ అయ్యారు. బీజేపీతో కలసిన తరువాత వారిని నితీష్ కలవడం ఇదే తొలిసారి.

చైనా ప్రతిపాదనను నిర్ద్వంద్వంగా తిరస్కరించిన భారత్



న్యూఢిల్లీ : డోక్లామ్ వివాదం విషయంలో చైనా చేసిన తాజా ప్రతిపాదనను భారత్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. అంతే కాదు. సరిహద్దు గ్రామాల ప్రజలను ఖాళీ చేయి స్తోంది. సరిహదుకు 35 కిలో మీటర్ల దూరంలో ఉన్న నాతాంగ్ గ్రామంలో 200 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఆ గ్రామాన్ని భారత సైనికులు ఖాళీ చేయిస్తు న్నారు. అంతే కాకుండా డోక్లామ్‌కు 33 కోర్ సైనికులను తరలిస్తున్నారు. అదే సమయంలో 'మీరు 100 మీటర్లు వెనక్కి తగ్గండి. మేము 100 మీటర్లు వెనక్కి తగ్గుతాం' అంటూ తాజాగా చైనా చేసిన ప్రతిపాదనను కూడా భారత్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. దాని స్థానంలో మరో ప్రతిపాదన పంపింది. 'వెనక్కి వెళ్లాల్సి వచ్చినప్పుడు 100 మీటర్లు ఎందుకు, 250 మీటర్లు మీరు వెనక్కి వెళ్లండి, మేమూ వెళతాం' అంటూ భారత్ స్పష్టం చేసింది.

శ్రీశాంత్‌ను వెంటాడుతున్న కష్టాలు



న్యూఢిల్లీ: తనపై విధించిన జీవితకాల నిషేధాన్ని ఎత్తివేస్తూ కేరళ హైకోర్టు తీర్పును వెలువరించిన తర్వాత కూడా క్రికెటర్ శ్రీశాంత్‌కు కష్టాలు తొలగలేదు. శ్రీశాంత్ పై నిషేధాన్ని ఎత్తివేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్ లో బీసీసీఐ అప్పీల్ చేసింది. బీసీసీఐకి చెందిన ఓ సీనియర్ అధికారి మాట్లాడుతూ, కేరళ హైకోర్టు ఆర్డర్ ను తమ లీగల్ టీమ్ అధ్యయనం చేసిందని... ఈ ఆర్డర్ ను కేవలం ఏకసభ్య బెంచ్ మాత్రమే ఇచ్చిందని... ఈ నేపథ్యంలో హైకోర్టులోని పెద్ద బెంచ్ కు అప్పీల్ చేసుకునే అవకాశం తమకు ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో తాము హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశామని చెప్పారు. 2013లో జరిగిన ఐపీఎల్ సందర్భంగా స్పాట్ ఫిక్సింగ్ ఆరోపణల నేపథ్యంలో శ్రీశాంత్ పై బీసీసీఐ జీవితకాల నిషేధాన్ని విధించింది. ఈ బ్యాన్‌ను గత సోమవారం కేరళ హైకోర్టు ఎత్తివేసింది. టీమిండియా తరపున శ్రీశాంత్ 27 టెస్టులు, 53 వన్డేలు, 10 టీ20లు ఆడాడు. కేరళ క్రికెటర్ శ్రీశాంత్ బీసీసీఐపై అగ్గిమీద గుగ్గిలమయ్యాడు.

చివరి టెస్టులో కుల్దీప్‌కు చోటు

- వెల్లడించిన టీమిండియా కెప్టెన్ కోహ్లీ
- సీరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడానికి కోహ్లీ సేన పట్టు
- జడేజా నిషేధంపై కోహ్లీ ఏమన్నాడంటే!
- పొగిడిన రవిశాస్త్రిపై అజహర్ విమర్శలు
- భారీ రికార్డుపై కన్నేసిన టీమిండియా!

న్యూఢిల్లీ: ఇండియా-శ్రీలంకల మధ్య శనివారం నుంచి మూడోది, చివరిది అయిన టెస్ట్ మ్యాచ్ ప్రారంభంకానుంది. ఈ సందర్భంగా జట్టులో కొన్ని మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కుల్దీప్ యాదవ్ లాంటి బౌలర్ ఎలాంటి పరిస్థితుల్లోనైనా బౌలింగ్ చేయగలడని, ధర్మశాలలో జరిగిన మ్యాచ్‌లో కుల్దీప్ తనను తాను నిరూపించుకున్నాడని టీమిండియా కెప్టెన్ కోహ్లీ తెలిపాడు. శనివారం జరగనున్న మ్యాచ్ లో కుల్దీప్ ఆడే అవకాశాలు కూడా ఉన్నాయని చెప్పాడు. చివరి టెస్ట్‌లో కూడా గెలిచి సీరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడానికి కోహ్లీ సేన పట్టుదలగా ఉంది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇండియా ఇంతవరకు విదేశాల్లో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయలేదు. ఆటగాళ్ల నియమావళిలో నిబంధనలను తరుచూ మార్చకుండా నిలకడగా కొనసాగించాలని టీమిండియా సారథి విరాట్ కోహ్లీ ఐసీసీకి సూచించాడు. నిబంధనలు మారుస్తూపోతే వాటిని ఆటగాళ్లు గుర్తెరిగి ఉండకపోవచ్చన్నాడు. కొత్తగా అమలు చేసిన ఆయోగ్యతా పాయింట్ల విధానంలో అగ్రశ్రేణి స్పిన్నర్ రవీంద్ర జడేజాపై ఒక టెస్టు నిషేధం పడడంపై విరాట్ స్పందించాడు. ఐసీసీ నిబంధనలు, సూచనలపై క్రికెటర్లు అవగాహనతో ఉండాలన్నాడు. ఐతే ఆట మధ్యలో భావోద్వేగానికి గురైన ఆటగాళ్లు ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తారో చెప్పలేమన్నాడు. శ్రీలంకతో మూడు టెస్టుల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకొన్న టీమిండియా క్లీన్‌స్వీప్‌పై కన్నేసింది. తాము నిలకడైన క్రికెట్ ఆడాలని కోరుకుంటున్నట్టు కోహ్లీ చెప్పాడు. అలా ఉండాలంటే ఆటగాళ్లు క్రమం తప్పకుండా ఆడాలన్నాడు. తాము దేన్నీ తేలిగ్గా తీసుకోవడం లేదన్నాడు. చివరి టెస్టు జట్టుతోనే బరిలోకి దిగుతామన్నాడు. ఆడిన వారినే ఆడిస్తే ఇప్పటి వరకు ఆడేందుకు అవకాశం రాని క్రికెటర్లు నిరుత్సాహ పడతారన్న వ్యాఖ్యలను కోహ్లీ ఒప్పుకోలేదు. ఐతే జట్టులో ఎవరూ బెంచ్‌పై కూర్చోవాలని అనుకోవడం లేదని అందరూ పోటీపోటీగా ఉన్నారన్నాడు. ఈ ఆరోగ్యకరమైన పోటీ టీమిండియాకు మంచిదే అన్నాడు. యువ స్పిన్నర్ కుల్‌దీప్‌కు చక్కని నైపుణ్యం ఉందన్నాడు. పేస్‌కు స్వర్గధామమైన ధర్మశాలలోనే అతడు తన సత్తా నిరూపించుకున్నాడని ప్రశంసించాడు. జట్టులో చెనామన్ బౌలర్ ఉండటం ఎక్స్ ఫ్యాక్టర్ అన్నాడు. టీమిండియా కోచ్ రవిశాస్త్రిని మాజీ సారథి అజహరుద్దీన్ విమర్శించారు. శ్రీలంకతో రెండో టెస్టుకు ముందు శాస్త్రి కోహ్లీసేనపై ప్రశంసలు కురిపించారు. గతంలో అత్యంత అనుభవజ్ఞులు, దిగ్గజాలతో కూడిన ఏ భారత జట్టుకు సాధ్యమవ్వని ఘనతలు ప్రస్తుత జట్టు సాధించిందని తెగ పొగిడేశారు. ఈ వ్యాఖ్యలపై అజహరుద్దీన్ స్పందించారు. ఆయన్ని ఆయనే అగౌరవ పరుచుకున్నారు. గతంలో ఆయన టీమిండియా తరఫున ఆడారు. ఐతే ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా మనం ఎవర్నీ ఆపలేం. జనాలు అలా ఎందుకు మాట్లాడతారో కొన్నిసార్లు అర్థంకాదు.ఆ వ్యాఖ్యలకు నేను స్పందించాలో లేదో కూడా నాకు తెలీదు. గతంలో ఆయన జట్టు తరఫున ఆడారు. ప్రస్తుత జట్టు బాగా ఆడుతున్నా ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా పిచ్‌లైనే వారికి అసలైన సవాల్ ఎదురవుతుంది. అప్పటి దాకా మనం వేచి చూడాల్సిందే అని అజహర్ అన్నారు. శాస్త్రి వ్యాఖ్యలపై స్పందించిన గంగూలీ ప్రస్తుతం చేస్తున్న పనిపై ఎక్కువ దృష్టి పెడితే మంచిదని ఘాటుగా మాట్లాడిన సంగతి తెలిసిందే. శ్రీలంక పర్యటనలో ఉన్న కోహ్లీ సేన మాంచి ఊపు మీద ఉంది. తొలి టెస్టులో భారత్ 304 పరుగుల తేడాతో గెలుపొందింది. రెండో టెస్టులో ఏకంగా ఇన్నింగ్స్ 53 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో రేపు ప్రారంభం కానున్న మూడో టెస్టులో కూడా గెలిచి, టెస్ట్ సిరీస్ ను క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదలతో ఉంది. 85 ఏళ్ల టెస్టు ప్రయాణంలో విదేశీ గడ్డపై భారత్ ఇంత వరకు ఒక్కసారి కూడా క్లీన్ స్వీప్ చేయలేదు. ఇప్పుడు ఆ రికార్డును కైవసం చేసుకోవాలని కోహ్లీ సేన తహతహలాడుతోంది.



గుజరాత్ చేతిలో ముంబా ముప్పతిప్పలు



గాంధీనగర్:సొంత వేదికలో గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ విజృంభించింది. పటిష్ఠ యు ముంబా జట్టును 39-21 తేడాతో చిత్తుగా ఓడించింది. అటు రైడింగ్.. ఇటు ట్యాకిల్స్‌లో గుజరాత్‌కు ముంబా ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. జెయింట్స్‌లో రోహిత్ గులియా (8) రైడింగ్‌లో, మిఘాని (5) ట్యాకిలింగ్‌లో సత్తా చాటారు. ప్రత్యర్థి జట్టులో సారథి అనూప్ మాత్రమే నాలుగు రైడ్ పాయింట్లు చేశాడు. గుజరాత్ 19 రైడ్, 13 ట్యాకిల్, 6 ఆలౌట్, 1 అదనపు పాయింటు తేగా ముంబా 13 రైడ్, 5 ట్యాకిల్, 3 అదనపు పాయింట్లు సాధించింది.



అశోక వనాన్ని సందర్శించిన భారత క్రికెటర్లు



కొలంబో: సీతను రావణుడు అపహరించి దాచిన అశోక వాటికను భారత క్రికెటర్లు కుటుంబ సమేతంగా సందర్శించారు. శ్రీలంకతో చివరి టెస్ట్ మ్యాచ్ శనివారం జరగనుండటంతో మధ్యలో దొరికిన ఖాళీ సమయాన్ని వారు అశోక వనం సందర్శనకు కేటాయించారు. తాము సీతను బంధించిన స్థలాన్ని సందర్శించినట్లు మహ్మద్ షమీ, ఉమేశ్ యాదవ్‌లు తమ సోషల్ మీడియా అకౌంట్లలో పోస్ట్ చేశారు. తామంతా కలిసి దిగిన ఫొటోలను వారు షేర్ చేశారు. ఈ ఫొటోల్లో కుల్దీప్ యాదవ్, వృద్ధిమాన్ సాహ, ఇషాంత్ శర్మ, కేఎల్ రాహుల్లను చూడొచ్చు. కెప్టెన్ విరాట్ కోహ్లీ వీళ్లతో పాటు రాలేదని స్పష్టమవుతోంది. ఇప్పటికే శ్రీలంకతో ఆడిన రెండు టెస్టుల్లోనూ భారత్ ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే.

అమెరికా వేదికగా టీ20 ప్రపంచకప్

న్యూఢిల్లీ: 2018 నవంబరులో మహిళల టీ20 ప్రపంచకప్ టోర్నీ జరగనుంది. అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా మహిళల టీ20 ప్రపంచకప్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనున్నట్లు ఐసీసీ నిర్వాహకులు తాజాగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఇరు దేశాలకు చెందిన ఐసీసీ ప్రతినిధులు ఫరా గోర్సి, జానీ గ్రేవ్ మాట్లాడుతూ.. టోర్నీలో భాగంగా వీలైనన్ని ఎక్కువ మ్యాచ్‌లను ఫ్లోరిడాలోని లాడెర్‌హిల్ మైదానంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ మైదానంలో గతంలో కరేబియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహించారు. 2016లో భారత్-వెస్టిండీస్ మ్యాచ్‌తో పాటు ఎన్నో అంతర్జాతీయ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చినట్లు వారు చెప్పారు. అమెరికాలో ఎంతో మంది మహిళా క్రికెటర్లు ఉన్నారు.

విజయాలు సాధిస్తే మనమే సంతోషించేది



న్యూఢిల్లీ: ప్రస్తుత భారత క్రికెట్ జట్టులో ఫాస్ట్ బౌలర్ల కొరత లేదని భారత క్రికెట్ జట్టు మాజీ సారథి కపిల్ దేవ్ అన్నారు. పేసర్ల వల్లే భారత జట్టు వరుసగా తొమ్మిది టెస్టు సిరీస్‌ల్లో విజయం సాధించగలిగిందని ఆయన తెలిపారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా లాంటి దిగ్గజ స్పిన్నర్లతో ప్రస్తుత భారత జట్టు ఎంతో పటిష్ఠంగా ఉంది. ఉమేశ్ యాదవ్ లాంటి బౌలర్ మేము ఆడే సమయంలో లేడు. నాణ్యమైన బౌలర్లతో ఉన్న ప్రస్తుత భారత జట్టు మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నా అని కపిల్ తెలిపారు. ఫాస్ట్ బౌలర్లతో ప్రస్తుతం అన్ని జట్లు మ్యాచ్‌లను ప్రారంభిస్తున్నాయి. మా హాయాంలో ఫాస్ట్ బౌలర్లు పెద్దగా లేరు. ప్రస్తుతం భారత జట్టులో ఎంతో మంది ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. మన జట్టు ఎక్కడ, ఎప్పుడు మ్యాచ్ ఆడినా అభిమానులు పెద్ద సంఖ్యలో మైదానానికి వచ్చి వీక్షిస్తున్నారు అని కపిల్ భారత బౌలర్లపై ప్రశంసల వర్షం కురిపించారు. గతంలో ఏ భారత జట్టు సాధించలేని విజయాలను ప్రస్తుత జట్టు సాధిస్తోంది అని కోచ్ రవి శాస్త్రి చేసిన వ్యాఖ్యలపై స్పందించడానికి కపిల్ ఆసక్తి కనబరచలేదు. ఎవరి ఆలోచన విధానం వారికి ఉంటుంది. అది అతని ఆలోచన మాత్రమే. నా విధానం నాకు ఉంటుంది. యువ ఆటగాళ్లు ఎప్పుడెనా మంచి ప్రదర్శనే చేస్తారు. మన ఆటగాళ్లు విజయాలు సాధిస్తే మనమే కదా ఆనందించేది. ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్య అద్భుతంగా రాణిస్తున్నాడు.

శ్రీలంక పర్యటనకు ధోనీ, రైనా సిద్ధం



న్యూఢిల్లీ: మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ అనంతరం భారత్-శ్రీలంక మధ్య ఈ నెల 20 నుంచి ఐదు వన్డేల సిరీస్ ప్రారంభంకానుంది. టెస్టు సిరీస్‌లో భాగంగా శనివారం ఇరు జట్ల మధ్య చివరి టెస్టు ప్రారంభం కానుంది. వన్డేల్లో తల పడే భారత జట్టును ఆదివారం ప్రకటిస్తామని బీసీసీఐ తెలిసింది. టెస్టులకి రిటైర్మెంట్ ప్రకటించిన భారత క్రికెట్ జట్టు మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ, సురేశ్ రైనా, కేదార్ జాదవ్ పూర్తి ఫిట్‌నెస్ సాధించి శ్రీలంక పర్యటనకు సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. తాజాగా ధోనీ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ)లో శిక్షణ అనంతరం సహచరులతో కలిసి దిగిన ఫొటోని తన ఇన్‌స్టాగ్రాం ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. ఎన్‌సీ ఏ అన్ని పరీక్షలు అయిపోయాయి. 20మీటర్ల పరుగును 2.91సెక్లన్లలో ముగించాను. భారీ భోజనానికి సమయమైంది అని పేర్కొన్నాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·